నిర్ణయం తీసుకుంటామన్నీమనవిజేస్తున్నాను. మనమంతా కలిసి ఏ కాన్‌సెన్సస్‌కు ఎరైవ్ అయినామో, దాని ప్రకారం పని జరిగేందుకు తప్పకుండా ప్రయత్నం చేస్తామనే మాట మాత్రం మనవి జేస్తున్నాను.

శ్రీ ఎం. శ్రీనివాసరావు :- శ్రీశైలం లెఫ్ట్ రెగ్యులేటర్ నిర్మాణం ఏ దశలో వుందో ముఖ్యమంత్రిగారు సెలవిస్తారా?

Sri B. Venkataram :- Sir, I will be able to reply to this question the next day because I am not having readily the information with me. I will take the correct information and I will answer this question the next day.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- రీజినల్ పార్టీ దెబ్బో, రాజీనామాల దెబ్బో గాని ముఖ్యమంత్రిగారు ప్రశ్నలు చదివి వచ్చినట్లుగా లేదు. ముందు-ఇన్వెస్టిగేషన్‌కు ఆర్డర్ యిచ్చారా? అంటే యివ్వడం కొరకు ఆలోచన చేస్తున్నామన్నారు. తరువాత....

శ్రీ బి. వెంకట్రాం :- చదివి వచ్చిన మాట వాస్తవమే. నేను చదవకుండా రాను. కాని, డిపార్టుమెంటు వారిని యింకా నిద్ర లేవవలసి వుంది. నిద్ర లేపుతాను కొంచెం టైము యివ్వండి.

70-c

PERMISSION FOR THE SALE OF LANDS AT BANJARA HILLS

S N. Q. No: 9556-S : Sarvasri V. Sobhanadreeswara Rao (Vuyyur), M. Omkar, K. Satyanarayana, Smt. M. Swarajyam and Sri N Raghava Reddy:- will the chief Minister be pleased to state :

a) whether it is a fact that the Nizam has sought the Government permission for selling his lands at Banjara Hills; and

b) if so, the decision of the Government in this regard ?

శ్రీ బి. వెంకట్రాం : (ఎ) అవునండి.

(బి) మినహాయింపుకోసం పెట్టుకొన్న ఈ దరఖాస్తు మీద ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూర్) :- నైజాం గారు బంజారాహిల్స్‌లో వున్న అనేక ఎకరాల భూమిని అమ్మడానికి పర్మిషన్ అడిగారని, అతని ఆధీనంలో

వున్న ప్రభుత్వ భూమిని అతను తిరిగి ప్రభుత్వానికి అప్పజెప్పినట్లయితే పట్టణ భూ పరిమితి చట్టం క్రింద అతని వద్ద మిగిలి వున్న అనేక ఎకరాల భూమి- కొన్ని కోట్ల రు. ల విలువైన భూమిని అతను అమ్ముకోడానికి యీ ప్రభుత్వం పరిశీలిస్తున్న దని పత్రికలలో వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి గారిని నేనడిగే వివరణ ఏమంటే- ఆయన అధీనంలో ప్రభుత్వ భూమి వున్నమాట వాస్తవమేనా? ఆయనకు అనేక కోట్ల రు. ల విలువైన ఆస్తులున్నాయి. వజ్రాలు వైఢూర్యాలు కోట్ల విలువ చేసేవి వున్నాయి. కింగ్ కోరి పాలస్‌ను లక్షల రు.లు ప్రభుత్వం పే చేసికొన్నది. అతనికి ఇప్పుడు యింకా అమ్ముకోడానికి ప్రభుత్వం ఎందుకు అనుమతి ఇవ్వాలి? ఖచ్చితంగా, ప్రభుత్వమే ఆ భూమిని పట్టణ భూ పరిమితి చట్టం క్రింద తీసుకుని, స్థలంలేని పేదలకు యివ్వడానికి ఎందుకు నిర్ణయం తీసుకోదు?

శ్రీ బి. వెంకట్రాం :- ఆయన అధీనంలో యీనాడు 95.01 ఎకరాలు వుంటే- 15 లక్షల 99 వేల 272 స్క్వేర్ మీటర్స్ చిలాన్‌పాలస్ ప్రెమిసెస్‌లో వున్నట్లుగా సమాచారం వుంది. అయితే, ఇందులో 800 ఎకరాలు మాత్రమే ఆయనకు సంబంధించినది అని వున్నదని, ఇప్పుడు మన వద్ద వున్న రికార్డ్సునుబట్టి ప్రభుత్వం వద్ద వున్న రికార్డ్సును బట్టి తెలుస్తున్నది ఐతే, 95.01 ఎకరాలు ఆయనది కాకుండా ప్రభుత్వానిది వున్నట్లుగా ఆర్థమవుతున్నది. ఆయన 7.71 కోట్ల రు. లు వెల్త్ టాక్సు క్రింద, ఎస్టేట్ డ్యూటి క్రింద ఇన్‌కంటాక్స్ క్రింద బకాయి వున్నాడు. బకాయి వుంటే- ఆయనకు
8-50 a సంబంధించిన 800 ఎకరాల భూమి అమ్మడానికి-అమ్మి యీ అప్పు తీర్చడానికి ప్రభుత్వానికి కట్టవలసిన టాక్సు ఎరియర్స్ తీర్చడానికి అనుమతి ఇవ్వవలసినదిగా 19.10.81 నాడు దరఖాస్తు పెట్టుకున్నారు. అందులో ఆయన జనరల్ పవర్ ఆఫ్ ఎటార్నీ ఆయనకు 16 ప్రాపర్టీలున్నట్లుగా సెక్షన్ 6.1 క్రింద డిక్లేర్ చేశాడు. అది కాదు, 9 ప్రాపర్టీలు మాత్రమే వున్నవనే విషయం గవర్నమెంటు చెప్పడం జరిగింది. తరువాత, ఆయన వద్ద భూమి కొనడం కొరకు ఎగ్రిమెంటులో ఎంటర్ కావాలనుకున్నవారు పెట్టిన దరఖాస్తు, ఆయన దరఖాస్తు యీ రెండూ ప్రభుత్వ పరిశీలనలో వున్నవి. ఇంకా నిర్ణయం తీసుకోలేదు. శోభనాద్రీశ్వరరావు గారు చెప్పిన దాని ప్రకారం చెయ్యడానికి- యిందులో కొన్ని లీగల్ హార్డిల్స్ వుంటాయి. ఆయన ఓన్ ప్రాపర్టీ విషయంలో ఆర్బన్ సీలింగు యాక్టుకు సంబంధించినంతవరకు దానిని ఆమలు జరిపే విషయంలో ప్రభుత్వం తీసుకోదగిన నిర్ణయం తీసుకుంటుందని మనవిజేస్తున్నాను.

9 30 a.m. శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) : మొదట్లో నైజాంకు ప్రభుత్వం 800 ఎకరాలే ఇచ్చినట్లు దానికి బదులుగా 890 ఎకరాలు పెంచిలకు ఆయన పొజిషన్‌లో

ఉన్నట్లు చెబుతున్నారు. 800 ఎకరాల విషయం అట్లా ఉండగా సర్‌ప్లస్‌గా ఆయన పొజిషన్‌లో ఉన్న 890 ఎకరాలు ఖాళీ చేయించడానికి చర్య తీసుకుంటారా? ఏ ప్రొవిజను క్రింద ఎగ్జెంప్షన్‌కు అప్లయి చేసారు? ఏ జీవో క్రింద చేసారు?

శ్రీ బి. వెంకట్రాం : నిజాం ముక్రంజా బహద్దర్ స్వాధీనంలో ఆయనకు సంబంధించిన భూమి కాకుండా ప్రభుత్వం భూమి ఏదైతే ఉందో దానిని స్వాధీనం చేసుకోడానికి తప్పకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ఆయన స్వంతభూమికి సంబంధించి 19-10-81 అప్లికేషను పెట్టారని మనవిచేసాను. సె.6 (1) క్రింద ఆయన తన స్వంత ప్రాపర్టీని డిక్లేర్ చేసారు. తరువాత తమకు ఉండే భూమిని అమ్మడంకోసం జీవో. మిస్. 1830-30-6-64 క్రింద తనకు రికగ్నైజ్ చేసిన రైట్స్ ప్రకారం అధికారం ఇవ్వాలని అప్లికేషను పెట్టారు. కింగ్‌కోఠీని ప్రియెంప్టీవ్ రైట్‌తో కొనడం జరిగింది. అర్బన్ సీలింగు చట్టంక్రింద ఎగ్జెంప్షనుకు ప్రొవిజను ఉంది కనుక అప్లికేషను పెట్టారు. ఇవ్వడమా ఇవ్వకపోవడమా అనేది ప్రభుత్వం అన్ని విషయాలు పరిశీలన చేసిన తరువాత చేసే నిర్ణయం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకరేకల్) : 800 ఎకరాలు ఆయన పేర ఉంది అన్నారు. ఒకరి పేర అంత భూమి ఎట్లా ఉంది? రూల్సు వర్మిట్ చేస్తాయా? అది వివరి పేర ఉంది? ఎవరు అప్లయి చేసారు? నిజాం అంటే ఎవరు? ఆయన కొడుకులా, మనవడా? ఇది కాకుండా వేర్వేరు బందువుల పేర వేర్వేరు ఆస్థులున్నాయా?

శ్రీ బి. వెంకట్రాం : జీవో. మిస్. 1830-30-6-64 క్రింద మూడువందల ఎకరాలపైన ఆయనకు కొన్ని రికగ్నైజ్డ్ రైట్సు ఉన్నాయి. ఈ విషయంలో అమ్మకోడానికి పర్మిషను తీసుకోవలసిన అవసరం ఉంది. దానికై అప్లయిచేసారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఎవరిపేర అప్లయి చేసారు. మనవడా, కొడుకా, మనవరాలా?

శ్రీ బి. వెంకట్రాం : ప్రిన్స్ ముక్రంజా బహద్దరుయొక్క జనరల్ పవర్ ఆఫ్ ఎటర్నీ హోల్డర్.

శ్రీ గొతులచ్చన్న (సోమ్‌పేట) : ముఖ్యమంత్రిగారు చెప్పినదానిప్రకారం ఆగస్టు 1981లో వారికి వచ్చినట్లు నాకు వినిపించిన దానిని బట్టి అర్థమైనది. ఆగస్టు నుంచి ఇప్పటివరకు ఏడు మాసాలైనది. అనేక అపోహలకు దారితీస్తున్న సందర్భంలో ఇంతకాలం పెండింగుగా ఉంచవలసిన అవసరం ఏమి వచ్చింది? మార్చి ఆఖరులోపల నిర్ణయం తీసుకుని అమలుచేస్తారా?

శ్రీ బి. వెంకట్రాం : అపోహ అనేది ఒక్కొక్కరి మనస్సులోని ఆలోచన

అనుబట్టి ఉంటుంది. తొందరగా చేస్తే ఇంత ఆర్జంటుగా ఎందుకు చేసారు. ఇందులో ఏదో ఉంది అంటారు. ఆలస్యమైతే ఎందుకు ఆలస్యం చేస్తారు, ఇందులో ఏదో కారణం ఉంది అంటారు. ఈ విధంగా ఎట్లా చేసినా ఆనడం లచ్చన్నగారికి ఆనవాయితీ ఐనది. వారు 19-10-81న దరఖాస్తు పెట్టారు. వారు చెప్పినట్లు ఆగస్టులో కాదు. ఆక్టోబరు 19న పెట్టారని వారు గమనంలో పెట్టుకోవాలి. మరొక అప్లికేషను 18-12-81న ఎస్ఎస్ఎస్ఆర్ కోఆపరేటివ్ సొసైటీవారు పెట్టారు. ఐదారు నెలల కంటే కాలేదు. మార్చి ఆఖరులోపల నిర్ణయం తీసుకోవాలంటే కష్టం అనుకుంటాను. మీవద్దనే మాకు నరిపోతుంది కనుక ఏప్రిలులో త్వరగా నిర్ణయం తీసుకోడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతులచ్చన్న : నా ఆనవాయితీ ఆయన గమనించారు కాని గవర్నమెంటు ఆచారం లోకం పంచుకుంటుంది.

శ్రీ బి. వెంకట్రాం : స్పెషల్ ఆఫీసరు అబ్జెక్షన్స్ ఉంటే ఇన్వైట్ చేస్తూ నోటిఫికేషను ఇమ్యూచేయాలి. ఆ విధంగా నోటిఫికేషను ఇమ్యూచేసారు. అబ్జక్షన్స్ ఏమైనా ఉంటే విచారణచేసి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. లచ్చన్నగారికి ఏమైనా అబ్జక్షన్స్ ఉంటే పంపవచ్చును.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) : నిజాం నవాబుగారు మిగులు భూమి అమ్ముకోడానికి అప్లికేషను పెట్టారు. ఒక సొసైటీవారు ఎగ్జెంప్షన్ కావాలని పెట్టారు. ఈ అనుమతి ప్రభుత్వం ఇవ్వకముందే ఈ స్థలంలో మేము గృహాలు కట్టిస్తున్నాం, వాటిని కొనుగోలు చేయడానికి ఎడ్వాన్సులు పే చేయాలని అరబ్ దేశాలలో ప్రకటన వెలువడింది. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ముఖ్యమంత్రిగారు రాకముందే మిగతా విషయాలు ఫైనలైజ్ అయిన విషయం వారికి తెలుసునా?

8-50

శ్రీ బి. వెంకట్రాం : ప్రశ్న రూపంగా గౌరవ సభ్యులు ఇచ్చిన సమాచారం నోట్ చేసుకున్నాను.

శ్రీ డి. సురేందర్‌రావు : గౌరవ సభ్యులందరూ చెప్పిన విషయాలదృష్ట్యా ముఖ్యమంత్రిగారు ఈ భూమిని పేదవారికి గృహ నిర్మాణ పథకాలకు అటువంటి సంస్థలకు దఖలుచేసే ప్రయత్నాలు చేస్తారా?

శ్రీ బి. వెంకట్రాం : ఈ ప్రశ్నద్వారా ఆయన ఇచ్చిన సూచన మనస్సులో పెట్టుకుంటాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) : ముఖ్యమంత్రిగారు మొదలే భయ

పెట్టించారు. మొదలే త్రోవ చూసుకున్నారు. ఏడుకోట్ల బకాయి ఈ భూమిని అమ్మి తీసుకుంటామనే ధ్వనించేట్లు చెప్పారు. తరువాత వెంకయ్యనాయుడుగారు చెప్పారు ఈ వట్టణంలో ఇదొక డిసీజగా ఐనది. కోటానుకోట్లు స్విట్జర్లాండుకు పోతున్నది ఏడు కోట్ల బకాయి వేరే ఆస్తులను ఎటాచ్ చేయండి. దీనిని పేదసాదలకు ఇవ్వండి. ముఖ్యమంత్రిగారు మంచి పేరు దక్కించుకోండి అంటున్నాను.

శ్రీ బి. వెంకట్రామ్ : రు. 7.76 కోట్ల బాకి వుందనేది వాస్తవము. ఏదో 9.40 a.m ధ్వనిస్తున్నదని అనుకొనడము గౌరవ సభ్యులకు న్యాయముకాదు. అన్ని వున్నాయి, యిన్ని వున్నాయి అని చెప్పడముకాదు, వారిదగ్గర వున్న సమాచారము యిస్తే తప్పకుండా ప్రయత్నము చేద్దాము.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) : 890 ఎకరాలలో 800 ఎకరాలు వారి సొంత భూమి. దానిని అమ్ముకోడానికి పర్మిషన్ యివ్వడమా లేదా అనేది ఆలోచిస్తామన్నారు. కాని మిగతా ప్రభుత్వ భూమి 90 ఎకరాలు స్వాధీనము చేసుకొనడములో వున్నయిబ్బంది ఏమిటి?

Sri B. VENKATRAM : I have not said, any difficulty. I have already answered in the positive earlier. Mr. Govinda Rao may capitulate what I have said.

Sri S. JAIPAL REDDY : He is in the habit of answering in the negative and positive.

శ్రీమతి మల్లు స్వరాజ్యం : ప్రభుత్వ భూమి 90 ఎకరాల సంగతి ఏమిటి? ఎన్ని రోజులలో తీసుకొంటారు?

శ్రీ బి. వెంకట్రామ్ : ఆమె నేను ఇంతకుముందు యిచ్చిన సమాధానము వినలేదు. మరల కూడ చెప్పాను. మరల చెబుతున్నాను. 90 ఎకరాలు గవర్నమెంటు లాండ్ ఏదైతే వుందని నిర్ణయమై వుంటుందో ఆ విషయములో ప్రభుత్వము అది ఎవరిదగ్గర వున్నా తీసుకొనడానికి వెనుకాడదు. ఎన్నాళ్లు అంటే వీలైనంత త్వరలో.

శ్రీ ఎస్. చంద్రమౌళి : సెక్షన్ 6/1/ క్రింద డిక్లేర్ చేశారు అన్నారు. దాని ప్రొవిజన్స్ ఏమిటి? జి.ఓ. 1886/64 ప్రకారము 90 ఎకరాలు కలుపుకొని ప్రభుత్వము తీసుకొని అవ్యక్రింద జమకట్టుకొనడానికి అవకాశము లేదా?

శ్రీ బి. వెంకట్రామ్ : ఆ ఆక్టును నేను తీసుకొని రాలేదు. అది అమ్మి ప్రభుత్వము అవ్యక్రింద జమకట్టుకోకూడదా అనే విషయములో ఏమి ప్రొసీజరు అనునరించాలనేది చూద్దాము.

DEPARTMENTAL ENQUIRY AGAINST M/s. SAJANAM ENTERPRISES

70–D

S N Q.No. 9557-J : Sarvasri Goutha Latchanna (Sompeta), V. Sobhanadreeswara Rao (Vuyyur), B Narayana Swamy (Tekkali), P. Janardhan Reddy (Kamalpur), E. Subba Rao and M. Venkaiah Naidu : Will the Chief Minister be pleased to state :

a) Whether the Departmental enquiry against M/s Sajanam Enterprises which supplied drill bits to M/s. Singareni Collieries as promised by the Hon Minister for Industries on the Floor of the Assembly on 21st November, 1981 was conducted; and

b) if so, whether a copy of the report be placed on the Table of the House ?

శ్రీ బి. వెంకట్రామ్ :

(ఎ) అవునండీ.

(బి) నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొన్న తరువాత నివేదిక సారాంశం సభా సమక్షంలో ఉంచే విషయం పరిశీలించబడుతుంది. ఈ విషయములో ప్రభుత్వం నిర్ణయము తీసుకోవలసిన అవసరము వుంది.

8-50 a

SRI S. JAIPAL REDDY : Point of Order. Part (b) of the Question is if so, whether a copy of the report be placed on the Table of the House ?

ఇది అడ్మిట్ అయిన తరువాత జుడీషియల్ ఎంక్వయిరీ రిపోర్టుఅయితే ప్రభుత్వ పరిశీలన పరిపూర్తి అయిన తరువాతనే సభాసమక్షమునందు పెట్టాలి. డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ రిపోర్టు ప్రభుత్వ పరిశీలనలో వున్నప్పటికి ఇక్కడ పెట్ట వచ్చును. కాబట్టి వారి సమాధానము కరెక్ట్ కాదు.

శ్రీ బి. వెంకట్రామ్ :- ప్రభుత్వం పరిశీలన చేసిన తరువాత ఆ రిపోర్టును సభాసమక్షములో పెట్టడానికి ఎట్టి ఆభ్యంతరము వుండదని చెబుతున్నాను. ప్రభుత్వం పరిశీలించడానికి అవకాశము యివ్వవలసిన అవసరము గౌరవసభ్యులకు వుంది. పరిశీలన చేస్తాము.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :- ఈ నివేదిక ప్రభుత్వానికి వచ్చి ఎన్నిరోజులైనది ? పరిశీలన చేయడానికి యింకా ఎన్ని రోజులు పడుతుంది ?

శ్రీ బి. వెంకట్రామ్ :- నివేదిక వచ్చి ఒక నెల రోజులు అవుతుంది ఏప్రిల్‌లో ఈ నివేదిక మీద నిర్ణయము తీసుకొంటాము.

శ్రీ గౌతు లచ్చన్న (సోమ్‌పేట) :- లేనటువంటి ఒక నంస్థ వుందనుకొని అగ్రిమెంటు యిచ్చిన నందర్భములో అది ఎంతవరకు నిజము అని ఎంక్వయిరీ కేశామన్నారు. అది డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ. అది ప్రభుత్వ వరిశీలన కాకుండా అటువంటి రిపోర్టు టేబుల్ మీద పెట్టడానికి లీగల్‌గా ఏమైనా అభ్యంతరము వున్నదా ? పెట్టకపోయినా ఆ రిపోర్టుయొక్క సారాంశము నభకు యివ్వవచ్చును కదా. లేని నంస్థకు కంట్రాక్ట్ యిచ్చి డబ్బు యిస్తున్నారు. కోట్లు ఖర్చు అవుతున్నది. అనలు ఆ నంస్థ వుందని వుందా, లేదని వుందా ఆ రిపోర్టులో. కనీనం ఆ విషయ మైన ముఖ్యమంత్రిగారు శలవిస్తారా ?

శ్రీ బి వెంకట్రామ్ :- లేని నంస్థ వుందని అనుకొని కంట్రాక్ట్ యిచ్చే అవకాశము ఈ ప్రభుత్వములో జరగదని మాత్రము మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :- జరిగింది.

తరువాత మా ప్రభుత్వములో జరగదు అన్నారు. దాని నిర్వచనము ఏమిటి? వారి ప్రభుత్వమా ? ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వమా ? ఏ ప్రభుత్వము ?

శ్రీ బి. వెంకట్రామ్ :- ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వము. ఈ నివేదిక వరిశీలించేలోవల లేని నంస్థకు కొన్ని లక్షల కంట్రాక్ట్ యిచ్చే ప్రమాదము వుందని లచ్చన్నగారు భయనందేహాలను వెలిబుచ్చారు. అంతకుముందు గౌరవనభ్యుల ప్రశ్నకు బాగారెడ్డిగారు యిచ్చిన నమాధానము నా దగ్గర వుంది.

Sajanam Enterprises is registered as Small Scale Industrial Unit and has obtained Commercial Tax Licence. It has also got the Central Excise Licence. The Company is also paying Sales Tax and Central Excise Duty. There is no shady deal or any misappropriation Transaction.

అని ఆయన చెప్పి వున్నారు. లేని నంస్థ వుందనుకొని కంట్రాక్ట్‌యిచ్చే దానిపైన జరిగిన ఎంక్వయిరీ రిపోర్టును వరిశీలన చేస్తామని చెబుతున్నాను.

Nothing untoward will happen. That I am assuring.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :- ఆ రిపోర్టులో ఏమివుంది ?

శ్రీ బి. వెంకట్రామ్ :- వరిశీలన చేయాలి.

SRI M. VENKAIAH NAIDU : An order has already been placed for Rs. 1.45 crores.

శ్రీ బి. వెంకట్రామ్ :- అంతకుముందు అడిగిన ప్రశ్నకు నమాధానము వచ్చేటప్పటికే ఆర్డరు యివ్వబడిందని వారు చెబుతున్నారు. పోయినసారి గౌరవ

నష్యులు రెయిజ్ చేసిన తరువాత ఎంక్వయిరీకి ఆర్డర్ చేయడం జరిగింది. ఎంక్వయిరీ రిపోర్టు వచ్చింది. పరిశీలన చేయాలి. ఇవాళ, రేపట్లో పరిశీలన చేయడానికి సాకల్యంతరం లేదు. ఆ రిపోర్టు తీసుకొంటాను. ఆ సంస్థ గురించి వీదైనా పొరపాటు వుంది అని అంటే లచ్చన్నగారు చెప్పినట్లు వారికి వీరకమైన కంట్రాక్ట్ యివ్వదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :- రిపోర్టు నెల రోజుల క్రితము వచ్చినది. వరిశీలిస్తాము అన్నారు. నాకు అభ్యంతరము లేదు. శాసనసభ సమావేశము ఈ నెల 31 కి అయిపోతుంది. ఈ లోపల చర్చించాలి. నాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ఎట్లా వచ్చినది అని అడగవద్దు, అదే మా వని.

శ్రీ బి. వెంకట్రామ్ :- వారికి ఇన్ఫర్మేషన్ వస్తే అందులో కొన్ని కరెక్ట్ కావచ్చు. కొన్ని కరెక్ట్ కాకపోవచ్చు. కొన్నికరెక్ట్‌గా రావచ్చు. కొన్ని కరెక్ట్‌గా రాకపోవచ్చు. వారి దగ్గర వున్నది కరెక్ట్ అనుకోవద్దు. కాదు అని అనుకోవద్దు. వారిదగ్గర వున్న ఇన్ఫర్మేషన్‌ని నాకు యివ్వమనండి. సౌకర్యముగా వరిశీలన చేస్తాము.

8-50 శ్రీ పి. సుందరయ్య :- నజనం ఎంటర్ ప్రైజెస్ పైన శాసనసభలో చర్చ జరిగినపుడు వరిశ్రమల మంత్రిగారు చెప్పారు. దాని తరువాత ఎంక్వయిరీకి ఆర్డర్ చేశారు. వని ఆరంభించకుండానే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీగా రిజిస్టర్ చేసుకొన్న యూనిట్‌కి రు. 1,45,00,000 లకు ఆర్డరు యిచ్చారు అని మేము చేసిన ఎలిగేషన్. అది యిల్లీగల్.

9.50 a.m. ఇది ఇల్లీగల్, ఇంప్రాపర్. దాని మీద ఎంక్వయిరీ ఆర్డర్ చేశామన్నారు. వారికి నెల రోజుల క్రితం రిపోర్టు రావచ్చు. నా దగ్గర వున్నది చదివి విన్పిస్తాను. On inspection of the unit at D-165, Jeedimetla the following machinery was found : 1) Lathe machines 2 Nos. 2) Automatic spindle lace 2 Nos. 3) Compressors 1 No. and Hand Tools and equipment.

అక్కడ కనిపించిన మిషనరి అంతా ఇది. ఇక తరువాత పేరాలో ఇలావుంది.

The said machinery is yet to be erected. The unit is yet to complete 3 phase connection to the machinery and go into production. As regards the other particulars the same could not be furnished as the proprietor is on tour.

నేను ఈ మూడు పేరాలు ఆఫీషియల్ రిపోర్టు నుండి చదువుతున్నాను 20-11-81న వ్రాసినది-అప్పుడు అయన వెళ్లి చూస్తే చిన్నచిన్న మిషన్

వున్నాయి. ఇంకా ఎరెక్ట్ కాలేదు. త్రిఫేజ్ ఎలక్ట్రిసిటి కనెక్షన్ ఇవ్వలేదు. ఇంకా మిగిలిన వివరాల లోనికి వెళ్ళామను కొనేసరికి ఆయన దేశంలో లేడు. ఇదీ పరిస్థితి. మామూలుగా 89 రూపాయలు ఇవ్వవలసిన దానికి 49 రూపాయలు ఇచ్చారు. నజనాం కంపెసి, జీడిమెట్లలో వున్న దానికి, పనిచేయకుండా, ఫ్యాక్టరి లేకుండావున్న దానికి ఒక ఏజన్సీగా కోటి 45 లక్షలు ఇవ్వడం ఏమిటి ?

దానిలో ఇంకో ఆర్డర్ వుంది. ఆర్డర్ నెం. 1864 తేది 10-12-80 డ్రిల్ బిల్స్ నెంబర్ 60 వేలు. ఎమౌంట్ పెయిడ్ 10 లక్షలు. ఆర్డర్ నెం. 1168 తేదీ 28-8-81. రెండులక్షల డ్రిల్‌బిల్స్ ఇచ్చారు. 84 లక్షల రూపాయలు ఇచ్చారు.

ఇటువంటి facts వున్నప్పుడు సంవత్సరం క్రితం చేసిన తరువాత ఫ్యాక్టరి లేకుండా, షెడ్స్ లేకుండా, ఎలక్ట్రిసిటి లేకుండా వున్న దానికి 80 లోనూ, 81 లోనూ మొత్తం కోటి 45 లక్షలు ఇచ్చినప్పుడు ఇందులో ఏ ఆఫీసర్, ఏ మంత్రి కొల్యూజన్ వుందో పరిశీలించాలి. నెలరోజుల క్రితం రిపోర్టు వచ్చింది, పరిశీలిస్తామని చెప్పడం తమ కర్తవ్యం నెరవేర్చినట్లు కాదు. ఇంకా లోతుకు పోతే చాలా వివరాలు బయటకు వస్తాయి.

శ్రీ బి. వెంకట్రామ్ :- నా దగ్గర వున్న సమాచారం బట్టి ఈ ఫరమ్ వారు కొన్ని కొన్ని రిజిష్టర్డ్ సర్టిఫికెట్స్ ఓబెటెయిన్ చేసినట్లు తెలుస్తున్నది.

ఒకటి ఏమిటంటే జీడిమెట్లలో వుండే ఫరమ్ ఎ.పి.బి.ఎన్. రిజిష్ట్రేషన్ 18-12-80వ తేది నుండి 1-10-80 నుండి వ్యాలిడ్ రిజిష్ట్రేషన్ తీసుకున్నట్లు కన్పిస్తున్నది. సి.ఎస్.బి. రిజిష్ట్రేషన్ కూడా 18-12-80 నుండి, 1-12-80 నుండి వ్యాలిడ్‌గా తీసుకున్నట్లు కన్పిస్తున్నది. దానిలో పోర్జింగ్ అండ్ కార్బైడ్ బిర్వ్ బార్ ఫర్ మాన్యుఫాక్చర్ ఆఫ్ కూల్ డ్రిల్ బిడ్స్‌అనేది మెన్షన్ చేయడం జరిగింది. యాన్సిలరి రికగ్నిషన్ సింగరేణి కాలరీస్ నుండి 1-8-80 నుండి వారికి కంపారిటివ్ ప్రైస్‌లో డ్రిల్‌బిడ్స్ సప్లయి చేయటానికి యాన్సిలరి రికగ్నిషన్ వున్నట్లు కన్పిస్తున్నది. ఏమైనా దీనిని పరీక్షించి తగిన విచారణ చేస్తానని మనవి చేస్తున్నాను. ఏమి జరుగుతున్నదనే విషయాన్ని పర్యావలోకనం చేసి, సమీక్షించి గౌరవ సభ్యులకు వివరంగా తెలుపుతాను. లచ్చన్నగారు ఆ నాడు కాలెచెన్షన్ తెచ్చినట్లు కన బడుతున్నది. సుందరయ్యగారికి, లచ్చన్న గారికి ఎసెంబ్లి ముగిసినా కూడా వారికి వ్రాతపూర్వకంగా సమాచారం అందచేయటానికి నాకు అభ్యంతరం లేదు. తగిన వివరాలు సేకరిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య :- నేను మరొకటి చదువుతాను.

On enquiry it is learnt that the Unit is still proposed and making arrangement to commission their production activity for the lines of manufacture for which they obtained provisional registration It is not even final registration. It is also learnt that they are supplying tool bits etc. to Singareni Collieries Limited by utilising the machinery and other units under sub-contracting system by putting forth the entrepreneurs own technical know how.

The Unit I understand comes under the jurisdiction of R.R. district. May I request you to call for more details from the General Manager, R.R. District which I hope would be more appropriate to furnish full information to Sri G. Latchanna, M.L.A.

మేము ప్రశ్న అడిగిన తరువాత, ఈ సమస్య నేడు ఎసెంబ్లి ముందు వస్తు న్నప్పుడు ఎందుకిలా జరిగిందనే విషయం చెప్పకపోతే ఎలా ఫంక్షన్ జరుగుతుంది ?

శ్రీ బి. వెంకట్రామ్ :- ఇది వారికి నాకు తెలిసిన నగ్నసత్యం. గౌరవ సభ్యులు సహృదయంతో అర్థం చేసుకోవాలి. వారు చదివింది నా దగ్గరా వుంది. నేనది ఇప్పుడు ఆఫీసర్స్‌కు ఇచ్చి ఏమిటో తెలుసుకోవలసిందని చెప్పాను. దీనిపై చర్చ ఇక అనవసరం. దీనిపై నివేదిక తక్షణం చూసి తగిన చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

8-50 s

SRI M. VENKAIAH NAIDU : We have put the question and we have a right to ask supplementaries. Without knowing the background you are going in a different direction. The question is not about the report.

(interruptions)

SRI B. VENKATRAM : I am replying. It is not proper on the part of the responsible legislators to interfere like this. It is not propriety. Let me complete.

(interruptions)

Do you want me to answer in the way you like ? It is not correct on the part of the legislators to do like this. When I am on my heels it is not proper on your part. It is not correct, proper as legislators who are responsible.

SRI M. VENKAIAH NAIDU : If you take that view that is altogether different. If you want to suppress my voice.....

SRI B. VENKATRAM : Actually it is not the Speaker or myself who is trying to suppress. It is Mr. Venkaiah Naidu who is trying to suppress my voice.

SRI M. VENKAIAH NAIDU : The Chief Minister is misleading the House. He did not have the information. He don't know the background also.

SRI B. VENKATRAM : I do not like to mislead the House. If I do not have the information, I am the first person to say that I don't have the information and I would like have some more time As such I don't have any intention of misleading the House whatsoever and the Member need not come to that conclusion at all If I don't have the information I have got the right to say that I am not in a position to say and I have no information. It is not proper on the part of the Hon'ble Member to interrupt me in the middle.

నేను మనవి చేసేదేమిటంటే దీనిలో ఏ ఫ్యాక్ట్స్ దాచిపెట్టాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను.

But let us not go with presumptions all the while. Let us not say that anything genuine should be scuttled. If it is not genuine I am one to join with you to take action against responsible people. You give me some time, some thought to do the needful. You need not suspect the bonafides of the Government.

ష్.క్వ. 70-డి (నప్లిమెంటరీస్ కం.) 10.00 a.m

శ్రీ యం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) : అధ్యక్షా, నేను ఒక విషయం 10.20 a.m
దృష్టికి తెస్తున్నాను. ఇప్పుడు ఎంక్వయిరీ రిపోర్టులో ఏమి వుంది అది పెట్టుమని కాదు మా డిమాండు. ఇదివరకు సభలో వచ్చినటువంటి విషయం. స్పష్టంగా కోటి 45 లక్షల రూపాయల కాంట్రాక్టులో కుంభకోణం జరిగింది. డబ్బు చేతులు మారింది. పెద్ద పెద్ద వుద్యోగస్తులు, ప్రభుత్వ హోదాలో వున్నవారు యిన్‌వాల్వ్ అయి వున్నారు. పెండర్సు పిలువకుండా యిచ్చారు. దాని గురించి అడిగినప్పుడు గౌరవ నీయ మంత్రి బాగారెడ్డిగారు ఎంక్వయిరీ జరిపించి ప్రైమాఫేసియా కేసు వుంటే హౌస్ కమిటీని వేయడమో ఎ సి బి కి రెఫర్ చేయడమో జరుగుతుందని చెప్పడం జరిగింది. ఆ బ్యాక్‌గ్రౌండు దృష్ట్యా మళ్లీ యిప్పుడు ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతున్నా రంటే రిపోర్టు పరిశీలించిన తరువాత తెలియజేస్తామన్నారు. ఈ రిపోర్టు కాదు ప్రధాన మైనది, లచ్చన్నగారు సుందరయ్యగారు చెప్పిందేమంటే ప్రభుత్వ అధికారులు, జనరల్ మేనేజరు, యిండస్ట్రీస్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ జాయింటు డైరక్టరు వ్యక్తిగతంగా వ్రాసిన వుత్తరాల గురించి చెప్పారు. అప్రైహెన్షన్, ప్రిజంప్షన్, రాంగ్ ఎజంప్షన్ మావద్దలేవు.

It is a letter written by the Government official. He himself

stated that the unit is not functioning and they are acting as agents and they are supplying drill bits. Do you agree for an A.C.B. enquiry or a House Committee since there is a prima facie case. Your own officer has written officially.

అని స్పష్టంగా వ్రాశారు. వ్రాసిన తరువాత నివేదికను పరిశీలిస్తామని మా సహనాన్ని పరిశీలిస్తే ఎట్లాగ యింటరప్ట్ చేయడం మా వుద్దేశం కాదు. మాకు సహనం వుండబట్టే వూరుకుంటున్నాము. అంతకంటే చేయగలిగింది ఏమీ లేదు, ప్రజలే తేలుస్తారు. మేము స్పష్టమైన చార్జి పెట్టాము.

It has happened previously. We made a charge. Why not the Chief Minister accept it sportively for an enquiry?

ప్రిజంప్షన్, ఎజంప్షన్ కారు.

Why do you feel shy for it ? Why do you want to shield your officer ?

శ్రీ బి. వెంకటరామ్ : ఒక విషయం మనవి చేస్తాను. సుందరయ్యగారు

He has read out a letter. I don't say it is a fact. It must be a fact, otherwise he would not have ventured to read out a letter. I do agree.

అందులోను యీ హౌస్‌లో చెప్పడం అనేది

It has got lot of sanctity.

8-50 a

నేను అనేది ఏమంటే అదంతా కరక్టు అయితే కావచ్చు, కాదనడం లేదు. అయినా ఆ నివేదికను పరిశీలన చేసి తగిన చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను. పరిశీలన చేసేదానికి అవకాశం యివ్వమని కోరితే అది తప్పు అని వెంకయ్య నాయుడు గారు అనుకుంటే అర్థం కావడంలేదు. నివేదిక వచ్చిన మాట కరక్టు, ఆ నివేదికను ప్రభుత్వం పరిశీలన చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వం పరిశీలన చేసి ఎ. సి. బి. ఎంక్వయిరీ అవసరమా, మరొకరకమైనటువంటి ఎంక్వయిరీ అవసరమా, హౌస్‌కమిటీ అవసరమా అనేది నిర్ణయం తీసుకునే అవకాశం ప్రభుత్వానికి యివ్వాలి.

SRI S. JAIPAL REDDY : No sir.

(interruptions)

శ్రీ బి. వెంకటరామ్ : ఆ అవకాశం యివ్వమంటే కాదంటే ఎట్లాగ

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూర్) : క్రిందటిసారి యీ హౌస్‌లో మేము స్పష్టంగా చెప్పాము. దానిపైన మంత్రిగారి సమాధానం ద్వారా యీ ఎంక్వయిరీ జరిగింది. సింగరేణి కాలరీస్ ప్రభుత్వ సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి

అందులో గణనీయమైనటువంటి భాగస్వామ్యం వుంది. చెండర్సు పిలువకుండా యిన్ని కోట్ల రూపాయల విలువైన ఆర్డరు ప్లేస్ చేయడానికి యీ ప్రభుత్వములో వున్నత స్థానములో వున్నవారికి, సింగరేణి కాలరీస్‌లో వున్నత పదవుల్లో వున్న వారికి యీ తప్పుడు వ్యవహారములో భాగస్వామ్యం వుందని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇంతకుముందు ఎప్పుడు చరిత్రలో లేని విధంగా నామినేషను మీద యివ్వడం జరిగింది. ఇందులో రెండు భాగాలు వున్నవి. ఒకటి, ఆ నంస్థకు ఏ రకంగా యిచ్చారు యిన్ని కోట్ల రూపాయల ఆర్డరు. దానిలోకి ఆ నంస్థయొక్క డబ్బు అంటే ప్రభుత్వడబ్బు దాదాపు రు. 44 లక్షలు యిప్పటికే-మామూలుగా వేరే యితర ప్రాజెక్టు మ్యానుఫ్యాక్చరర్స్‌నుండి సింగరేణి కాలరీస్‌నుండి యిచ్చిన దానికంటే అదనంగా ప్రభుత్వ డబ్బు వెళ్లిపోయింది. ప్రజల డబ్బు దుర్వినియోగం అయింది. ముఖ్య మంత్రి గారికి మనవి చేసేది, ఆ కాంట్రాక్టులో 88 జూలైవరకు 49 రూపాయల రేటు యివ్వమని చెప్పిన దానిని-యిప్పటికైనా ఆరోపణలు వచ్చినదృష్ట్యా, వాస్తవ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని-దాదాపు 10, 12 రూపాయలవరకు ఆ కాంట్రాక్టులో ఎక్కువ రేటు యిస్తున్నందున కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం అవుతున్న దృష్ట్యా దానిని వెంటనే ఆపుజేయడం ఒకటి. రెండవది, వారందరు వున్నతమైనటువంటి స్థానములో వున్నవారు, అన్ని విషయాలు పరిశీలించి యీ శాసనసభ సమావేశాలు 31 లోగా ముగిసే లోపల సభ్యులకు తెలియపరచడం కష్టమైనటువంటి విషయం కాదు. ప్రభుత్వం వారి నిర్ణయాన్ని యీ శాసనసభలో పెట్టవలసిన అవసరం వుంది. లేకపోతే యీ ప్రభుత్వానికి భాగస్వామ్యం వుందని ప్రజలు భావించే పరిస్థితి వుంటుంది. దీని మీద ముఖ్యమంత్రిగారు దయచేసి 31వ తేదీలోపల తమ అభిప్రాయాన్ని, ప్రభుత్వ నిర్ణయాన్ని యీ హౌస్‌లో ప్రకటిస్తారా అని అడుగుతున్నాను.

SRI G. SUNDARA RAMAIAH : Is this a question hour or a debate ?

SRI M. VENKAIAH NAIDU : Why they want to side track such an important issue.

శ్రీ బి. వెంకటరామ్ : గౌరవసభ్యులు సుందరరామయ్యగారు చెప్పినట్లు ప్రశ్నలు ఉప ప్రశ్నలు నరైనటువంటి పద్ధతిలో వుండేట్లు మనం సభలో ఏ రకంగా నిర్వహించాలో ఆ రకంగా నిర్వహించుకోవడం మంచిది అని మనవి చేస్తున్నాను. ఒకటి, శోభనాద్రీశ్వరరావుగారికి చెబుతాను. వారు ఉప ప్రశ్న వేయలేదు, వారు ఉపన్యాసం యిచ్చారు. వారి ఉపన్యాసములో వున్న నంగతులను నోటు చేసుకున్నాను. అంతకన్నా నమాధానం ఉప ప్రశ్నలేదు గాబట్టి చెప్పవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. కమీషనరు ఆఫ్ యిండస్ట్రీస్ ఆయనకు యిచ్చిన దానిలో 'inference not based on relevant data,' is there.

ఉన్నటువంటిది చెప్పారు, సుందరయ్యగారు చదివి విన్పించారు. కాబట్టి యీ బ్యాక్‌గ్రౌండులో Let me have a look into the report. Let the Government take a decision. The Government is not going away from people. The Government is not going away from the House. It should have an opportunity to have a look at the matter. When I am assuring, if you cannot believe, I am only sorry. I cannot help. The Government is not going to shield anybody. The Government is not interested to protect anybody's interest. The Government will have to look into the matter in an objective way and will have its considered decision and after the considered decision is given the report will be placed on the Table of the House for the scrutiny of the hon'ble Members. They can at any time scrutinise that.

శ్రీ గౌతులచ్చన్న : నా మనవి ఏమంటే, వారు క్షుణ్ణంగా పరిశీలిస్తామని చెప్పినందుకు సంతోషం. మొట్టమొదట వారు చెప్పింది, ఆది రిజిస్టర్డు ఫర్మ్ లై సెన్సు వున్నదని. కాని ఒక కోటి 10 లక్షల కాంట్రాక్ట్ యిచ్చేవ్వుడు రిజిస్టర్డు అనేది కాగితాల మీద వుందా లేక ఆది భూమి మీద వుందో లేదో చూచి యివ్వాలా చూడకుండా యివ్వడం మంచిదా లేదా అనేది పరిశీలించాలి.

8-50

SRI B. VENKATRAM : It will not be proper to further lengthen this.

వారు చెప్పింది ఒప్పుకుంటాను. అది వుందా లేదా మ్యానుఫ్యాక్చరు చేస్తుందా లేదా దానికి రిజిస్ట్రేషను వుందా లేదా అనేది ప్రభుత్వం తప్పకుండా పరిశీలనలోకి తీసుకుంటుంది. వారు యాంగ్జయిటీ చూపవలసిన అవసరం లేదు క్షుణ్ణంగా అన్ని విషయాలు పరిశీలించి తెలుపుతానని మనవి చేస్తున్నాను. ఇంకా ఏమైనా సూచనలు రైటింగులో యిస్తే

MR. DEPUTY SPEAKER : No further discussion.

శ్రీ గౌతు లచ్చన్న : 1980 డిశంబరులో 80 వేల డ్రిల్స్‌కు పది లక్షల రూపాయలు ఎడ్వాన్స్ చేశారు. ఆది అమలు అయిందా లేదా అనేది చూడకుండా ఆగస్టు 81లో రెండు లక్షల డ్రిల్స్‌కు 34 లక్షలు యివ్వడం జరిగింది. ఈ ఎడ్వాన్సుల సంగతి ఏమిటి? దిస్ యీజ్ కంటిన్యూంగ్ గవర్నమెంటు. ఈ ముఖ్య మంత్రి గారు ఇప్పుడు వచ్చారు.

10-10 a.m

SRI B. VENKATRAM : This is not a supplementary question. I am ready to consider all those things. I don't mind to consider their suggestions if they give in writing

(interruptions)

The Government also should have sometime. When I am telling you that I am going to do that, why do you bother about this?

శ్రీ గౌతు లచ్చన్న : ఇన్వర్మేషను యిస్తామని నవంబరులో ఉత్తరం వ్రాశారు. మార్చి అయిపోతుంది. ఇన్వర్మేషను లేదు. It is all utter criminal and negligent attitude.

(Interruptions)

SRI B. VENKATRAM : I have assured the House that I will certainly look into and we are all anxious to see that.

(Interruptions)

SRI S. JAIPAL REDDY : Sir, pending leisurely consideration of the Report by the Government, will the Government come forward to place this order of 1.45 crore rupees in abeyance?

SRI B. VENKATRAM : Sir, I do not know the present position of that order. One thing I can assure that nothing untoward will be allowed.

SRI S. JAIPAL REDDY : Sir, the untoward thing has already happened.

SRI B. VENKATRAM : Sir, if any untoward thing has already happened, you and I can't do anything. What I say is in view of the report that is received I can only assure the House that nothing further untoward will be allowed to happen.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : ఎవ్వటికీ?

SRI B VENKATRAM : Sir, I need not reply to anything. I have already replied enough for which the Hon'ble Members can well appreciate...

(Interruptions)

SRI M. VENKAIAH NAIDU : Sir, it is misfortune of the people-what can we do more than this?

(Interruptions)

MR. DY. SPEAKER : Now I am taking next item i.e. matters under Rule 329 please.

MATTERS UNDER RULE 329

Re.murder of Dr. O.V. Subba Reddy and his wife at Bodhan.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా, బోధన్‌లో ప్రజా వైద్యశాల పెట్టుకొని గత 12 ఏండ్లుగా ప్రజాదరణ పొందిన డాక్టరు సుబ్బారెడ్డి ఆయన భార్య లక్ష్మీకాంతమ్మ, వారి తల్లి 80 ఏండ్ల వృద్ధురాలు, బిడ్డలు నలుగురు నిద్ర పోతున్నప్పుడు యీ ఘోర హత్య జరిగింది. నమన్య ఏమంటే, దానిమీద పోలీసులు వారి విచారణ వారు సాగిస్తున్నారనుకోండి. దీని గురించి పత్రికల్లో అనేక రకాల వస్తున్నది. వారు మామూలుగా ఇండియన్ మెడికల్ యినిస్టిట్యూట్‌లో ఆయుర్వేదిక్‌లో హైదరాబాదులో తర్ఫీదు పొంది అక్కడ వైద్యం చేస్తూ ప్రజాదరణను పొంది వున్నారు. మాకు తెలిసిన యిన్ఫర్మేషను బట్టి భూమి తగాదా. వారికి అక్కడ వుండే రెండు ఎకరాల భూమి గురించి తగాదా వచ్చింది. ఆది పరిష్కరించు కోడానికి యివ్వవలసిన డబ్బు యిచ్చి, పెద్ద మనుష్యులు చెప్పిన దాని ప్రకారముగా చేసుకోడానికి తయారు అయినారు. ఆ భూమివల్ల లాభాలు పొందాలనుకున్నవారు కక్ష సాధించారేమో, యీయన హాస్పిటల్‌కొరకు అద్దెకు తీసుకున్న యింటినుండి తొలగలేదనే కక్ష వుందని తెలుస్తుంది. వ్యక్తిగత విషయాలు సభలో చెప్పడం మంచిది కాదు. ఏదోకారణం కావచ్చు. లేకపోతే కొన్ని పత్రికలలో వచ్చినట్లుగా సమీపములో వున్నటువంటి దారిదోపిడిగాండ్రు, ఖూనీలు చేసి ఆస్తులు సంపాదించడానికి అలవాటుపడిన దుర్మార్గులు లేక పిండారీలు అనుకోండి, వారు కారణం కావచ్చు. ఏమైనా యిటువంటి సంఘటన బోధన్‌లో జరిగిందంటే-ఆది ముఖ్యమైనటువంటి తాలూకా కేంద్రము. ఊరు మధ్యలో ఆయన యిల్లు వుండి, చుట్టూతోటలు వున్నవి. రాత్రి రెండు గంటలకు వచ్చి, నిద్ర పోతున్న భార్యాభర్తల గొంతుమీద యినువకడ్డీలతో కొట్టి కండ్లు పొడిచి వారిద్దరిని చంపి తరువాత లోపల దొడ్లో నిద్ర పోతున్న తల్లిని పొడిచి ముగ్గురు బిడ్డలను కండ్లలో పొడిచి రొమ్ముల మీద పొడిచి బ్రెయిన్ మీద కొట్టి వెళ్లారు ఇంత జరిగిన తరువాత అక్కడ వున్న అన్ని పార్టీలవారు యీ ఘోరాన్ని సహించలేకపోయారు. ఫలానా మంత్రిగారు ఫలానా రాజకీయ పార్టీ చేసిందనేది కాదు. బోధన్ లాంటి పట్టణములో యిటువంటి సంఘటనలు జరుగుతుంటే మనఅడ్మినిస్ట్రేషను పోలీసుశాఖ ఏ స్థితిలో వుండో ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి. చనిపోయినవారిని ఎట్లాగూ బ్రతికించలేమనుకోండి. ఈ ఘోరం తెలిసి డాక్టరు లక్ష్మారెడ్డి నిజామాబాదు నుండి ఆదుర్దాగా అక్కడికి వెళ్లి నిజామాబాదు తీసుకువచ్చి హైదరాబాదుకు తీసుకురావాలంటే అక్కడ అంబులెన్సు లేదు. నాలుగు గంటల ట్రైము పట్టింది. నాలుగు గంటల లోపల తీసుకువస్తే బ్రతికే వారా అంటే అది వేరే సంగతి. కాని ఒక జిల్లా కేంద్రము నుండి రాష్ట్ర కేంద్రానికి

8-50

రావాలంటే అంబులెన్సు లేని దుస్థితి వుంది. నాలుగు గంటలవరకు తీసుకొని రాకుండా ఆ తరువాత తీసుకొని వస్తూ వుంటే మధ్యదారిలో ఆమె చనిపోవడం జరిగింది. ఇక్కడికి వచ్చిన తరువాత న్యూరోసర్జన్ వెనువెంటనే బ్రెయిన్ సర్జరీ చేయాలంటే హాస్పిటల్‌లో ఎక్స్‌రే పోటోస్ లేవు, ఫిల్మ్సులేవు. మహాత్మాగాంధీ హాస్పిటల్ లాంటి హాస్పిటల్స్‌లో యీ గతి పట్టింది. క్లినికల్‌గా వారు చేయవలసింది అంతా ప్రయత్నం చేశారు. రాత్రింబగళ్లు చేశారు. ఆ డాక్టర్లు. అయితే నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చేదేమంటే రెండు విషయాలు-మన ఆంధ్రప్రదేశ్‌లో బోధన్‌లాంటి పట్టణంలో యిటువంటి హత్యలు జరగడం, ఆవనరానికి వైద్యసదుపాయాలు లేకపోవడం. మన లా అండ్ ఆర్డరు పరిస్థితి ఏమిటో ఆలోచించండి, పోలీసు డిపార్టుమెంటు పరిస్థితి ఏమిటో చూడండి. ఉద్యోగస్తుల బాధ్యత ఏ విధంగా వుంది. ఎంతవరకు వుంద, అనేది ఒకయాస్పెక్ట్. హాస్పిటలుకు వచ్చినప్పుడు ఎమర్జన్సీలో-వారు బ్రతుకుతారా లేదా అనేదికాదు-కావలసిన అంబులెన్సు లేకుండా వాటి గురించి శ్రద్ధ తీసుకోకుండా మామూలుగా జరుగుతూ వుంటే దానిమీద వెనువెంటనే చర్య తీసుకోకపోవడానికి కారకులు ఎవరు? భూమి తగాదానా యింటి తగాదానా, లేక దొంగతనాలకు దోపిడీలకు అలవాటుపడినవారు తమ యిష్టం వచ్చినట్లు చేస్తామంటే ఏ రీతిగా చర్య తీసుకోవాలి? మేము ఏదో 329 యివ్వడం మీరు నమూదానం చెప్పడం వల్ల ఉపయోగం లేదు. దీనిని సీరియస్‌గా తీసుకోవాలి. అన్నిపార్టీలకు చెందినవారు పెద్ద ఎత్తున దహననంస్కారాలలో పాల్గొని సానుభూతి తెలియజేయడం జరిగింది. ఇటువంటి పరిస్థితులు రాకుండా ప్రభుత్వం వెనువెంటనే చర్య తీసుకోవాలి. పైనుండి హెడ్‌క్వార్టర్సు నుండి మెడికల్ డిపార్టుమెంటును, పోలీసు డిపార్టుమెంటును కదిలించి సక్రమంగా వని చేసేట్లు చూడాలి. చేతగానివారు వున్నారు గాబట్టి దేశములో లా అండ్ ఆర్డరు వైఫల్యం చెందింది, వైద్య సదుపాయాలు లేవని చెబుతున్నాను.

శ్రీ పి. కోటనాద్రీశ్వరరావు : అధ్యక్ష, సుందరయ్యగారు చెప్పినటువంటి విషయాలను తిరిగి చెప్పను. వారు వివరంగా చెప్పారు. నేను మనవి చేసేది, యీ సంఘటన రాష్ట్రం మొత్తం మీద ప్రజలలో తీవ్రమైనటువంటి ఆశ్చర్యాన్ని భయాందోళనను కలుగజేసిందనే విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

బోధన్‌లాంటి పట్టణంలో ఇంత ఘోరంగా జరిగింది. ఏలూరులో 10-20a.m విద్యార్థులను పిట్టలను కాల్చినట్లు పోలీసులు కాల్చివేశారు. ఆనలు మానవత్వం ఏమాత్రం లేకుండా పోతున్నది. ఐదిపోట్లను మాత్రం పోలీసు ఏమీ చేయలేకుండా పోతున్నది. ఆనలు ఈ సంఘటనల వెనుక ఉన్నది ఎవరో ఆచూకీ తీసి వారిమీద

కఠినంగా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అచ్చటి ప్రజలలో కలిగిన భయాందోళనలను తొలగించడానికి కావలసిన చర్యలు వెంటనే తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి. రంగారావు : అధ్యక్షా, ఎక్కడైతే ఈ హత్యలు జరుగుతున్నాయో అక్కడ హత్యలు చేసిన వారిని వట్టుకోవడం లేదు. బందరునుంచి ఒక కుర్రోడు విజయవాడ వచ్చి మందులు కొనుక్కొని వెళుతూ ఉంటే విజయవాడలో హత్యచేసి రోడ్డుమీద పడవేస్తే ఇంతవరకు వాళ్లను వట్టుకోలేదు. గుంటూరు ఆడబడుచును గొంతు పిసికి వస్తువులు దొంగిలిస్తే ఇంతవరకు వారిని ట్రేస్ అవుట్ చేయలేదు. ఇవ్వడు బోధన్‌లో ఒక హత్యాకాండ జరిగింది. 18 సంవత్సరాలు ఉన్న పిల్లలను, పెళ్లి కావలసిన వారిని చంపివేశారు. వారి ఫొటోలు చూస్తే కడుపు తరుక్కొని పోతున్నది. దీని వెనకాల ఎవరు ఉన్నారనేది ప్రభుత్వం అహూకి చేయలేకపోయింది ఇంతవరకు. ఈ పరిస్థితులన్నీ చూస్తూ ఉంటే అసలు ప్రభుత్వ మనేది ఉందో లేదోననిపిస్తున్నది. మీ పోలీసు డిపార్టుమెంటుతో సరైన పరిపాలన చేయడానికి ప్రయత్నం చేయండి. మీరు సరైన చర్యలు తీసుకోకుండా రౌడీలు పరిపాలన చేయడానికి వీలు కల్పిస్తే ముస్ముందు మీకు కూడా రక్షణ ఉండదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : అధ్యక్షా, విషయాలన్నీ గౌరవసభ్యులు శ్రీ సుందరయ్యగారు వివరంగా చెప్పారు. రాష్ట్రంలో పోలీసు డిపార్టుమెంటులో
8-50 వని మాంద్యత ఏర్పడింది. ఇటువంటి సంఘటనలు జరిగితే వారు సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఏదో తప్పుడు సమాచారం ఇచ్చి సమస్యను ప్రక్కకు నెట్టుటకు ప్రయత్నం చేస్తున్నారు. అసలు లా అండ్ ఆర్డరు పూర్తిగా బ్రేకు అయిందని మేము చెబుతూ ఉంటే ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడం లేదు. వారు ఈ పోలీసు డిపార్టుమెంటును సరిదిద్దాలని లేదు. ఇప్పుడు శ్రీ భవనంవెంకట్రామ్ గారు కొత్తగా ముఖ్యమంత్రి అయినారు. వారు అయినా ఇప్పుడు ఈ డిపార్టుమెంటును షేక్‌అప్ చేసి ప్రజలకు ధైర్యం కలిగే విధంగా రీ ఆర్గనైజ్ చేసి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా చూస్తారాఁ బోధన్‌లో ఈ మర్డర్సు జరిగితే స్థానిక రాజకీయాలవల్ల జరిగిందని కొట్టిపారవేస్తే చేసేది ఏమీలేదు. అచ్చట అంబులెన్సు లేకపోవడంవల్ల ఒకరు చనిపోయారని గౌరవసభ్యులాలు చెప్పారు. అందుచేత ఇకముందు ఆ విధంగా జరుగకుండా ఉండుటకు కావలసిన చర్యలు తీసుకోవాలి. పోలీసు నిపుణులను పిలిపించి ఈ వ్యవహారాన్ని బైటకు తీసుకొని రావడానికి తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ప్రస్తుతం ఈ రాష్ట్రంలోని ప్రజలకు ధన మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోతున్నది. మీరు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని జాగ్రత్తగా ఆలోచించి దోషులను వట్టుకోవలసిన అవసరం

ఎంతైనా వుంది. మీరు ఈ పోలీసు డిపార్టుమెంటును షేక్‌అప్ చేసి ప్రజలలో ధైర్యం, నమ్మకాలను రెస్టోర్ చేయండి. మనిషి బ్రతికిన తరువాతనే తిండి గురించి ఆలోచించాలి. అటువంటి హామీని ముఖ్యమంత్రి గారు ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) : అధ్యక్షా, బోధన్ పట్టణంలో ఘోరమైన హత్యలు జరిగాయి. శ్రీ సుందరయ్యగారు అన్ని వివరాలతో వివరంగా చెప్పడం జరిగింది. మన రాష్ట్రంలో శాంతిభద్రతలు వున్నాయా లేవా అని ఆలోచించి నప్పుడు లేవని చెప్పడంలో ఏ మాత్రం సందేహించవలసిన అవసరం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతలు కాపాడడంలో పూర్తిగా విఫలం అయిందని చెప్పక తప్పదు. ఈ పోలీసు డిపార్టుమెంటులో పూర్తిగా మార్పులు తీసుకొని రావలసిన అవసరం వుంది. మేము ఈ విషయం గురించి ఈ హౌసులో అనేక సార్లు చెప్పడం జరిగింది. అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ పోలీసు డిపార్టుమెంటును మార్చడానికి ఇంతవరకు ఏమీ చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ముఖ్యమంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడవలసిన అవసరం వుంది. మొత్తం రాష్ట్రంలో ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నెల 21 వ తేదీన ఈ హత్యలు జరిగితే ఇంతవరకు నేరస్థులను పట్టుకోలేదు. దానికి కావలసిన చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో నేడు ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి కనుక ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్కడికి ఉన్నతాధికారులను పంపించి విచారణ చేయించి నేరస్థులను పట్టుకొని కఠినమైన శిక్ష వేయడానికి కృషి చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. జయరాములు : అధ్యక్షా, బోధన్ పట్టణంలో ఈ హత్యలు జరిగాయి. ఇది ఎవరో పార్టీ కక్షలతో చేసినది తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఒక డాక్టరు కుటుంబంపైన జరిగిన ఈ హత్యాకాండను గురించి సమగ్రంగా విచారించి అతి త్వరలో ఆ వ్యక్తులను అరెస్టుచేసి తగు శిక్ష పడేట్లు ముఖ్యమంత్రిగారు చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. నారాయణస్వామి : అధ్యక్షా, బోధన్‌లో జరిగినటువంటి ఘోరకలిని ఈ మానవ సమాజంలో ఒక నవాలుగా తీసుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వంలో ఎవరు వున్నప్పటికి మన రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని చెప్పడానికి ఇదొక మచ్చుతునకలాంటి ఉదాహరణ. ఇటువంటి హత్యలు జరిగినప్పుడు మనం సరైన చర్యలు తీసుకోకపోవడంవల్ల మళ్లీ, మళ్లీ ఇటువంటి దారుణమైన హత్యలు జరగడానికి అవకాశాలు ఉంటాయి. వీటిని అరికట్టడంలో పోలీసులు పూర్తిగా విఫలమైనారు. ఈ హత్యకాండ జరిగిన తరువాత ఇంతవరకు ఎటువంటి

దర్యాప్తులు జరుగకపోవడాన్ని మనం అంతా ఒక నవాలుగా స్వీకరించాలని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పోలీసు బలగం బాగా పనిచేస్తున్నది, శాంతిభద్రతలు క్షీణించలేదని తెలియజేయుటకు ఒక నవాలుగా తీసుకొని నరైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. వెంకట్రామ్ : గౌరవసభ్యులందరూ చెప్పినటువంటి విషయాలన్నీ నేను విని వారికి సమాధానంగా చెప్పేముందు కొన్ని విషయాలు మనవి చేస్తాను. గౌరవసభ్యులు శ్రీ వెంకయ్యనాయుడుగారు, మిగిలిన సాననసభ్యులు పోలీసువారు శాంతిభద్రతలు రక్షణ విషయంలో నక్రమంగా నిర్వహణ చేయడం లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

10-30a.m నేను యింతకు ముందు కూడా చెప్పి ఉన్నాను శాంతి భద్రతలను కాపాడే టటువంటి విషయంలో ప్రభుత్వం తప్పకుండా శ్రద్ధ వహిస్తుందని, అందుకు తగిన చర్యలు తక్షణం తీసుకోవాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. మార్పు కన్పించాలి, యింకా యీ విషయంలో వటిష్టమైన చర్యలు తీసుకున్నారన్నది చేసి చూపించాలనే పట్టుదల కూడా ప్రత్యేకంగా నాకు వుందని గౌరవ సభ్యులకు చెబుతున్నాను. వారు చేసిన సూచనలు ఆన్నీ మనస్సులో పెట్టుకోవడం జరుగుతుందని వారికి మనవి చేస్తున్నాను. ఈ సంఘటన జరిగినట్లు నాకు వార్త రాగానే ప్రత్యేకంగా ఐ.జి.పి.ని అక్కడకు వెళ్లి యిన్వెస్టిగేట్ చేయమని పంపించడం జరిగింది. ఆయన నిన్న
8-50 సాయంత్రం వరకు అక్కడనే వున్నారు. ఆయన అక్కడ ఉండి పంపిన సమాచారం నేను సభకు నివేదిస్తున్నాను.

On the intervening night of 21/22-3-1982 Dr. O. V. Subbareddy and his wife Lakshmikantamma, sleeping in the rear yard of their house were hit on the head by unknown offenders who scaled the wall by a ladder from the neighbouring house compound. The victims died instantaneously. There after the offenders forced their entry into the house by opening the rear door. His three daughters and his mother-in-law sleeping inside the house were similarly hit on their heads causing serious injuries. Smt. Subbamma, the mother-in-law died on the way to hospital. and the daughters have been admitted into the hospital. Their condition is critical. The offenders removed gold jewellery and these included wrist watches along with Rs. 2000 cash. The son the deceased and his cousin who were sleeping in the front yard climbed the tiled roof and saw the offenders, about 5 in number going away to the rear entrance. Having been frightened they rushed

to the neighbors and all of them went to Bodhan police station from where a Police party came. The police registered a case in Crime No. 45/82 of Bodhan police station. The police party organised a vigorous search at the Railway stations, bus stations, etc and alerted the neighbouring police stations. The D.I.G. and S P. visited the scene of offence on 24-3-1982 and enquired into the case. The investigation has been taken over by the State S.B.C.I.D. Enquiries so far indicate that the offence was well planned and executed. A dog squad has been pressed into service. Police parties have been sent to several places to watch the movements of suspicious persons and also of offenders involved in previous offences including inter-State criminals of the neighbouring districts like Nanded. It is reported that at the scene of offence two chance finger prints have been left and they are sent for analysis. So far no arrests have been made. It is reported that there is a land dispute between the deceased Subbareddy and some persons of Nizamabad district. Enquiries so far made do not reveal any political motive behind the murders; the victims are sympathisers of C.P.I.(M).

ఇది నాకు ఐ .జి. ఆఫ్ పోలీసు పంపించిన రిపోర్టు. తర్వాత గౌరవనభ్యులు అన్నట్లు యీ అంబులెన్సు విషయం తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో సక్రమంగా ఉన్నదా? లేదా అన్నది అనుమానంగా ఉంది. నేను దీనిని గురించి తప్పకుండా పరిశీలిస్తానని మనవిచేస్తున్నాను. కంటిన్యువస్ విగరస్ పెట్రోలింగ్ అన్నది చాలా అవసరంగా కనపడుతోంది. కనీసం తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో అయినా యీ పెట్రోలింగ్ యాక్టివైజ్ చేయడం చాలా అవసరం. ఇంకా అవసరం అయితే కొన్ని దళాలు యేర్పాటు చేసి తగిన విధంగా యీ వాచ్ అండ్ వార్డ్, అన్ని ప్రాంతాలలో, అన్ని పట్టణాలలో ఉండేటట్లు యేర్పాటు చేస్తానని మనవిచేస్తున్నాను. ఇంకా శాంతిభద్రతల విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను.

(2) Grant of concessional Tariff to M/s. A.P. Carbides, Leading to loss to A.P.S.E.B.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి : అధ్యక్షా, కర్నూలులో ఎ.పి. కార్బైడ్ అనే ఒక యూనిట్ ఉంది. దీనికి డిసెంబరులో ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఒక డైరెక్షన్ యిచ్చింది. అదేమిటంటే మొట్టమొదటి సంవత్సరం యూనిట్‌కు 18 పైసలు, రెండవ సంవత్సరం 19 నయాపైసలు, మూడవ సంవత్సరం 20 పైసలు ప్రకారం పవర్‌ను సప్లయి చేయమని దానిని ఆధారంగా రీకనక్షన్ యివ్వాలని ఆదేశించడం జరిగింది. రైతుల విషయం వచ్చేప్పటికి ప్రభుత్వం యెన్నో కంటు

సాహులు చెబుతుంది. ఈ ఆంధ్రప్రదేశ్ కార్బైడ్ యూనిట్‌కు యీ విధంగా కన్సెషన్ యివ్వడం వల్ల ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం 4.3 కోట్ల రూపాయలు. ఈ విధంగా కన్షెషన్ యివ్వడం వల్ల ఎలక్ట్రిసిటీ బోర్డుకు 4.3 కోట్ల రూపాయలు నష్టం, యింతకు ముందు కూడా యిదే యూనిట్ ఎలక్ట్రిసిటీ బోర్డుకు 2.3 కోట్ల రూపాయలు బకాయి చెల్లించవలసి ఉంది. ఈ ప్రభుత్వం యీ 2.3 కోట్ల రూపాయల ఎరియర్స్ రైటాఫ్ చేయడం జరిగింది. ఈ ఆదేశం వల్ల ఎలక్ట్రిసిటీ బోర్డుకు 6 కోట్ల 43 లక్షల రూపాయలు నష్టం వస్తుందని మనవి చేస్తున్నాను. ఒక యిండస్ట్రియల్ యూనిట్‌కు 5 కోట్ల 43 లక్షల రూపాయలు నష్టం వచ్చే రీతిలో యీ రాయితీలు యే నందర్భంగా యివ్వవలసి వచ్చిందో ఎక్స్‌ప్లైన్ చేయవలసిన అవసరం ఉంది. ఈ 6 కోట్ల 43 లక్షల రూపాయల నష్టాన్ని ఎలక్ట్రిసిటీ బోర్డు భరించగలదా అన్నది తెలుసుకోవలసిన అవసరం ఉంది. చట్టరీత్యా చూస్తే ఎలక్ట్రిసిటీ బోర్డు ఒక కేటగిరికి అది యివ్వగల్గుతుంది కాని ఒక యిండివిడ్యువల్ యూనిట్‌కు యెట్లా యివ్వడం జరిగిందో నా సమాచారం ప్రకారం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. డిసెంబరులో ప్రభుత్వం యిచ్చిన ఆదేశం ప్రకారం అమలు చేయాలని యీ క్రొత్త ముఖ్యమంత్రిగారు కూడా ఎలక్ట్రిసిటీ బోర్డు పైన వత్తిడి తెస్తున్నారని తెలిసింది. నాకు అందిన సమాచారం అనత్యం అయితే నాకంటే సంతోషపడేవారు
10-40a.m మరొకరు ఉండరని మనవిచేస్తున్నాను. ఒక ఇండివిడ్యువల్ యూనిట్‌కు 6 కోట్ల 43 లక్షల రూపాయలు లాభము చేయవలసిన అగత్యము, అవసరము ఈ ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందిా దీని వెనుక ఎంత తతంగముందో, కుంభకోణముందో మంత్రి తెలువవలసిన అవసరముంది. కొత్తగా మినిష్టర్ ఫర్ పవర్ అయ్యారు. వారికి కూడా ఎంత పాత్ర వుందో నాకు తెలియదు. అందుచేత, వివరాలు తెలుపాలని, ముఖ్యమంత్రి గారు కూడా దీనిపైన సమాచారమిస్తే మేము కృతజ్ఞత తెలియజేస్తాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు: ... మిత్రులు జయపాల్‌రెడ్డి గారు చెప్పినట్లు 6 కోట్ల 43 లక్షల రూపాయలు విద్యుచ్ఛక్తి బోర్డుకు నష్టము వచ్చే విధంగా ప్రభుత్వము నిర్ణయం తీసుకోవడం, డిసెంబరు 29 వ తేదీన జరిగింది. నరే అందుకు మీరు చెప్పే జవాబు తెలుస్తూనే వుంది. ఆ రోజు ఈ ప్రభుత్వము లేదు. ఇపుడు కొత్త ప్రభుత్వము వచ్చిందని మామూలుగా చెబుతారు. మీ దృష్టికి ఒక్కటి తెస్తున్నాను. రిట్ పిటిషన్ నెం. 3572/78 లో కేసు హైకోర్టుకు వెళ్ళింది. హైకోర్టు ఆ విషయంలో ఏమి చెప్పిందంటే ప్రభుత్వానికి, ఈ విధంగా ఇండివిడ్యువల్ కేసెస్‌లో ఇచ్చేదానికి బోర్డుకు హక్కువుందాా అనే పాయింట్ మీద హైకోర్టు స్పష్టంగా :

> **Government can give guide lines or it can direct on policy matters.**

[illegible]రల్‌గా వుండాలితప్ప, ఒక వర్టిక్యులర్ ఇండివిడ్యువల్ విషయంలో ప్రభుత్వము డైరెక్షన్ యిచ్చే విషయంలో పవర్ లేదని స్పష్టంగా హైకోర్టు తీర్పు యిచ్చింది. ఆ తీర్పు వచ్చిన తరువాత మన ప్రభుత్వము వివిధంగా 6 కోట్ల, 43 లక్షల రూపాయలు రిలీఫ్ వారికి యివ్వడం, 2½ కోట్ల పాత బకాయిలను రైటాఫ్ చేయడం జరిగిందిా మేము రైతులకు కూడా బకాయిలను రైటాఫ్ చేస్తామంటే సంతోషము. మీరు ఆ మేరకు ఎలెక్ట్రిసిటీ బోర్డుకు సబ్సిడీ యిస్తే మాకు బాధలేదు. కాని మీకు ఎక్కడ పవర్ వుందిా ఎవరు మీకీ పవర్ యిచ్చారుా ఈ విషయం మీ క్యాబినెట్ సమావేశములో చర్చ జరిగిందాా లేక వ్యక్తిగతంగా ఒక మంత్రి గారో లేక ముఖ్య మంత్రి గారో నిర్ణయం తీసుకొన్నారాా

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : క్యాబినెట్ సమావేశములలోని మ్యాటర్స్‌ను మీకు తెలియజేస్తూ వుంటారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు : అవన్నీ మాకు వద్దు. ఈ డిసిషన్ విషయంలో క్యాబినెట్ అప్రూవల్ వుందాా ఇంటర్‌మేజర్ పాలసీ డిసిషన్‌కుా అదే విధంగా ఎలెక్ట్రిసిటీ బోర్డు It is governed by the Central Act, not by the directions of the Government from time to time.

ఆ విషయం తెలిసి కూడా ఎందుకు ఇలాంటి డైరెక్షన్ ఎలక్ట్రిసిటీ బోర్డుకు యిచ్చారుా ఎలెక్ట్రిసిటీ చైర్మన్ బోర్డాఫ్ డైరెక్టర్సు వారు మెంబర్సు ఎవరయితే వున్నారో, వారు ఈ విషయాన్ని అంగీకరించారాా వారు మీకు ఏ నోటు వంపారుా ఇలాంటి నిర్ణయం తీసుకొనే ముందు వారితో సంప్రతించారాా ఎ.పి. కార్పొరేషన్‌కు రిలీఫు యివ్వదలచుకుంటే, రాష్ట్రములో వుండే సిక్ యూనిట్స్‌కు అన్నిటికి ఈ రిలీఫును అవ్లయి చేస్తారాా మాకు ఐ.డి.పి.ఐ. చెప్పింది, ఎ.పి.ఐ.డి.సి. చెప్పింది అనే సమాధానము అయితే, ఇదే అందరికి వర్తింపజేసే దానికి ప్రయత్నము చేస్తారాా ఎలెక్ట్రిసిటీ బోర్డు వారు రైతులు 2-3 నెలలు డబ్బు కట్టకపోతే నానాబాధలు పెట్టి వ్యూజులు తీసుకొని పోతారు. రైతుల విషయంలో ఈ వద్దతి ఎందుకు అవలంబించకూడదుా మీకున్న వెస్టెడ్ ఇంటరెస్ట్ ఏమిటిా ఈ డిసిషన్ తీసుకోడానికి కారణమేమిా ముఖ్యమంత్రి గారు దీని విషయంలో ప్రభుత్వము యొక్క పాలసీ ఏమిటో తెలపాలి. వారు కూడా ఈ తప్పుడు నిర్ణయానికి బాగస్వాములవుతారాా లేకపోతే దీన్ని రివ్యూ చేసి, పాలసీని మార్చుకుంటారాా

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ యొక్క ఉమ్మడి ప్రాజెక్టు. 1975లో దానికి 5 ఏండ్ల పాటు, యూనిట్‌కు 11 పైనలు రాయితీపై విద్యుచ్ఛక్తి యివ్వగలనని, అయితే 5 ఏండ్ల తరువాత పునఃపరిశీలనకు హామీ కూడా యివ్వడం జరిగింది. ఈ హామీ ఆధారంగా కంపెనీ

ఇంక, ఇవాళ ప్రతి జిల్లాలోను పదివేల ఇళ్ళు కట్టాలని తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం, దీనికి నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను, కాని, మీరు ఏమి కట్టదలచుకున్నారుఃగుడిశెలు. ఎందుకీ గుడిశెలుఃా '80-81లో విశాఖపట్నం జిల్లాలో 30 వేల గుడిశెలు కట్టారు ' ఇవాళ తాటి కమ్మలు కనబడడంలేదు. మనం కట్టించేవి - కనీసం సెమివర్మనెంట్, అగ్ని ప్రమాదానికి గురికాకుండా వుండే పద్ధతిలో - మీద ఒక పెంకో, రేకో వేసి కట్టేస్తే వుపయోగం వుంటుంది. పది వేలు కాదు, ఆయిదు వేలు కట్టండి, మూడు వేలు కట్టండి - అవి పక్కా హౌసెస్‌గా వుండాలి. లేకపోతే, వాటిని కట్టి ప్రయోజనం లేదు. కాగితాలపై రాష్ట్రంలో యిన్ని లక్షల ఇళ్ళు కట్టామని రాసుకోవడానికి వుపయోగపడుతుంది తప్ప, అసలు ఎందుకు నిర్మిస్తున్నామో ఆ ప్రయోజనం మాత్రం చేకూరదని నేను మనవిజేస్తున్నాను. ఏ నదుపాయం పేదవారికి కల్పించదలచుకున్నామో అది కంటికి కూడా కనిపించదని, ఆ ప్రయోజనం ఆ పేదవారు పొందలేరని, వారు పొందగలిగే విధంగా వీటి నిర్మాణం జరగాలని నేను మనవిజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో మీరు రెండు లక్షల ఇళ్ళు కట్టడానికి ప్రయత్నం చేసే బదులు 50 వేల ఇళ్ళే కట్టండి. అభ్యంతరం లేదు. కాని, ఈ విధంగా కట్టడం వలన ఏమిటి ప్రయోజనంఃఇవాళ తాటి కమ్మ కూడా ఒక రూపాయి అమ్ముతున్నది. ఎందుకనిఃఇవాళ డి.ఆర్.డి.ఎ, ఎన్.ఎమ్.డి.ఎ. క్రింద మార్జినల్ మనీ సంవత్సరానికి 38 కోట్ల రూ.లు కేంద్ర సహాయంతో ఖర్చు పెడుతున్నాం. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వానికి ఒక విషయం మనవిజేయదలచుకున్నాను ఇవాళ గ్రామస్థాయిలో పంపిణీ విధానం ఎలావుందో ఆర్థికమంత్రిగారికి తెలుసు. మీకు తెలుసు. ఇది ఇవాళ సమాజాన్ని కలవరపరుస్తున్న ప్రధాన సమస్య

ఈ సమస్యకు పరిష్కారమార్గమేమిటి? పంపిణీ విధానం ఎవరికీ తృప్తికరంగా లేదు. నేతిబీరకాయలో ఎంత నెయ్యి వుందో, బంగారు పిచ్చుకలో ఎంత బంగారం వుందో- అదేవిధంగా యీ పంపిణీ విధానం కూడా వుంది. సక్రమంగా యిది అమలు జరగడం లేదు, ఇది వాస్తవం. ఇది గమనించాలి. ఎక్కడ వుంది లోపం? ఏవిధంగా దీనిని సవరించాలి? సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ద్వారా గ్రామాలలో హోం డెలివరీ ఏర్పాటుకు ప్రభుత్వం పూనుకోవాలి. పేదవాడికి పెద్దవాడికి అందరికి నిత్యావసర వస్తువుల అవసరం వుంది. తరతమ భేదాలు లేకుండా - బియ్యం, మంచి నూనె, కిరోసిన్, ఉల్లిపాయలు, వంట నూనె యివి సకాలంగా గ్రామాలలో పంపిణీ చేస్తే- ఈ ప్రభుత్వం పల్లెల కొరకు వుంది, ఇది సామాన్యుల కొరకు వుంది - అనే ఆత్మ విశ్వాసాన్ని కల్పించడానికి వీలవుతుందని, అందుకు ప్రయత్నించాలని నేను యీ సందర్భంలో మనవిజేస్తున్నాను.

బాగా లేదు, బాగా లేదని ప్రతిపక్షం వారు చెబుతున్నారు పరిష్కార మార్గం 1-10 p.m.
చెప్పండి. కేవలం విమర్శకోసమే మీరు లేరు, మీకు కూడా రెస్పాన్సిబిలిటి ఉంది. పల్లెలలో మీరు కూడా అంతర్భాగం. ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారు. మీ మాటకు విలువ ఇస్తాం, గౌరవిస్తాం. చేయలేదని చెప్పడం కాదు. ఏమి చేయాలో మీరు చెప్పాలి. మీరందరూ సహకరించాలి. ఈ పంపిణీ విధానంలో ప్రతిపక్ష నిధులనందరిని ఇన్‌వాల్వ్ చేయాలి. ఎసైన్మెంటు కమిటీలలో శాసనసభ్యులను పెట్టారు. ఎక్కడ భూమి ఇస్తున్నారో తెలియదు. కలెక్టరు, తహసిల్దారు తాలూకు దయా ధర్మంమీద నడుస్తున్నది. ఈ పద్ధతి పోవాలి. అధికారులు మాత్రమే ఈ పని చేస్తున్నారు. ప్రజలు ఎన్నుకునే మనుష్యులకు దీనితో సంబంధం లేదనే భావన మించిది కాదు. భూమి ఉన్నవానికే మరల పట్టా ఇస్తున్నారు. భూమి లేని వారికి చేతిలో కాగితం కనపడడంలేదు, ఎక్కడ ఇచ్చారో తెలియదు. ఎవరికి భూమి పట్టా ఇచ్చామో అతనికి కావలసిన సౌకర్యాలన్నీ ఈ వేళ కల్పించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. భూమి పట్టా ఇస్తే సేద్యం చేయడానికి ఎడ్లు కొనుక్కోడానికి సౌకర్యం కలిగిస్తున్నాం. మన రాష్ట్రంలో చిన్నకారు, సన్నకారు రైతాంగానికి ఉపయోగపడేట్లు ప్రతి సమితికి 8 లక్షల మార్జినల్ మనీ మంజూరు చేసారు. అంతేకాదు. బలహీన వర్గాల సంక్షేమానికి ప్రతి సమితికి 50 వేలు విడుదల చేసారు. పెద్దలందరూ ఈ విషయమై ఒక్క ముక్క చెప్పలేదు. వారికి తెలియదా ఇచ్చారని-తెలుసు. ప్రభుత్వం చేసిన మంచి ఒప్పుకోకపోతే—

శ్రీ సి. జంగారెడ్డి:- ఎక్కడ ఇచ్చారో చెప్పండి.

శ్రీ డి. సత్యన్నారాయణ:- ఇచ్చారు. 50 వేలు ప్రతి పంచాయతి సమితికి బలహీన వర్గాల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఇచ్చింది. ఈ రోజున బడ్జెటులో ఏ

విషయం తీసుకున్నప్పటికి ప్రజలకు సంబంధించినది కాదా అని అడుగుతున్నాను. ఇందులో ప్రయారటీలు పెట్టుకోవాలి అన్నారు ఈ సందర్భంలో ఒక విషయం స్పష్టంగా చెప్పాలి. పోలవరం ప్రాజెక్టు గురించి ఎక్కడా ఇందులో ఒక అక్షరం కనపడడంలేదు ఇది ఏ విశాఖపట్టణం కోసమో కృష్ణా జిల్లా కోసమో కాదు. ఇది జాతీయ ప్రాజెక్టు విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ కట్టినపుడు ఉక్కు ఫాక్టరీ ఉత్పాదన పడిపోకుండా ఉండాలంటె పోలవరం ప్రాజెక్టుకు కావలసిన ధనాన్ని మంజూరు చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది లేకపోతే స్టీలు ప్లాంటు వచ్చిన ప్రయోజనం శూన్యమైపోతుంది. పెద్దలు అంజయ్యగారు ఒక రాయి వేసారు. ఏ పరిస్థితులలో రాయి వేసారో నాకు అర్థం కావడంలేదు. సిడబ్లుసి వారి అప్రూవల్ లేదు, నిధులు లేవు. ఆ ప్రాంతంలోని ప్రజలలో ఆందోళన వస్తుందేమో అని వారిని సంతృప్తి పరచడానికి వేసిన రాయి అయితే దానివల్ల మంచిలేదని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఏ పార్టివారు కానివ్వండి, ఉన్న వాస్తవాన్ని ఒంగీకరించాలి. ప్రతిపక్షం వారు రెండున్నర సంవత్సరాలు అధికారంలో ఉండి 20 సంవత్సరాల్లో చేసే నాశనం చేసారు. ఏమి చేసినా మేమే చేయాలి, మంచైనా చెడు అయినా. మేము చేసే మంచి పనికి కన్నం పెట్టే పని మాత్రం చేయవద్దు. పోలవరం ప్రాజెక్టువల్ల 7 లక్షల ఎకరాల భూమికి సేద్యపు నీరు రావడమే కాకుండా పది సంవత్సరాల్లో పది లక్షల జనాభా కలిగిన విశాఖపట్టణానికి మంచి నీళ్ళతో బాటు విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీతోబాటు 1000 అనుబంధ పరిశ్రమలకు నీటి సరఫరా చేసే బహు ఖార్ద సాధక ప్రాజెక్టు. దీనిని గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద వత్తిడి తెచ్చి కేంద్రానికి నచ్చచెప్పి ఈ ప్రాజెక్టు అవసరాన్ని ప్రయోజనాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చి సాధించే ప్రయత్నం ఎంత త్వరగా చేస్తే రాష్ట్రానికి అంత మంచిది అని ఈ సందర్భంగా హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను. గిరిజన ప్రాంత సమస్యలున్నాయి. అక్కడ హాస్పటల్సు ఉన్నాయి, డాక్టర్లు లేరు, మందులు లేవు. ప్రయోజనం ఏమిటీ వెంటనే డాక్టర్లను రిక్రూట్ చేయాలి. అక్కడ డాక్టర్లను అప్పాయింటు చేయాలి. కొన్ని లక్షల విలువైన భవనాలు కట్టాం. మెషినరీ అక్కడ ఉంది. దీనికి కావలసిన సత్వరమైన నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ప్రధానంగా ఆర్థికమంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకువచ్చి నేను ముగిస్తాను. మనకు ఎంతో సంపద ఉంది. అటవీ సంపద ఉంది, మత్స్య సంపద ఉంది, ఎన్నో గనులున్నాయి. వాటిమీద ఆదాయాన్ని పెంచడానికి ప్రయత్నం చేయాలి. విశాఖపట్టణం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో పందని పంట లేదు. అక్కడ ఫారెస్టు ప్రొడ్యూస్ మీద బేస్ చేసిన పరిశ్రమలు పెట్టుకోవాలి. దాని వల్ల మనకు ఆదాయం వస్తుంది. ఈ రాష్ట్రంలో ఉన్న జనాభాను అంతటిని పోషించ

డానికి తగిన నంవద మనకు ఉంది. అట్లాగే ఫిషరీస్. వాటిని ఈ రోజు వరకు నర్వే చేయలేకపోయాం. ఫిషరీస్ ఎక్కడ లభిస్తాయో నర్వే చేయడానికి అవనరమైతే కొంత ధనాన్ని కేటాయించవలసిందిగా ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాను. దానివల్ల నష్టం లేదు. సాంకేతిక విజ్ఞానాన్ని ఉవయోగించండి. అట్లాగే మనకు ఎంతో అటవీ నంవద ఉంది. కాని ఉపయోగించుకోలేకపోతున్నాం. దానిని ఉపయోగించుకునే మార్గాలు అన్వేషించాలని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు విశాఖపట్టణం ఏజెన్సీ ప్రాంతంలో ప్రతీ రోజూ 50 వేలరూపాయిలు విలువైన కూరగాయలు వండుతున్నాయి వాటిని తీసుకువెళ్లే మనిషిలేడు. గిరిజనుడు నష్టపోతున్నాడు. కుళ్ళిపోతున్నాయి అక్కడ.విశాఖపట్టణంలో ఉండే జనాభాకు తాజా కూరగాయలు దొరకడంలేదు. రెండువాన్స్ పెట్టి కలెక్ట్ చేసి తీసుకువచ్చి విశాఖపట్టణంలో ఇస్తే అక్కడ సామాన్య గిరిజనునికి వండిన పంటకు తగిన ప్రతిఫలం వస్తుంది. ఇక్కడ విశాఖపట్టణంలో నరైన నరుకు దొరుకుతుంది ఇది కేవలం ఒక ఉదాహరణ. ఈ రకంగా అక్కడ పనుపు దొరుకుతుంది. కరక్కాయలు దొరుకుతాయి. విదేశ మారక ద్రవ్యం లభించే వస్తువులు ఇవన్నీ. దీనిని గురించి ఆలోచించాలి. ఏమైనప్పటికి ఈ రాష్ట్ర పురోగతికి పురోగమనానికి ఈ బడ్జెటును కేవలం ఒక నాందిగా బేస్‌గా చేనుకుని దేనికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలి, ఏది ముందు ఏది వెనుక అనేది ఆలోచన చేయాలని అటువంటి భావన ఆర్థికమంత్రిగారికి ఉన్నందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. లేకపోతే ఐనవారికి ఆకులు, కాని వారికి కంచాలు అయ్యే వ్రమాదం ఉంది. దేనికి ప్రాధాన్యత ఇవ్వాలనేది చూడాలి. బలహీన వర్గాల నముద్ధరణ అనేది ముందుగా తీసుకోవాలి. కొన్ని ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ రోజున మొదలు పెడితే పది నంవత్సరాలకు కాని అవి పూర్తికావు. ఉక్కు ఫ్యాక్టరీ పూర్తి కావడానికి పది నంవత్సరాలు పడితే ఆ రోజున ఉత్పాదన పడిపోతే దానికి బాధ్యులు ఎవరు? ముందు తరాల వారు మనలను నిందిస్తారు. యువకులలో ఉండే నిరుత్సాహాన్ని నిస్పృహను తొలగించాలి. దీనిని ఆధారంగా తీసుకుని ఈ దేశంలో ఒక నంక్షోభాన్ని విప్లవాన్ని నృష్టించాలనే ప్రయత్నం అడుగడుగునా ఆలోచన చేస్తున్న వ్రతిపక్షాల తాలూకు ఎత్తుగడలను ఆలోచించి యువకులలో ఉండే నిరాశ, నిస్పృహలను తొలగించడానికి ఉద్యోగ వనతులకు నంబంధించి ఒక బ్లూ ప్రింటు తయారు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని ఈ నందర్భంగా కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటూన్నాను.

Statement by the Minister for civil Supplies

re : New distribution Policy relating to essential commodities in rural areas.

మిన్టర్ డిప్యూటీ స్పీకర్ :- సివిల్ సప్లయిస్ మంత్రి గారు స్టేటుమెంటు చేస్తారు.

శ్రీ జి. వెంకట స్వామి :- అధ్యక్షా, షాన్సిలులో రేపటినుంచి డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో తీసుకువచ్చే మార్పు గురించి స్టేటుమెంటు ఇవ్వడం జరిగింది. అదే ఇక్కడ కూడ చెబుతున్నాను. ఇప్పుడు ఉండే డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో రెండుకు మూడు సంవత్సరాలుగా జరుగుతున్నది ఏమిటంటే ఎఫ్.సి.ఐ. గొడవున్న నుంచి నరుకు తీసుకొని 60-70 మైళ్ల దూరం తీసుకుని పోయి ఫెయిర్ ప్రైస్ షాప్ వాళ్లకు డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతున్నది. ఈ విధానం సక్రమంగా లేదనే విషయం కనిపెట్టి ఎసెన్షియల్ కమోడిటిస్ కార్పరేషను స్థాపించడం జరిగింది. దీనిద్వారా తాలూకా లెవెలులోనికి తీసుకువెడితే అక్కడ నుంచి షాపు వాడు తీసుకువెళ్లాలనే వద్దతి పెట్టాం ఇది కూడా సక్రమంగా జరగడం లేదనే భావంతో క్రొత్తగా ముఖ్య మంత్రి వచ్చిన తరువాత ఇందులో కూడా మార్పు తెచ్చాం. గ్రామాలలో వంచే చక్కెర, నూనె, బియ్యం, కిరసనాయిలు వంటివి అన్ని కుటుంబాలకు ముట్టాలనే ఉద్దేశంతో మన ప్రధాన మంత్రి గారు ప్రకటించిన 20-సూత్రాల కార్యక్రమం క్రింద అందులో 17వ అంశంగా ఉన్న కన్స్యూమర్స్‌కు డిస్ట్రిబ్యూషన్ సిస్టం సక్రమంగా చేయాలనే వద్దతి ప్రకారంగా ఈ మార్పులు తీసుకురావడం జరిగింది. మూడు ప్రాంతాలలోని కలెక్టర్లు, జాయంటు కలెక్టర్లతో మాట్లాడి— తెలంగాణా ఏరియాలోను ఆంధ్ర ప్రాంతంలో విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి లలో కలెక్టర్ల, జాయంటు కలెక్టర్ల సమావేశం పిలిచి ఒక కార్యక్రమం చాక్ అవుట్ చేయడం జరిగింది.

1-20 p.m ఈ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌కొరకు ప్రతి నెల 25 కోట్లు ఆవసరము వడుతుంది. ఆ బారమును మనబడ్జెటు మీద వేయకుండా గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో మాట్లాడి, 9 కోట్లు రిజర్వ్ బ్యాంక్‌నుంచి తీసుకొని మిగతా డబ్బు అక్కడున్న కోఆపరేటివ్ బ్యాంక్స్‌నుంచి గాని, కమర్షియల్ బ్యాంక్స్‌నుంచి గాని తీసుకొని చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. ఉగాది వండుగనుంచి ప్రతి గ్రామానికి కిరోసిన్, రైస్, షుగర్ వెళ్లే ఐందోబస్తు చేయడం జరిగింది. మనకు గవర్నమెంటు ఆఫ్ ఇండియా 36,000 టన్నుల రైస్ రిలీజ్ చేస్తుంది. పీట్ 6,000 టన్నులు, షుగర్ 20,820 టన్నులు, పామొలిన్ 2,950 టన్నులు రిలీజ్ చేస్తున్నది. పోయినసారి 10,000 టన్నుల పామొలిన్ ఆయిల్ వస్తే ఈసారి తగ్గించారు. కిరోసిన్ 34,096 కిలోలీటర్స్ యిస్తున్నారు. ఇదిగాక పీట్ ప్రొడక్ట్స్, మైదా, రవ్వ వున్నాయి. గ్రామాలలో వుండే అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయడానికి కలెక్టరు అధ్యక్షతనగల కమిటీలకు అధికారము యిచ్చాము. ప్రతి కుటుంబానికి 2 లీటర్ల కిరోసిన్, 5, 6 కిలోల బియ్యము, షుగర్ యివ్వాలని ప్రయత్నము. 1977

జనాభా లెక్కల ప్రకారము మనకు షుగర్ 20,862 టన్నులు యిస్తున్నది. మనకు 27 వేల టన్నుల షుగర్ అవసరము వుంది. ఇంకొక 3,500 టన్నులు ఎక్కువ చేస్తామని గవర్నమెంటు ఆఫ్ ఇండియా చెప్పినది. ఎక్కువ చేయగానే జిల్లాలలో వున్న కమిటీలు చెప్పిన ప్రకారము డిస్ట్రిబ్యూట్ చేస్తాము. ఈ రకముగా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ చాల అవసరము. ప్రతి కుటుంబానికి ఎసెన్షియల్ కమొడిటీస్ అందించాలనే ఈ రకమైన డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టాము. అది రేపు ప్రారంభమవుతున్నది. ప్రభుత్వము ఏమి చేసినా నభ్యుల సహకారము కూడ అవసరము. ఇప్పుడున్న కమిటీలు సక్రమముగా నడవడములేదు. కొత్త సిస్టమ్‌ని అమలు చేసినపుడు పటిష్టముగా పనిచేయాలని ప్రతిపక్షనాయకులతోను, ముఖ్యమంత్రి గారి తోను మాట్లాడి కొత్త కమిటీలను వేసే ఒక విధానమును నిర్ణయించాము. గ్రామస్థులకు ముడుతున్నదా లేదా అనే అనుమానమును తీసివేయడానికి కొత్త సిస్టమ్‌ని పెడుతున్నాము. ఈ పరిస్థితులలో గౌరవసభ్యులంతా సహకరిస్తే కొత్త సిస్టమ్‌ని జయప్రదముగా చేయవచ్చునని మనవిచేస్తున్నాను

శ్రీ బి. నారాయణస్వామి :- అధ్యక్షా, అధునాతనమైన డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ద్వారా గ్రామాలలో ప్రతి కుటుంబానికి కిరోసిన్, రైస్, షుగర్ అందిస్తున్నామని చెబుతున్నారు. చాల సంతోషము. పట్టణాలలో ఎ. బి. సి ఆని వర్గీకరణ చేసి 5,3,2 కిలోల షుగర్ యిస్తే పల్లెలలోవున్న వారికి 1,100 గ్రాములు యివ్వడము చాల అన్యాయము. పల్లెలలో కూడ ఈ వర్గీకరణ ప్రకారము మార్పు చేస్తారా? పామొలిన్ ఆయిల్ పల్లెలలో 200 గ్రాముల చొప్పున యిస్తున్నారు. పట్టణాలలో యిస్తున్నట్లుగా పల్లెలకు కూడ పామొలిన్‌ఆయిల్ డిస్ట్రిబ్యూషన్‌ని ఎక్స్‌టెండ్ చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :- అంజయ్యగారి ప్రభుత్వము వెళ్లిపోయింది. వెంకట్రామ్‌గారి ప్రభుత్వము వచ్చింది.

It is old wine in the old bottle with new cork.

నూతన పొలసీలో గణనీయమైన మార్పు ఏమిటి?

శ్రీ ఎం. ఆదెయ్య :- సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు ఈ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ని నూతనముగా ప్రవేశపెట్టారు అంటే ఇంతవరకు చేసినది ఫెయిల్ అయినట్లు అంగీకరించినందుకు సంతోషము. అనలు మన రాష్ట్రములో ఎన్ని గ్రామాలు వున్నాయి? అక్కడ జనాభాకు ఎసెన్షియల్ కమొడిటీస్ సరిపోతున్నాయా లేదా? సరిపోకపోతే ఏమి చర్యలు తీసుకొంటున్నారు? అందరికి సరిపోయేలాగ ఎందుకు సప్లయి చేయలేకపోతున్నాము అనేది చెప్పాలి.

శ్రీ కె. వెంకట్రామయ్య :- నూతనముగా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ని ప్రవేశ పెట్టినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. 2 లీటర్ల కిరోసిన్ యిస్తున్నా మన్నారు. సంతోషము. పామొలిన్ అయిల్ 450 గ్రాములు కార్డుకు అన్నారు. 10,20 మంది వుండే కుటుంబానికి 450 గ్రాములు చాలదు. కిలో పామొలిన్ యివ్వాలి. దీనిని ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణమూర్తి :- కేంద్రము మనకు 81 జనాభానుబట్టి మ్యగర్ అలాట్ చేస్తున్నది. ఆదాయమునుబట్టి ఎ, బి, సి అని వర్గీకరణ చేశారు. ఇది చాల అశాస్త్రీయము అయిన పంపకము. కేంద్రము 1981 జనాభానుబట్టి కేటాయింపు వున్నపుడు ఇక్కడ ఆదాయమునుబట్టి వర్గీకరణ చేసి పంపకము చేయడము దానికి విరుద్ధముగావుంది. అందువల్ల తల ఒక్కంటికి 420 గ్రాముల చొప్పున యిచ్చే వద్దతిని ప్రవేశ పెడతారా?

శ్రీ కోన ప్రభాకరరావు :- అధ్యక్షా, ఇదిచాల ముఖ్యమైన అంశము. బి. ఎ. సి. లో చర్చించి ఈ అంశముపైన ఒక అరగంట చర్చ పెట్టుకొంటే మంచిది అనుకొంటాను. నేను ఇంతకుముందు బి.ఎ.సి. మీటింగుకు వెళ్లవలసివచ్చి నా సహచరుడిని యిక్కడ కూర్చొబెట్టి వెళ్లాను. సాయంకాలము 4 గంటలకు డ్రింకింగ్ వాటర్ సమస్యపైన చర్చలకు పిలిచాను. వేనవి వస్తున్నది. మంచినీరు లేదని అందోళన ఎక్కువగావుంది ఆ సందర్భములో చర్చలకు పిలిచాను. కాబట్టి సాయంకాలపు మీటింగ్‌కునేను రాలేదని అనకుండా నాకు పెర్మిషన్ యివ్వాలని కోరుతున్నాను. తరువాత 5 గంటలకు కాబినెట్ మీటింగు వుంది.

శ్రీ పైడి శ్రీరామమూర్తి :- కాబినెట్ మీటింగువుంటే ఇక్కడ 4 గంట లకు సమావేశము ఎందుకు పెట్టడము?

1.30 p.m. SRI KONA PRABHAKARA RAO: All these will be passed on to me. In addition to that I will ask my friend to take notes.

శ్రీ కె. గోవిందరావు :- ఆర్థిక మంత్రిగారు లేకపోతే వారి క్యాబినెట్ కాలీగ్స్‌లో ఎవరైనా వుండాలి తప్ప ఫ్రెండ్ వుండటం మంచిది కాదు-

It is not a good practice.

MR. DEPUTY SPEAKER : Why don't you have your Cabinet meeting at 6 O' Clock? At 3 O' Clock we are sitting to examine the matter on cement scandal. So we will sit from 4 to 6 P.M.

SRI KONA PRABHAKARA RAO: I will pass on this suggestion to the Chief Minister.

MR DEPUTY SPEAKER : You must impress on him like that.

SRI KONA PRABHAKARA RAO : Or I will ask one of my Cabinet colleagues to sit here

MOTION re : Continuance of the existing three Financial Committees till the end of June 1952.

MR. DEPUTY SPEAKER : The Leader of the House will now move a motion.

SRI A. MADAN MOHAN: To-day is the last day for the scrutiny of nominations for Committees on Public Accounts, Estimates and Public Undertakings. The information that we have is that the existing Committees have not been able to complete their work. So, I request the Chair to continue them till June, 1982 and in the next session we will constitute them.

MR. DEPUTY SPEAKER : This is a motion moved by the Leader of the House.

(Pause)

MR. DEPUTY SPEAKER . The question is .
That the existing Committees on Public Accounts, Estimates and Public Undertakings be continued till June, 1982 or till they are constituted in the next session.

The motion was adopted.

శ్రీ పి. శ్రీరామమూర్తి :- అధ్యక్షా, రైల్వే కన్సల్టేటివ్ కమిటీకి నన్ను నామినేట్ చేశారు. వానికి నిన్న నామినేషన్స్ కాల్‌ఫర్ చేశారు వీటితో పాటు వానిని కూడా కంటిన్యూ చేయించండి.

MR DEPUTY SPEAKER: Anyway, till a new person is nominated, you continue.

ANNOUNCEMENT

ML DEPUTY SPEAKER : I have to announce to the House that I have received a letter from Sri G. V. Rattaiah, M L.A. stating that he has resigned from the Congress (I) Party and that he wants to sit in the House as an Independent member.

Now the House stands adjourned to meet at 4 P.M. to-day. 1-35 p.m.

The House then adjourned.

(The House re-assembled at 4.00 P.M. with Mr. Deputy Speaker in the Chair)

Budjet for 1982-83 (Vote on Account) (contd.)

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ: అధ్యక్షా, నేను ఈ ఓట్ ఆన్ అక్కౌంటు బడ్జెటును సమర్థిస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. పబ్లిక్ డిస్ట్రిబ్యూషను సిస్టం గురించి మనకందరికి తెలుసు. ఈ వేళ మనదేశాన్ని, మన రాష్ట్రాన్ని, ప్రజలను - ముఖ్యంగా స్త్రీలను ఎదుర్కొంటున్న సమస్య ఆకాశాన్ని అంటుతున్న ధరలు. వాటిని అదుపులోకి తేవాలని అంటే ప్రజలు పంపిణీ విధానాన్ని చేబట్టడంద్వారా సాధ్యమవుతుందనేది సువిదితమే. అయితే ముఖ్యంగా స్త్రీలు ఇంటిలోకి కావలసిన వస్తువును కొంటూ ఉంటారు. అవి దొరకకపోవడమనేది పెద్ద సమస్యగా తయారైంది. దానిని దృష్టిలో ఉంచుకొని శ్రీ అంజయ్యగారి ప్రభుత్వంలో అయిన ఆహ్వానంపైన స్త్రీలుముందుకు వచ్చి అనేకమహిళాసూపర్ బజార్లు స్థాపించారు. అప్పటి ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తూ ఒక విషయం చెప్పారు 5 వేల నుంచి 10 వేల రూపాయలవరకు ఒక్కొక్క కంజ్యూమర్స్ స్టోరుకు తాము ఇచ్చుటకు ఒక నిర్ణయం చేసామని చెప్పారు. అయితే గత నవంబరు 19వ తేదీన శ్రీమతి ఇందిరా గాంధిగారి జన్మదినోత్సవం సందర్భంగా - మహిళా దినోత్సవం సందర్భంగా ఎంతో కృషి చేస్తే లక్ష రూపాయలు ఒక జి ఒ ద్వారా ప్రభుత్వం కాబడను చేయడం జరిగింది. 5 వేల రూపాయల చొప్పున ఇస్తే 20 కంజ్యూమర్స్ స్టోర్సుకు మాత్రం ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. అయితే బడ్జెటు పుస్తకంలో వారు 161 మహిళా కంజ్యూమర్స్ స్టోర్సును ప్రారంభించినట్లు చెప్పారు కొత్తగా 100 మహిళా సూపర్ బజార్లు స్థాపించడం జరిగింది. దీనికి డబ్బు ఎంత ఇస్తున్నారు? మన ఆర్థికమంత్రి శ్రీ కోన ప్రభాకరరావుగారికి ఈ కంజ్యూమర్స్ కో-ఆపరేటివ్ మూవ్‌మెంటుమీద విజ్ఞాన ముంది. కనుక తప్పకుండా బడ్జెటును తగువిధంగా కేటాయించగలరని ఆశిస్తున్నాను. స్త్రీలు కంజ్యూమర్స్ మూవ్‌మెంటును చేబట్టడంద్వారా అనేక లాభాలు ఉన్నాయి. స్వీడన్‌లాంటి ఇతర దేశాల చరిత్ర చూస్తే తెలుస్తుంది. స్త్రీలు ఎక్కడైతే ముందుకు వచ్చి ఈ ఉద్యమాన్ని చేబట్టారో అక్కడ చాలా జయప్రదంగా జరిగిన విషయం మనకందరికి తెలుసు. అందుచేత దీనికి ప్రత్యేకమైన కేటాయింపు జరగాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

4-10 p.m

ఇకపోతే ఇప్పుడు కన్సూమర్ ఫెడరేషన్ లాటి సంస్థలకు పూర్వం ఏ నిధులు ఉన్నాయో అంతవరకేగాని పెరుగుతున్నటువంటి ఈ ఉద్యమ విస్తరణ దృష్టిలో పెట్టుకుని నిధులు కేటాయించబడలేదు. అంటే మనం ఈ సూపర్ బజార్లను పెంచుతూ పోతే వాటికి సప్లయి చేయవలసిన వస్తువులను సప్లయి చేయవలసిన బాధ్యత ఈ ఫెడరేషను పైన ఉన్నప్పుడు మరి ఈ ఎపెక్సు ఇన్‌స్టిట్యూషన్సు పైన ప్రభుత్వము వారు అండగా ఉంటారా? వీళ్ళకే ఉన్న మద్దతును రాష్ట్రములో ప్రభుత్వము పూర్తి మద్దతును ఇస్తున్నది అటువంటి సంస్థలకు. అదే విధంగా

ఇక్కడ మన ప్రభుత్వము మద్దతుగా నిలిచి గవర్నమెంటు గ్యారంటీగాని ఎక్కువ షేర్ కేపిటల్ ద్వారా ఈ ఇన్‌స్టిట్యూషన్సులో భాగస్వాములు అయినట్లయితే గాని ఈ ఇబ్బందిని తెలుసుకుని ఈ ఉద్యమ విస్తరణానికి తోడ్పడగలవని చెప్పి నేను భావిస్తున్నాను. ఇక ముఖ్యమైన విషయానికి వచ్చినట్లయితే ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వెంకటాద్రిరెడ్డి గారికి నేను నజెస్టు చేశాను. ఒక మహిళా విశ్వ విద్యాలయం ఇప్పుడు నాగార్జున విశ్వవిద్యాలయము కృష్ణదేవరాయ విశ్వవిద్యా లయము ఇంకా అనేక విశ్వవిద్యాలయాలు వస్తున్న చోట మన రాష్ట్రంలో-దేశం మొత్తంమీద ఇప్పటికి నాకు గుర్తున్నంతవరకు రెండే మహిళా విశ్వవిద్యాలయాలు ఉన్నవి. ఒకటి పూనాలో ఇంకొకటి బహుశ: గుజరాత్‌లోనో రాజస్థాన్‌లోనో ఉన్నది వనస్థలి యూనివర్సిటీ అని. మన రాష్ట్రంలో కూడా ఒక మహిళా విశ్వవిద్యా లయాన్ని స్థాపించుకోవాలి. స్థాపించుకోడానికి కావలసినటువంటి హంగులు అన్ని ఉన్నవి. ఈ వేళ యూనివర్సిటీ గ్రాంట్సు కమీషనుకి చైర్మన్‌గా ఒక మహిళ ఉన్నారు. వీటి అన్నిటిని మనం ఉపయోగించుకుని ఒక మహిళా విశ్వవిద్యాలయాన్ని ఆదర్శప్రాయముగా నెలకొల్పినట్లయితే బాగుంటుందని చెప్పినా ఉద్దేశాన్ని కూడా చెబుతున్నాను. ఇంతకుముందే కమిట్ అయినది ఇంప్లిమెంటు చేయమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇకపోతే మహిళలకు సంబంధించినంతవరకు కేటా యింపు చాలా తక్కువ. ఇప్పుడు పేద మహిళలకు ఏదో అప్పులు కూడా ఇచ్చేటువంటి ఒక వుమెన్సు వైనాన్సు కార్పొరేషన్ అని ఉంది. దాని నిధులు చాల తక్కువ. అనేక మంది స్త్రీలకు సహాయపడవలసినప్పుడు అటువంటి సంస్థలో కొద్ది లక్షలు మాత్రమే ఉన్నట్లయితే వారు ఎంతమందికి అప్పులు ఇవ్వగలరు? కాబట్టి ప్రభుత్వం ఒక్క స్త్రీల కార్యక్రమాలకు ఎక్కువ నిధులు కేటాయించాలి. దేశంలో ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజి స్త్రీలకు ప్రత్యేకమైన - అంతర్జాతీయ మహిళా సంవత్సర సందర్భంగా గాని మరి ఇంకా ఈ స్త్రీలకు ప్రత్యేకమైనటువంటి ఎక్స్‌చేంజీలు కూడా స్త్రీలు మొత్తం జనా భాలో సగభాగము కాబట్టి ప్రత్యేకమైనటువంటివి ఏర్పాటు చేయాలి. చేసినట్లయితే ఈ చదువుకున్నటువంటి, ఉద్యోగాలు లేని అనేకమంది స్త్రీలకు, ఉపాధి కల్పించే టటువంటి అవకాశం ఏర్పడుతుంది. మనం రోజూ చూస్తూనే ఉన్నాము. స్త్రీలు ఒక్కొక్కసారి డిస్టార్టెడ్‌గా మరి వారంతా ఎన్ని కష్టాల పాలు అవుతున్నారో దానిని భరించలేక ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అన్నప్పుడు ఈ దేశంలో పురుషునితోబాటు తన శక్తి సామర్థ్యాలతో తన తెలివితేటలతో సమానంగా బ్రతుకగలదు అనే ఒక విశ్వాసం, ఆత్మ విశ్వాసం నెలకొల్పే పద్ధతిలో ప్రభుత్వం ఏమి చేస్తుంది? వాళ్లకు మేము మీ వెనక అండగా ఉంటాము. మీరందరు కూడా ఎదుర్కొనేటటువంటి కష్ట పరిస్థితులను ఆటువంటి దుస్థితులను ఎదుర్కోవలసి వచ్చి నప్పుడు వారి అండగా ప్రభుత్వము ఏ విధంగా నిలుస్తుంది? ఎందుకంటే స్త్రీలు తమను తాము రక్షించుకోలేరు అని కాదు. మనం ప్రొద్దున లేచి మూడు ఉంటాము

అనమర్థులుగా అనహాయరాలుగా ఉన్న స్త్రీలను ఏ విధంగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారో హింసలకు గురి చేస్తూ ఉన్నారో రోజు ఇటువైపునుంచి అటువైపునుంచి వింటూనే ఉన్నాము. ఇంతకుముందు ఎసెంబ్లీలో ఒకసారి వారికి శిక్షణ ప్రత్యేకమైన సెల్ఫ్ డిఫెన్సుకు కొంత శిక్షణలు ఇవ్వడానికి కూడా కొన్ని ఏర్పాట్లు చేస్తామని ప్రభుత్వం చెప్పారు. దానికి కూడా నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను వరకట్నాల విషయానికి వచ్చినట్లయితే ఎందుకు ఇంతమంది చనిపోతున్నారు అంటే ఆర్థికంగా వారి సమాన స్థాయిలో డబ్బు లేకపోయినందుకు. మొన్ననే ఒక నజేషన్ వచ్చింది ఆపోజిషను నుంచి. స్త్రీలకు సమానమైనటువంటి హక్కులు ఇచ్చినట్లయితే ఈ ఇబ్బందులు ఉండవు అని. ఇది స్టేటు గవర్నమెంటు పరిధిలో లేదు, ఇది కేంద్రం చేయాలి అన్నప్పుడు నిజమే కేంద్రం చేయవలసిందే. ఏ రాష్ట్ర ఎసెంబ్లీ అయినా కూడా ఖచ్చితంగా ఒక తీర్మానం చేసి పంపవచ్చు. ఆస్తి హక్కులో స్త్రీలకు సమానమైన హక్కు ఇవ్వాలి అని చెప్పి ఈ రాష్ట్ర ఎసెంబ్లీనుంచి ఒక తీర్మానాన్ని చేసి పంపించవలసిందిగా కోరుతున్నాను. ఉద్యోగాలలో కొన్ని అవకాశాలు వారికి ప్రయారిటీ బేసిస్‌మీద కూడా వారికి ఉద్యోగావకాశాలు కల్పించవలసిందిగా కూడా నేను కోరుతున్నాను. ఇకపోతే మిగతా విషయాలు కొన్ని ఉన్నవి. మనం ఇక్కడ మాట్లాడవచ్చా మాట్లాడకూడదా అనే మాటలు వెంకయ్యనాయుడుగారు మాట్లాడుతూ వెలిబుచ్చారు. అయితే ఒక పద్ధతి ఉన్నది. ఒక కన్‌వెన్షన్ ఉన్నది. బడ్జెట్‌లోగాని గవర్నరు స్పీచ్‌మీదగాని ఎనిథింగ్ అండర్ ది సన్ అంటే మనం జనరలుగా అన్ని సమస్యలమీద ఒకదానినుంచి ఒకటి విడదీయలేనిదిగా ఉన్న సమస్యలమీద మాట్లాడవచ్చు అని చెప్పేది ఒక పద్ధతి. ప్రజాస్వామ్యాన్ని ఉద్దేశించి మనం మాట్లాడే ప్రతీది ప్రజలకు అందుతుంది అయితే కొందరి అభిప్రాయంలో ఏదో కొంత రాజకీయ మార్పులు వచ్చినప్పుడు వాటిని మనం రెవ్యూ చేయాలి అనే అభిప్రాయం ఉండవచ్చు. కాని నా దృష్టిలో ప్రజలకు మనం తెలియజెప్పవలసిన అవసరం ఉన్నది. మొదటినుంచి మన దేశం యొక్క ఐక్యత కొరకు నిలబడిన ప్రజలు, మొదటినుంచి త్యాగాలు చేసిన ప్రజలు మన ఆంధ్రదేశపు ప్రజలు. అలాంటప్పుడు మనం ఒక విచ్ఛిన్నకరమైన విభిన్నమైన అంటే ఏకత్వం ఈ దేశం ఒకటి ఈ ప్రజలు అంతా ఒకటి అనే భావము ఉండడం అనేది ఒక మహోన్నతమైనది. మనం ఎప్పుడైనా ప్రక్కదారిని పడినట్లయితే చివరకు మనకు తెలియకుండానే మనం ఒక ట్రాప్‌లో పడిపోతున్నామా అనే విషయాన్ని ప్రజలముందు ఉంచవలసిన బాధ్యత కూడా మన మీద ఉన్నది. అందుచేతనే వర్గాలు ఏదైనా కలసి చేసుకునేటప్పుడు వాళ్ళు ఒక విషయం ఆలోచించాలి. దేశంయొక్క ఐక్యత కాపాడాలి. ఐక్యత ఉన్ననాడే మనం బలంగా నిలబడగలము. వర్గాస్వామ్యం మనగలదు. ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించగలం. పార్లమెంటరీ తత్వం అనేది బహుశా ఈ దోరణులకు తోడ్పడదు. చివరకు అటో ఇటో ప్రత్యేకమైన ఈ దేశాన్ని విభిన్నం

చేసేటటువంటి భిన్న ధోరణులను ఎవరూ కంటిన్యూట్ చేయకూడదు. అట్లా ఉన్న నాడే ఆర్థికమైనటువంటి ఏ ప్రణాళిక అయినా జయప్రదం కాగలదు. అని చెప్పి భాషిస్తూ ఈ కొద్ది నిమిషాల సమయం మీరు నాకు ఇచ్చినందుకు నా కృతజ్ఞతలు తెలియజేస్తూ శలవు తీసుకుంటాను.

శ్రీ ఎస్. చంద్రమౌళి (చీరాల) :- ఈ బడ్జెట్ వోట్ ఆన్ ఎక్కౌంటు అయినప్పటికి ఇది ఉపయోగకరముగా లేదు అని చెప్పడానికి ముందుకు వస్తున్నాను. దీనిలో ఏవిధమైన ఉత్సాహము లేదు. నిస్తేజమైన బడ్జెట్‌గా ఉంది. ప్రాక్టికల్ బడ్జెట్ కాదు. ఇది చూస్తూ ఉంటే మన దేశంలో మనం ముందుకు పోతున్నామా వెనుకకు పోతున్నామా అనేటటువంటి ఆలోచన వస్తూ ఉంది. ఇప్పటి వరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి కాలానికి అనుగుణ్యముగా ఉన్న బడ్జెట్ ఏమీ కాదు. ముఖ్యంగా మహాత్మాగాంధిగాని కాంగ్రెస్ పెద్దలు గాని చివరకు దేశ స్వాతంత్ర్యం కొరకు ఎందుకు పోట్లాడారు? గ్రామ స్వరాజ్యాన్ని సంపాదించాలి, గ్రామాలలో ప్రజా స్వామ్యాన్ని నెలకొల్పాలని పేద ప్రజల బ్రతుకులు బాగు చేయాలి అనేటటువంటి మహోన్నతమైనటువంటి ఉద్దేశాలతో ఎన్ని కష్టనష్టాలకు ఓర్చి స్వరాజ్యాన్ని సంపాదించారు. ఈనాడు గ్రామాలు ఎట్లా ఉన్నాయి? గ్రామాలకు పోతే రోడ్డులు లేవు కొన్ని చోట్ల త్రాగడానికి నీళ్ళు లేవు. 34 సంవత్సరాలయి స్వతంత్రం సంపాదించినా త్రాగడానికి నీరు లేకపోవడం నిజంగా దురదృష్టమని చెప్పుకోవలసి వస్తున్నది. ఆడవారికి మరుగుదొడ్లులేవు. వారిని ఎంతో అవమానానికి గురిచేస్తూ వారికి కావలసిన మరుగుదొడ్లు ఏర్పరచక పోవడం చాల విచారకరమైన విషయంగా నేను భావిస్తూ ఉన్నాను.

అట్లాగే ఇంటికి 'ఒక దీవం ఆని ఎలక్ట్రిసిటి యిస్తామని చెప్పి ఎలక్ట్రిసిటి 4-20 p.m.
బుడ్లు యిచ్చినారు. కాని బీదవారు ఎలక్ట్రిసిటి బిల్లు కట్టలేకపోవడం వల్ల కనెక్షన్ పోయి, చివరకు కిరసనాయిలు లేకుండా పోయి వీధులన్నీ చీకటిగా ఉండడం, వారి యిళ్లలో వెలుగు లేకుండా ఉండడం జరుగుతోంది. అంతేకాకుండా మరి యిళ్లయిస్తామని అన్నారు ఎటువంటి యిళ్లు యిచ్చినారో ఇందాక ద్రోణంరాజు సత్యనారాయణ గారి ఉపన్యాసం చూస్తే వారు ప్రభుత్వ పక్షంలో ఉండి మాట్లాడుతున్నారా? లేక ప్రతిపక్షంలో ఉండి మాట్లాడుతున్నారా ఆని నాకు అనుమానం వచ్చింది. ఆటువంటి విషయాలలో చూస్తే గ్రామాభివృద్ధికి 38 కోట్ల రూపాయలు కేటాయించినారు. ఈనాడు ఉన్న గ్రామ పరిస్థితిని చూస్తే రోడ్లు వేయడానికి, నీటి వసతికి మిగిలిన వాటికి లెక్కవేసుకుంటే యీ 38 కోట్ల రూపాయలు సరిపోతుందా అనిపిస్తున్నది. ఇప్పుడు అనేక రకాలుగా 610 కోట్ల రూపాయలు బడ్జెటు లే అవుట్‌లో విద్యకు వీడున్నర కోట్ల రూపాయలు కేటాయించినారంటే మనము నాగరికత వైపుకు

పోతున్నామా అనేది అనుమానంగా ఉంది. ఎందుచేతనంటే మన యొక్క లక్ష్యం 100 కి 100 మందిని విద్యావంతులు కావాలని అనుకున్నప్పుడు యీ ఏడున్నర కోట్ల రూపాయలతో యే బిల్డింగ్స్ వస్తాయి, యే టీచర్లను యేర్పాటు చేయగల్గు తాము? ఆ స్కూల్స్‌లో పాఠ్య గ్రంథాలు కాని, చాక్‌పీస్‌లు కాని, దీనికి సంబంధించిన అనుబంధాలు కాని యేర్పాటు చేసుకోవడానికి సరిపోతుందా? అంతే కాదు వైద్య నదుపాయానికి 12 కోట్ల రూపాయలు అన్నారు. 610 కోట్లలో 12 కోట్ల రూపాయలు అంటె 50 వంతు అంటె 2 వర్సంటు. ఇది చాలా అవమానకరమైన విషయం. మన పొరుగు రాష్ట్రాలలో 12 వర్సంటు, కేరళలో 13 వర్సంటు వారు వైద్యానికి ఉపయోగిస్తూ ఉంటే మనము 12 కోట్ల రూపాయలు ఉపయోగిస్తున్నామంటే ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్‌కు, తతిమ్మా వాటి అన్నిటికీ పోగా తలనరి మనిషికి సంవత్సరానికి 50 పైసలు ట్రీట్‌మెంట్ పార్ట్‌కు ఉపయోగించడం లేదంటే యిది చాలా అవమానకరమైన విషయం. ప్రజలు యెంతో కష్టపడి సంపాదించిన ప్రభుత్వానికి పన్నుల రూపేణా యెంతో డబ్బు చెల్లిస్తున్నారు. ముఖ్యంగా కష్టపడి పని చేసిన తరువాత వారు నొప్పులు మరచిపోవడానికి సారాయి త్రాగుతున్నారు. ఆ సారాయి ద్వారా యీ ప్రభుత్వానికి రూ. 180 కోట్ల రూపాయలు ఆదాయం వస్తోంది. ఈ రూ. 180 కోట్ల రూపాయలు పేద ప్రజానీకం నుంచి వసూలు చేస్తున్నారు. కాగ్గ యీ పేద ప్రజానీకానికి వైద్య నదుపాయం నిమిత్తం సంవత్సరానికి 50 పైసలు కూడా ఖర్చు పెట్టలేని ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమా లేక ఆటవిక ప్రభుత్వమా అని ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇంకా చాలా చెప్పవలసిన విషయాలు ఉన్నాయి పెద్దలు యేమంటారంటే విమర్శలు కాదు వనర్లు యెట్లా పెంచాలన్నది చెప్పండి అంటారు. దానికి చాలా మార్గాలు ఉన్నాయి. ముఖ్యంగా అర్బన్ లేండ్స్ చాలా ఖాళీగా ఉన్న స్థలాలు ఉన్నాయి. వాటి అన్నిటి మీద పన్నులు యెక్కువగా వేసి డబ్బులు రాబట్టుకోవచ్చును. అట్లాగే ప్రభుత్వంలో దుబారా యెక్కువగా అవుతోంది. రూ. 75 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి హెలీకాప్టర్ కొన్నారు. అంజయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హెలీకాప్టర్ యెక్కినారు. ఇప్పుడు దిగిపోయారు. భవనం వెంకట్రాం గారు యిప్పుడు హెలీకాప్టర్ ఎక్కారు దిగి పోవడానికి అవకాశం ఉంది. ఈ విధంగా దీనికి యెన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారన్నది ఆలోచించాలి. ఒక్కొక్క డిపార్టుమెంటులో ఎస్. టి. డి. కాల్స్ వల్ల చాలా నష్టం వస్తోంది. ఒక డిపార్టుమెంటులోనే నెలకు రూ. 30,000 లు ఎస్. టి. డి. కాల్స్‌కు ఖర్చు అంటే మన ప్రభుత్వం యీ విధమైన దుబారా ఖర్చు యెందుకు చేస్తోందో ఆలోచించండి. నాకు ఒక సమాచారం అందింది. అదేమిటంటే మనకు అదనపు ఐ. జి. పి. థామస్‌గారు వారియొక్క ఆస్తి చిరాస్తులు చూస్తేచాలా ఆశ్చర్యకరంగా ఉంది. వారేవిధంగా ప్రభుత్వం డబ్బు దుర్వినియోగం చేశారంటే ఢిల్లీ ఆశోకా హోటల్‌కు సర్కారు వద్దుపై యెన్నో లైటనింగ్ కాల్స్ చేశారు.

అట్లాగే కేరళలో చుట్టాలు ఉంటే అక్కడకు యెన్నో లైటినింగ్ కాల్స్, ఎస్ టి. డి. కాల్స్, యితర దేశాలు అమెరికాలో ఉండే కేబిల్స్ యీ విధంగా ఉపయోగించి కొన్ని లక్షల రూపాయలు ప్రభుత్వం మీద భారం మోయించారు. అట్లాగే కర్నూలు ఫోన్ నం. 542, యింకా న్యూఢిల్లీ ఫోన్ నంబర్లు 370101, 376085, అట్లాగే బెంగుళూరుకు కూడా యెన్నో ఫోన్ కాల్స్ చేశారు. ఈ విధంగా ఫోన్‌కాల్స్‌కు డబ్బు ప్రభుత్వం తరపున ఖర్చు పెడుతూ యివన్నీ అఫీషియల్ కెపాసిటీతో కాకుండా స్వంత పనులకు ఉపయోగించుకుంటున్నారు. అంతేకాకుండా వారు కాచిగూడా రైల్వేస్టేషన్ సమీపాన ఒక పెద్ద లాడ్జింగ్ నడిపించారు. దానిలో ఒక ఆసామికి అద్దెకు యిచ్చినారు. ఆ ఆసామి దానిని యింప్రూవ్ చేసి దాని నుంచి తొలగనని చెప్పడం వల్ల వారికి పీరికి తగాదా వచ్చి అది వవిత్రన్‌గారి దృష్టికి పోవడం దాని మీద పెద్ద గందరగోళం జరుగుతోంది ఇదంతా ప్రభుత్వానికి కూడా తెలుసు. ఆటువంటి అవినీతి మార్గాలను రూపుమాపి ప్రభుత్వంలో యిటువంటి ముఠారా ఖర్చులను తగ్గించడానికి ముందుకు రావాలని కోరుతున్నాను; అట్లాగే సినిమా హాల్స్ ఉన్నాయి. 20 వేలు ప్రజలు ఉన్న వాటికి ఫ్లెట్ రేట్ సేల్స్‌టాక్స్ అని అన్నారు. కాని యీ నాడు సినిమా హాల్స్ యెక్కడ చూసినా సినిమాహాల్స్ ఓవర్‌లోడ్ చేయడం, తప్పుడు లెక్కలు చూపించడం కూడా ఉంది. ఆటువంటప్పుడు ఒక లక్ష జనాభా ఉన్నటువంటి వారి నుంచికూడా ఫ్లేట్‌రేట్ ప్రకారం సేల్స్‌టేక్స్ వసూలు చేయకూడదా?

అట్లాగే టూరిజం ఉంది. మన టూరిస్ట్ సెంటర్స్ యెన్నో డెవలప్ చేయడానికి అవకాశం ఉంది. ప్రకాశం జిల్లాలో మోటువల్లి ఉంది. అట్లాగే ఆదిలాబాద్ జిల్లాలో కుంటాల్ వాటర్‌ఫాల్స్ ఉన్నాయి. వీటికి కొన్ని రూపాయలు మాత్రమే ఖర్చు పెడతే అవి అంతర్జాతీయంగా ఖ్యాతి వహించి టూరిస్ట్ సెంటర్స్‌గా డెవలప్ కావడానికి అవకాశం ఉంది. ఆ విధంగా చేయాలి అట్లాగే యీ సారాకాంట్రాక్టర్లు, పెద్ద పెద్ద భవనాలు నిర్మాణానికి కాని, పెద్ద పెద్ద ప్రాజక్టు నిర్మాణానికి కాని యీ ఎలక్ట్రిసిటీ టారిఫ్ కన్సెషన్ యెవరికయితే పెంచుతున్నారో యివన్నీ చూస్తే కాంగ్రెసు-ఐ ప్రభుత్వం, కాంగ్రెసు-ఐ మెంబర్ల యొక్క అనుయాయులు, బంధువులు ఉన్నారు. అంతేకాకుండా యీ హవుసింగ్ కార్పొరేషన్ విషయంలో నిన్నగాక మొన్న డిస్‌కస్ చేసినప్పుడు ఇళ్లు న్యాయంగా యెంతమంది ఎలాట్ చేసినారనేది చూపినాము ఈ ఇళ్లు పొరుగు రాష్ట్రంవారు అయిన కె. వి. స్వామిగారికి 5 గృహాలు ఉన్నాయి. మొన్ననే ఒక గృహం 5 లక్షల రూపాయలకు అమ్మివేశారు ఇంకా 4 గృహాలు ఒక్కొక్కటి 4,5 లక్షలు రూపాయలు ఖరీదు చేసేవి ఉన్నాయి. ఈ విధంగా ఆయనకు ఉంటే యెవరూ లేనట్లుగా యెక్కడనో పొరుగు రాష్ట్రంలో ఉన్నటువంటి కె. వి. స్వామిగారికి హవుసింగ్ కార్పొరేషన్ వారు ఇళ్లు కేటా

యించడం అంటే యెంత దుర్వినియోగం అనేది ఆలోచించాలి. హవుస్ సైట్స్ గురించి చెప్పాలంటే పట్టాలు యిచ్చినాము, యెంతో ఖర్చు పెట్టినాము అంటున్నారు. ప్రకాశం జిల్లాలో హవుస్ సైట్స్ ఎస్. నం. 11/3, 11/4 యింకా ఉన్నాయి. వారందరూ ఎరుకలాస్, యూనాదీస్, వడ్డాస్ యితరులు బి. సి వారు 400 కుటుంబాలు 30 సంవత్సరముల నుంచి నివశిస్తున్నారు. వారు పట్టాలు అడిగితే వారికి యింతవరకు అతీగతి లేదు. పేదలకు సహాయం చేయాలంటే అటుపంటి కార్యక్రమం చేస్తే వారికి న్యాయం చేకూర్చిన వారము అవుతాము. ఈ నాడు బి. సి కి చేసే అడ్వర్ టైజ్‌మెంట్ యెంత అన్యాయమో చూడండి. బి. సి యొక్క సంక్షేమానికి 70 కోట్ల రూపాయలు ఉపయోగిస్తున్నారు. కాని అది యెంతవరకు చేసినాము? పాపులేషన్ బేసిస్ మీద తీసుకుంటే వారికి 50 వర్సంటు రిజర్వేషన్ అమలుపరచాలి. కాని యీనాడు 25 వర్సంటు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అంటూ ఆ విధంగా యీనాడు కొన్ని డిపార్టుమెంట్స్‌లో వచ్చించుకొనకుండా ఉండడం అంటే చాలా అన్యాయం. ముఖ్యంగా బి. పి. ఎం నంబరు 692 ఆగస్టు 28న ఎలక్ట్రిసిటీ బోర్డు వారు ఎలక్ట్రికల్ యింజనీర్స్‌ను సెలక్ట్ చేసుకున్నప్పుడు దానిలో ఒక బి. సి కూడా లేరు. ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తోంది. అట్లాగే యిటీవల రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తూ ఇంజనీరింగ్ కాలేజీలో సీట్స్ యిచ్చినారు. కాని రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం గవర్నమెంటు ఆర్డర్స్ ధిక్కరించి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు వారికి సీట్స్ యివ్వకపోవడం కోర్టుకు పోవడం జరిగింది. దానిలో ఉన్నది యేమిటంటే యీ 25 వర్సంటు కూడా చూసుకోవాలి.

ఓపెన్ కాంపిటీషన్స్‌లో వచ్చిన వారిని కూడా దానిలో జమకడతామంటే అన్యాయం. ఆ రూలు ప్రకారం ఓపెన్ కాంపిటీషన్‌లో వచ్చిన వారిని మినహాయించి 25 వర్సంటు రిజర్వేషన్ ఉన్నవారికి యివ్వవలసిన అవసరం ఉంది. దానిని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు పాటించక పోవడం చాలా అన్యాయం. అంతేకాదు యీ నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్, జూనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాని గవర్నమెంటు ప్లీడర్ కాని అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడర్ కాని యిటువంటి పోస్టులలో బి. సి. కి కాని యితర పీకర్ సెక్షన్‌కు కాని రిజర్వేషన్ యే మాత్రం లేదు. అవి యెవరి దయాదాక్షిణ్యాల మీదనో, వారి యొక్క సిఫార్స్‌ను బట్టియో యివ్వడం జరుగుతోంది. అట్లాగే హాస్టల్స్‌కు 25.5 కోట్ల రూపాయలు కేటాయించినామన్నారు. నిన్న హాస్టల్స్ గురించి చెబుతూ దాదాపు 50 హాస్టల్స్ మాత్రమే చెప్పారు. కాని యిందులో 19 వేలమంది అర్హులైన వారికి సీట్స్ లేకుండా ఉన్నారు. ఈ హాస్టల్స్‌లో భోజనం అలవెన్స్ క్రింద ఎస్. సి వారికి ఒక విధంగాను, బి. సి. వారికి యింకొక విధంగాను సమానంగా లేకుండా ఉండడం అంటే వారు యెక్కువ తింటారు. వీరు

తక్కువ తింటారనియా? ఇది ప్రభుత్వం కేవలం అన్యాయం చేస్తోంది. ఈ విధంగా అన్యాయం చేయడం ప్రభుత్వం యీ క్లాసెస్‌ను వేరు చేయాలన్నట్లుగా కనపడుతోంది.

ఎస్.సి.లకు, బి.సి.లకు భేదముండాలని ప్రభుత్వమే భావిస్తున్నట్లుగా కనబడు 4-30 p.m.
తున్నది. డాక్టర్లకు ప్రస్తుతము ఇక్కడిస్తున్న స్కేళ్ళు మరీ తక్కువగా వుండడం వల్ల ఇతర దేశాలకు వెళ్ళుతున్నారు. ఈనాడు 4 వేల డాక్టర్లు నిరుద్యోగులుగా వున్నారు. ఎక్కడికైనా పల్లెటూర్లకు కూడా వెళ్ళుతామంటే ప్రభుత్వము ఖాతరు చేయడంలేదు. పల్లెటూర్లలో అన్ని సౌకర్యాలు కలుగజేస్తే ఈనాడు పల్లెటూర్లకు వెళ్ళేదానికి 4 వేల మంది డాక్టర్లు సిద్ధంగా వున్నారు. ప్రభుత్వ విధానము సరిగ్గా లేదు. దీనికి కేటాయించిన 18 కోట్లు డబ్బు సరిపోదు. 1974లో కొంతమంది డాక్టర్లను సెలెక్ట్ చేశారు. పి.ఎస్.సి. పరిధిలో లేకుండా. డాక్టర్లు చెన్నారెడ్డిగారు వున్నపుడు వాళ్ళు స్థిరీకరించి వారిని తీసివేయకుండా చూస్తామని హామీ యిచ్చారు. వాళ్ళను రెగులరైజ్ చేయలేదు. ఇపుడు మరల వారిని పి.ఎస్.సి కి అప్పియర్ కమ్మని అంటున్నారు. వాళ్ళు ఇంతవరకు గడించిన సర్వీసుకు దీనివల్ల వృధా అయి చాలా అన్యాయము జరుగుచున్నది

రూరల్ గ్రామీణ ప్రాంతాలలో డయగ్నిస్టిక్ క్లినిక్స్ వుండడం చాలా అవసరము. మెడికల్ ట్రీట్‌మెంట్‌లో త్రీటైర్ సిస్టం అవలంబించాలి. రూరల్ గ్రామీణ ప్రాంతాలలో డయగ్నాస్టిక్ క్లినిక్స్ ఏర్పాటు చేయాలి. జిల్లా వారిగా మేజర్ ఆపరేషన్స్ ఇక్కడకు తీసుకుని రావలెను. మెడికల్ కాలేజీలలో సూపర్ స్పెశాలిటీస్‌కు సంబంధించిన ఆపరేషన్స్ తీసుకొని రావలెను. ఈ సిస్టం వల్ల ప్రజలకు వైద్య సౌకర్యము సక్రమంగా చక్కగా నెరవేరుతుంది. లేకపోతే పెద్దపెద్ద ఆసుపత్రులలో 'హెరిణియా, హైడ్రాసిల్' వగైరా చిన్న చిన్న ఆపరేషన్స్ సాగుతుండడం వల్ల సోఫిస్టికేటెడ్ ఎక్విప్‌మెంట్ నిరుపయోగముగా వుండడం హాస్యాస్పదంగా వుంటున్నది.

కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాము వైద్యవిధానములో నూతనంగా ఎన్నో కొత్త పద్ధతులు వస్తున్నాయి. ముఖ్యంగా డాక్టర్లకు వైద్యము డబ్బు సహాయముచేసి, సంవత్సరానికి ఒకసారి క్లాసెస్ కండక్ట్‌చేసి, కొత్త కొత్త పద్ధతులను నేర్పవలసిన అవసరముంది. ఆరోగ్యంగా వున్నపుడే దేశముయొక్క ప్రొడక్షన్ పెరుగుతుంది. ప్రొడక్టివిటీ పెరుగుతుంది ఇది ఫండమెంటల్ సూత్రము. అందువల్ల ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ కావాలంటే తప్పనిసరిగా కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాము కావలెను.

స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీము పెట్టారు. ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాలలో సబ్సిడీ యిచ్చారు. చీరాల తాలూకా వెనుకబడిన ప్రాంతమయినప్పటికి యివ్వలేదు ప్రక్కన వున్న బాపట్ల ముందుకు వస్తున్న తాలూకా అది దాన్ని వెనుకబడిన ప్రాంతంగా చేశారు. దానిలో రాజకీయాలు ఏమయినా వున్నాయేమో మాకు అనుమానంగా వుంది. ఒక మంత్రిగారు ఆ ప్రాంతానికి చెందినవారు అయినందువల్ల, దానిని బ్యాక్‌వర్డ్ ఏరియా క్రింద వరిగ ణించడం జరిగింది అనే అనుమానంగా వుంది. బ్యాక్‌వర్డ్ ఏరియాగా వరిగ ణించడంలో బ్యాడ్ ఉద్దేశము ఏమీ లేదు. ప్రకాశం జిల్లాలో చీరాల తాలూకా బ్యాక్ వర్డ్ ఏరియాగా చేయాలని మనవి చేస్తున్నాను.

హాండ్లూమ్ వీవర్స్ నాలుగు తెగలు గలవారున్నారు. ప్రభుత్వము కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాకూడా వీవర్స్‌గా వున్నవారికి వీవిధమైన వుపయోగము లేకపోగా, ఇంకనూ వారు నివశించే గృహాలు చిన్నచిన్న పిజియన్ హోల్స్‌వలె వున్నాయి. ఇండ్లులేని వారు ఎక్కువమంది వారే వున్నారు.

బెల్దారు వాండ్లున్నారు. వాండ్లకు సిమెంటు కొరత ఎక్కువగా వుంది. సిమెంటు ఇస్తే వారి వృత్తివారు చేసుకునే దానికి వీలుంటుంది. వాళ్ల ఆసోసియేషన్ కూడా వున్నప్పటికి సిమెంటు వాళ్ళకు యివ్వడంలేదు. అందుచే వాళ్లకు సిమెంటు కొరత తీసివేసి వాళ్ళ వృత్తిని కొనసాగించేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

ఫిషర్‌మెన్ మా ప్రాంతములో ఎక్కువగా వున్నారు. వాళ్ళకు సరియైన ఋణసహాయం లభించడం లేదు. అనేక యిబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వము వారి వృత్తికి చేయూతనొసగవలెనని మనవి చేస్తున్నాను.

టాడీ టాపర్స్‌కు సహకార సంఘాలు పెట్టాలని చెబుతున్నాము. ఎలెక్ట్రిసిటీ జనరేషన్ 2290 మెగావాట్స్ కలిగివుంది. విద్యుత్ ట్రాన్స్‌మిషన్‌లో ఎంతో వృధా అవుతున్నది. ఎంతో దొంగగా టాప్‌చేసి, దుర్వినియోగము జరుగుచున్నది. విద్యుచ్ఛక్తి పంపకములో పాల్స్‌లేవని, మెటీరియల్ లేవని అంటారు. (బెల్)

ఆంధ్రకేసరినగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి అనునది 20 మందితో రిజిష్టరు అయింది. బహుపాశం అన్నచోట 900 ఎకరాల భూమి వుంది. అది ఆర్థిక శాఖ మంత్రి గారి వూరి ప్రక్కనేవుంది. ఎన్నోసారులు రెప్రజెంటేషన్స్ యిచ్చాము. ఆ ప్రక్కనుండి బాపట్ల వెస్ట్ చానెల్ పోతున్నది. అక్కడ సరియైన లెవెల్ లేనందు వల్ల. అక్కడున్న హరిజనులకు నీరులేక చాలా బాధపడుతున్నారు. మెట్టపల్లి వంపింగ్ స్కీము 1971లో మొదలుపెట్టారు. ఎంతో డబ్బు ఖర్చు చేశారుగాని, చిన్న బెక్

కల్ పాయింట్ వల్ల అనగా అడవినుండి పోపడంవల్ల నరియైన నీరు వనతి లేదు. అడవి అధికారులతో సంప్రదించినట్లయితే, ఎక్కువ ఖర్చు లేకుండా 3 సంవత్సరాలలో నీరు పారే అవకాశము వుంది. వేటపాలెం, చీరాల ప్రాంతాలలో కొన్నివేల ఎకరాలు ఇసుక వరై వుంది. పేద ప్రజాసీకానికి ఆ స్థలము యిచ్చినట్లయితే వాళ్ళు తలదాచుకొనేదానికి వీలుంటుంది. లేకపోతే లాంగ్‌టరమ్ బేసిస్‌మీద వారికి లీజుకు యిచ్చినట్లయితే యూకలిప్టస్, నర్సీ చెట్లు వగైరా వేసుకొనేటందుకు బీద ప్రజలకు అనుకూలంగా వుంటుంది వారి జీవన పరిస్థితులు మెరుగుపడతాయి.

శ్రీ బి. మచ్చీంద్రరావు (సికింద్రాబాద్ కంటోన్‌మెంట్, ఎస్.సి.) :- అధ్యక్షా ఆర్థికశాఖమంత్రిగారు ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ ఎకౌంట్ 1982-83 బడ్జెట్‌ను నేను బలపరుస్తూ, కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ప్రతిపక్ష నభ్యులు ఎందుకు తొందరగా తీసుకొన్నారు, ఏ విధంగా ఈ ఓట్ ఆన్ ఎకౌంటును తీసుకొన్నారని అన్నారు. ఇంతకు ముందు 1978లో కూడా కొత్తగా ఎన్నికలు జరిగిన తరువాత అపుడు ఓట్ ఆన్ ఎకౌంటు తీసుకొని తొందరగా ప్రవేశపెట్టి, ఆ పద్దుల ప్రకారంగానే డబ్బును కేటాయించడం జరిగింది. ముఖ్యమంత్రిగారిపై కొందరు కొన్ని ఆరోపణలు చేశారు. లోకాయుక్త, ఉప లోకాయుక్త బిల్లును తీసుకొని రాలేదని కొందరన్నారు. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులకు తెలుసు. వారు ప్రభుత్వముపై ఎన్నో ఆరోపణలు చేయవచ్చు. ఏవైనా కేటాయించిన పద్దులపై బేదాలుంటే న్యాయముగా ముఖ్యమంత్రిగారిని కలిసికొని పరిశీలించుకోవచ్చు. కాని ఆ విధంగా చెయలేదు ఈనాడు హరిజనుల, గిరిజనుల సంఖ్య 33 పర్సెంటుంది. ఎస్.సి.; ఎస్.టి. కాన్‌ఫరెన్స్ గాంధీ భవనములో జరిగినపుడు ముఖ్యమంత్రిగారు యింకా అధికంగా హరిజనులను తీసుకొంటామని అన్నారు. భవనం వెంకట్రామ రెడ్డిగారు హరిజనులకు ముఖ్యంగా ప్రాతినిధ్యం యివ్వాలని - ఆ సంగతి ఇపుడు చెబితే అధిక సంఖ్య ఎందుకు తీసుకొంటున్నారని అంటారు. అలాకాకుండా వారు అన్న ప్రకారం 10 పర్సెంటు లేదా 11 పర్సెంటు ప్రకారం మాకు న్యాయంగా నరైన పద్ధతిలో ప్రాధాన్యత యివ్వాలని కోరుతున్నాను.

ఇక సిటిలోని లా ఆండ్ ఆర్డరు ప్రోబ్లమ్ వేరే సిటీలలో పోలిచి చూస్తే 4-40 p.m.
అనగా రాజస్తాన్, జయపూర్, ఢిల్లీ, మద్రాసు, బెంగాల్ రాష్ట్రాల సిటీలతో పోల్చి చూసుకుంటే యిక్కడ లా ఆండ్ ఆర్డర్ ప్రోబ్లమ్ చాలా మెరుగుగా ఉంది. దానిని ప్రతిపక్ష నాయకులు గమనించవలసి ఉంటుంది. ఇకపోతే ఫామిన్ ఏరియాలకు డ్రింకింగు వాటర్ కొరకు (త్రాగేనీరు, మంచినీరు) కరువు ప్రాంతంలో 18.20 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ డ్రింకింగు వాటర్ విషయంలో న్యాయంగా పనులు జరగటంలేదని తెలియజేస్తున్నాను. ఎక్కడ చూసినా అనావృష్టి ఉంది. ఈ ఎస్సెంటి

మంచినీటి సదుపాయాలు కలుగజేయడంలోనూ యీ స్కీములను తయారుచేసి అమలువరిస్తే అవి ప్రజలకు లాభకరంగా ఉంటాయి. దీనికొరకు ఆర్థికమంత్రిగారు సక్రమమైన పథకాలు వేయాలని, ఇవన్నీ అమలు జరపడానికి హరిజనులకు మంత్రి వర్గంలో స్థానం ఇంకా ఎక్కువగా యివ్వాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. తరువాత కంటోన్‌మెంటు ప్రాంతాలలో యీనాడు చూస్తే యిప్పటివరకూ హరిజనులు చాలా మంది ఉన్నారు. వారికి ఇళ్ళ వసతులు లేవు ఆ కంటోన్‌మెంటు ఏరియాలో దాదాపు 10 వేల వరకూ గుడిసెవాసులు ఉన్నారు వారి విషయంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడివారికి 20 సూత్రాల ఎకనామిక్ ప్రోగ్రాము ప్రకారంగా యిళ్లస్థలాలు కేటాయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ విషయం కేంద్ర ప్రభుత్వ డిఫెన్సు మినిష్టరుగారితో మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాదు జిల్లా కలెక్టరుగారే యీ మురికివాడలకు యిళ్ల స్థలాలు కేటాయిస్తారు. కాని యిది కంటోన్‌మెంటు ఏరియా కాబట్టి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించవలసిందిగా కోరుతున్నాను. దీనికొరకు స్పెషల్ గ్రాంటుకూడా మన ప్రభుత్వం కల్పించవలసిందిగా కోరుతున్నాను. తరువాత పురపాలక సంఘాలకు, గ్రామ పంచాయతీలను కలిపిన తరువాత అవి స్పెషల్ మునిసిపాలిటీలుగా ఏర్పరచినపుడు వాటికి సక్రమమైన పద్ధతిలో ఆదాయము లేదు. ముఖ్యంగా మల్కాజిగిరి ప్రాంతంలో ఎన్నో యిబ్బందులు ఉన్నాయి. అందువల్ల కొన్ని మునిసిపాలిటీలకు స్పెషల్ గ్రాంటులు యిచ్చి అయినా బాగుపరచాలి. తరువాత యీనాడు హరిజనులకు గిరిజనులకు వారి పిల్లలకు స్పెషల్‌గా స్కాలర్‌షిప్‌లు, దుస్తులు, పుస్తకాలు యిస్తున్నారు. కాని అవి సరైన టైములో ఆ విద్యార్థులకు అందడంలేదు. కాబట్టి వాటిని ఎకడమిక్ యియర్ ఎండ్ అయ్యే లోపల సరైన కాలంలో విద్యార్థులకు అందించాలని మంత్రిగారిని కోరుతున్నాను. బీద ప్రజలకు ఇందిరాగాంధి 20 సూత్రాల పథకానికి అనుగుణమైన చర్యలు యీ ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో అధికారులు కాని, యింకా ఎవరైనా కాని తప్పుచేస్తే వారిని సక్రమంగా పనిచేయకపోతే శిక్షించాలి. ఈ ఇందిరాగాంధీ ప్రభుత్వముపైకి రావడానికి కారణం యీ హరిజనుల ఓట్ల మూలంగానే అన్న విషయం దృష్టిలో ఉంచుకొని హరిజనులమీద అత్యాచారాలు జరిగితే వాటిని వెంటనే ఖండించాలని కోరుతున్నాను. ఈ విషయంలో చిన్న తప్పు చేసిన వారిని కూడా శిక్షించాలని కోరుతున్నాను. ఇపుడు యీ హరిజనులను వేరే కులాలలోనికి మారుస్తున్నారు. వారు ఎట్లా యీ పని చేయగలుగుతున్నారంటే హరిజనులకు ప్రత్యేకమైన సౌకర్యాలు కలుగజేస్తున్నారు. అందువల్ల మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు యీ హరిజనులకు ప్రత్యేకమైన సౌకర్యాలు యింకా కలుగజేయాలని కోరుతున్నాను. హరిజనుల మీద అత్యాచారాలు, ఇతరుల విషయంలో కూడా మానభంగాలు జరుగుతున్నందువల్ల

లోనే యీ సెషన్‌లోనే మహబూబ్‌నగర్ నల్లగొండ జిల్లాలలో యీ డ్రింకింగు వాటర్ పరిస్థితి ఏ విధంగా ఉన్నది మనము చర్చించుకొన్నాము. అందువల్ల ఆ డ్రింకింగు వాటర్‌కు ఎలాటు చేసిన బడ్జెటు మొత్తాన్ని యింకా పెంచాలని మంత్రి గారిని కోరుతున్నాను రంగారెడ్డి జిల్లాలో 240 గ్రామాలకు మంచినీటిని అందించడానికి గాను 20 లక్షల రూపాయలు కావాలని కోరడం జరిగింది. ఆ డబ్బును వెంటనే విడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా పీకర్ సెక్షన్సుకు, హరిజనులకు, హవుసింగు స్కీములు కొరకు మొత్తం రంగారెడ్డి జిల్లాలలో 61 లక్షల రూపాయలు కావాలని కోరడం జరిగింది. అదే విధంగా ఎస్ ఆర్.ఇ.పి ప్రోగ్రాము కోనము భవనాలు కట్టడానికి, రోడ్లు వేయడానికి కూడా డబ్బు కోరడం జరిగింది. దాని కోనము కూడా క్రమంగా బడ్జటులో కేటాయించాలని కోరుతున్నాను. ఈనాడు ఎస్.సి.బి.సి. హాస్టల్సు నిర్మించడం జరిగింది. కాని చాలా హాస్టళ్ళు అద్దె భవనాలలో ఉంటూ వాటి అద్దెకొరకు రాష్ట్ర ప్రభుత్వం చాలా మొత్తం కడుతున్నది. అంతేకాకుండా ఆ హాస్టల్సులో విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటున్నది. అందువల్ల హాస్టల్సును యింకా పెంచవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. దీనికొరకు ఎల్.ఐ.సి. లేదా హడ్‌కో లేక యితర ఆర్థిక సంస్థలనుంచి లోన్సు తీసుకొని యీ హాస్టల్సుకు పెర్మనెంటు బిల్డింగులు కట్టాలని కోరుతున్నాను. తరువాత సిటీలో ట్రాఫిక్ రద్దీ చాలా ఎక్కువ అయింది. ఇంతకుముందు ప్రసిడెంటు సంజీవరెడ్డిగారు హైదరాబాదు వచ్చినపుడు యీ ట్రాఫిక్ కంట్రోలు చేయడానికి హైదరాబాదులో నర్కులర్ ఎలక్ట్రిసిటీ ట్రయినును నడపాలను సూచన చేసారు. ఎందుకంటే రోడ్డు రద్దీ ఎక్కువ అయి బస్సు కన్వేయన్స్ సౌకర్యాలు లేకుండా ఉంది. అంతేకాకుండా బస్సు చార్జీలు కూడా చాలా పెరిగిపోయాయి.

అందువల్ల సిటీలో నర్కులర్ ట్రయిన్ వేసేందుకు యీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్సు పంపి దానిని సత్వరమే మంజూరు చేయించాలని కోరుతున్నాను. లేకపోతే యీ ట్రాఫిక్ రద్దీలో చాలా యాక్సిడెంట్సు జరిగి జన నష్టం, ఆస్తినష్టం జరుగుతుంది అందువల్ల యీ రోడ్లకు, ఎలక్ట్రిక్ నర్కులర్ ట్రయిన్‌కు క్రమమైన పద్ధతిలో డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. ఇక యీ 20 అంశాల కొత్త ప్రోగ్రాము ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ అంశాలను క్రమంగా అమలుపరచాలని కోరుతున్నాను ఈ 20 సూత్రాల పథకాన్ని అమలు చేయడానికిగాను ఒక కేబినెట్ హోదాగల మంత్రిని ఒకరిని ఇన్‌చార్జిగా పెట్టాలని కోరుతున్నాను. ఈ 20 అంశాల పథకాన్ని గ్రామాలలో ఎక్కడయితే ఇంప్లిమెంటు చేయడంలేదో అక్కడ ఎక్కువ శ్రద్ధ వహించేట్లు యీ రూరల్ హవుసింగ్, పీకర్ సెక్షన్సుకు ఇళ్ళు కట్టించడంలోనూ, అనావృష్టి ప్రాంతాలకు నిత్యావసర సరుకులు,

కూడా కులమార్పిడి జరుగుతున్నది ఆ దుపెల్ల యిటువంటి నేరాలు చేసిన వారిమీద కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ డి. రామచంద్రరాజు (ఉండి): అధ్యక్షా ఆర్థికశాఖామాత్యులు ఓట్ ఆన్ ఎకౌంటు 1982-1983 సంవత్సరానికి ప్రవేశపెట్టి వారియొక్క పద్దులను సభకు సమర్పించారు. వాటిని నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మొట్టమొదట యీ బడ్జెటు చదువుతూ ఉంటే యిది రైతులకు శ్రేయస్సు కొరకు రైతులను బలపరచడానికిగాను యీ ఎలాటుమెంట్సు చెసారని అలా చేసినందుకు ప్రభుత్వాన్ని ఆర్థికమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ దేశము సౌభాగ్యానికి మూల విరాట్టులైన రైతులయొక్క రైతు కూలీలయొక్క శ్రేయస్సుకొరకు యీనాడు యీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉంది. ఆహార ఉత్పత్తి, ధాన్యం ఉత్పత్తి చెస్తూ యీ రైతులు పడే శ్రమ అంతులేదు. వారు యిదివరకు 3౫ కోట్లు జనాభా ఉన్నపుడు ఆహార ఉత్పత్తి కొరకు ఇతర దేశాలమీద కూడా ఆధారపడి ఉన్నాము. కాని యిపుడు 2౬ కోట్ల జనాభా ఉన్నా కూడా ఆ పెరుగుదలతోపాటు ఆహారధాన్యాల ఉత్పత్తిని కూడా పెంచి రైతులు, రైతు కూలీలు దేశానికి ఎంతో మేలు చేకూర్చి దేశాన్ని సౌభాగ్యవంతం చేశారు. ఇపుడు ఇతర దేశాలకు కూడా మనం ఆ ఆహార ధాన్యాలను ఎగుమతి చేయగలుగుతున్నాము. ఇపుడు మన జనాభా యిక ముందు 100 కోట్లు అయినా వారికి యీ రైతులు ఆహారధాన్యాలు సమకూర్చగలరని మనవి చేస్తున్నాను. ఆటువంటి రైతులు యిపుడు గిట్టుబాటు ధరలు వారు ఉత్పత్తి చేసిన దానికి ఏమీ రావడంలేదు. తరువాత యీ భూమిశిస్తు వన్నులు చాలా తక్కువగా ఉన్నా వాటి వసూలు విషయంలో గ్రామాధికారులు యీ రైతులను చాలా యిబ్బందులు పెడుతూ రైతులను నాశనం చేస్తున్నారు. గ్రామాధికారులు యీ రైతులను చాలా హీనంగా చూస్తున్నారు. కరణాలు వన్నులు విధించేటపుడు తప్పుడు లెక్కలు వ్రాసి యీ రైతులను యిబ్బందిపెడుతున్నారు.

4.50 p.m. వసూలు చేసినప్పుడు రసీదులు యివ్వరు. రసీదులు యివ్వని కేసులు కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో-వందల గ్రామాలు నేను వెళ్లాను; నూటికి 50 మందికి రసీదులు యివ్వరు. ఇస్తాము పొమ్మంటారు. ఆ విధంగా హింసింప బడుతున్నారు. రెవెన్యూ అధికారులు వన్నులు వసూలు చేయడంలో, తినేయడంలో వందల కేసులు ఉన్నాయి. రసీదులు యివ్వకుండా పన్నులు వసూలు చేసి కాజేసినవి ఎన్నో కేసులు ఉన్నాయి. బహిరంగంగా ప్రభుత్వం వారి దగ్గరకు వచ్చిన కేసులు వందలు ఉన్నాయి. ఎమ్.ఎల్.ఏగా నేను ఎప్పుడో చెప్పాను. స్వతంత్ర సమరయోధుడిగా ప్రభుత్వానికి నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. గవర్నమెంట్‌కు కీర్తి కావాలంటే 3౬ కోట్ల రూపాయల రెవెన్యూను ఒక్క కలం పోటుతో

రద్దు పరచమని హృదయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. రెండు సంవత్సరాల క్రితమే చెప్పాను. పరిశీలనకు పంపించారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పరిశీలన చేశారు. రెవెన్యూ యంత్రాంగంలో పెద్ద విప్లవాన్ని తీసుకువచ్చి పరిపాలనా సౌలభ్యం కలిగించే ఈ సూచనను తిరిగి పరిశీలన చేయమని ప్రభుత్వం వారిని కోరుతున్నాను. ఈ 35 కోట్ల రూపాయలు మార్కెటింగ్ కమిటి ద్వారా వసూలు చేయవచ్చు. ఇప్పుడు మార్కెటింగ్ కమిటీ ద్వారా ఆంధ్రదేశంలో 15 కోట్ల రూపాయలు వస్తున్నది. 2 పర్సంట్ వసూలు చేస్తే రు. 30 కోట్లు వస్తుంది. ఇన్‌డైరెక్ట్ టాక్స్. రైతులకు కరణంగారి బాధ లేకుండా, మునసబు బాధ లేకుండా రెవెన్యూ యినస్పెక్టర్ బాధలేకుండా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారి కబంధ హస్తాలనుంచి విముక్తి కలుగజేయవలసిన బాధ్యత వున్నది. ఆంధ్రదేశమే కాదు. అఖిల భారతదేశంలో ప్రతి పౌరుడికి, ప్రజాస్వామ్యం వాది బాధ పడవలసిన విషయం. అందుచేత నేను నొక్కి నొక్కి చెపుతున్నాను. కావలసి ఉంటే గవర్నమెంట్ వారు పిలిస్తే రెవెన్యూ అధికారుల దగ్గర కూర్చుని నా సూచన చాల న్యాయసమ్మతమైనదని, ధర్మ సమ్మత మైనదని నిరూపణ చేస్తాను. ఈ విషయమై మరొకసారి మంత్రిగారిని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. గ్రామాలలో రైతులకు చాల దుర్భరమైన పరిస్థితి వున్నది. గ్రామాలలో వున్న పెద్ద రైతులు భూములు అమ్ముకొన్నారు. పట్టణాలకు వచ్చేస్తున్నారు. పట్టణాలలో సైట్స్, మేడలు దొరకకుండా పోయినాయి. వారు భూములు అమ్ముకొన్నారు. పారిశ్రామికంగా పైకి రావాలని చూస్తున్నారు. గ్రామాలలో యిది వరకు ఎకరం రెండు ఎకరాలు ఉన్న చిన్న రైతులు నూటికి 50 మంది ఉంటే యివ్వుడు 100 కి 70 మంది చిన్న రైతులు ఉన్నారు. సామాన్య జీవితంలో బాధ పడుతున్నారు. మంచి నీళ్లు లేవు. పార్టీలకు అతీతంగా అందరు ఆలోచించవలసిన విషయం ఈ జరిగేటటువంటి యంత్రాంగ లోపాలకు మనమందరం బాధ్యులమే. పట్టణాలలో రోడ్లు, మంచినీళ్లు శానిటేషన్ వగైరా యిస్తున్నారు. నూటికి 80 మంది ఉండే పల్లెటూళ్ల గురించి ఏమి చేశారు? ఏమి చేయగలిగారు? ఎందుకు చేయలేక పోయారు అంటే యంత్రాంగం యొక్కలోపమే. ఎనమదుర్రు అనే చోట నుంచి కడుపు చేత్తో పట్టుకొని నంతకు వస్తారు. పడవ మునిగిపోతే పోయిన సంవత్సరం 70 మంది చనిపోయారు. 40 కోట్ల రూపాయలు ఎనమదుళ్ళు రోడ్డు కోసం, వంతెన కోసం సంవత్సరం క్రితం గవర్నమెంట్ వారు కాబినెట్‌లో తీర్మానం చేసి శాంక్షన్ చేశారు. ఆ జి. ఓ. ఈ రోజుకు రాదు. ఆఫీసుల చుట్టూ నేను తిరిగాను. ఎక్కే గుమ్మం, దిగే గుమ్మం అయినా రావడంలేదు. ఇంతకంటె యంత్రాంగ లోపం ఏమి కావాలి. రేపో ఎల్లుండో చచ్చేవరకు విముక్తిలేదు. పూర్తిగా యంత్రాంగాన్ని క్రింది నుంచి మార్చి పారేయాలి. అప్పుడు గాని దేశానికి ముక్తిరాదు. ఏ పార్టీ వచ్చినా ప్రజాస్వామికంలో తప్పకుండా ఈ తప్పులు జరుగుతాయి. ఇప్పుడైతే

యంత్రాంగాన్ని మారుస్తారో అప్పుడు మాత్రమే మనం అనుకొన్న 20 సూత్రాల కార్యక్రమం గాని ప్రణాళిక గాని అమలు జరుగుతుంది. 30 ఏళ్ల నుంచి మనం దేశంలో నేర్చుకొన్న పాఠం యిది. ఏ రాష్ట్రం అయినా దెబ్బతీసుకుండా ఉండాలంటే ఈ యంత్రాంగాన్ని మార్చాలి. అంతవరకు విముక్తిలేదు. యంత్రాంగం యొక్కమార్పు నిముషాల మీద ప్రభుత్వం వారిని చేపట్టమని ధైర్య సాహసంతో రైతుబిడ్డగా చెపుతున్నాను. రైతు కార్యకర్తగా మాతో తిరిగిన వెంకట్రామ్ గారు యివ్వాళ ముఖ్యమంత్రి అయినారు. ఆయన నేను రైతులుగా ఒక రోజున తెనాలి గుంటూరు తిరిగినాము. ఇవ్వాళ దానిని అమలు వరచమని కోరుతున్నాను. ఈ యంత్రాంగాన్ని మార్చి మనం కేటాయించే డబ్బు ఉపయోగపడేటట్లు చేయాలి. అప్పుడే ప్రజాస్వామ్య వాదులుగా, అసెంబ్లి మెంబర్స్‌గా మంచి చెసిన వాళ్లం అవుతాము. నముద్రం ఒడ్డు వరకు 12 మైళ్లు రోడ్స్ లేవు. కొన్ని చోట్ల మంచినీళ్లు లేవు. గవర్నమెంట్ వారు డబ్బు శాంక్షన్ చేశారు. ఇక్కడ ఆబిడ్స్ రోడ్స్‌లో ఉన్న కంకరకు సిమెంట్‌కు ఏ ధర వేస్తారో అక్కడ ఆ ధర వేస్తారు. ఇక్కడ నుంచి అక్కడికి వెళ్లేటప్పటికి మూడు రెట్లు ఎస్టిమేషన్ పెరుగుతున్నది. నా తాలూకాలో రెండు నియోజకవర్గాలలో రమారమి 20, 30 లక్షల రూపాయలు శాంక్షన్ చేసినది. ఒకరేట్ లేదు. మట్టికి ఒకరేట్ వేశారు. కంకరకు ఒకరేట్ వేశారు. గిట్టుబాటు కాదు. ఆకివీడు నుంచి సిద్ధాపురం మీదుగా కొల్లేరురోడ్ అలాగే వున్నది. కాంట్రాక్టర్ రావడంలేదు అంటారు. కంట్రాక్టర్ రాకపోతే ఎస్టిమేట్ చేసినవాడివి నీవే ఆ రోడ్ వేయవలసిన బాధ్యత వున్నదని డిపార్ట్‌మెంట్ అడగాలి. ఆ విషయం ప్రభుత్వం పరిశీలన చేయాలి. ఈ ప్రభుత్వం ప్రజలకు సహకారం చేయాలనే అత్యతతో ఉన్నప్పటికీ వారు వేసే కేటాయింపులతో ఆక్కడ పని కావడం లేదు ఈ విషయం ప్రభుత్వం వారు తీవ్రమైన సమస్యగా తీసుకోవాలి ధవళేశ్వరం దగ్గర నుంచి ఏలూరు వరకు కాలవకు లాక్ లేదు. ఎక్కడా లేదు. లాక్ కట్టమని 15 ఏళ్ల నుంచి చెపుతున్నాము. అది దృష్టిలో ఉంచుకొని కట్టాలి. కొన్ని ప్రాంతాలకు సీళ్లు వెడతాయి కొన్నిటికి సీళ్లు వెళ్లవు. లేబర్‌కు యిచ్చే భూములు ఉన్నాయి. వాటికి పట్టాలు యివ్వమంటున్నాము గవర్నమెంట్‌కు సాహసోపేతమైన సలహా యిస్తున్నాను డెల్టా ఏరియాలో శ్మశానాలలో కాపురం ఉన్నారు. చెరువు గట్టున, మురుగు కాలువ ప్రక్కన, పాయిఖానా దొడ్ల ప్రక్కన కాపురం ఉన్నారు. స్థలాలు లేవు. అందుచేత ఎక్కడ ఎవరు ఉన్నారో అక్కడే వారికి పట్టాలు యివ్వాలి. గవర్నమెంట్ కావాలి అనుకొన్నప్పుడు, అభ్యంతరం ఉన్నప్పుడు మరొకచోట యిచ్చి ఆ లేబర్‌కు పట్టా యివ్వాలి. లేకపోతే మా పరువు ప్రతిష్ట నిలబడే పరిస్థితి లేదు. రెవెన్యూ మంత్రి జనార్దనరెడ్డిగారి పక్షాన కలెక్టరుగారికి ఆరు సార్లు ఆర్డర్లు వేసినా కాగితాలు అక్కడే ఉన్నాయి. నా నియోజకవర్గంలో 15 వేల మంది యిల్లు కాపురాలు ఉన్నవారు ఉన్నారు. 15 వేల మందికి పట్టాలు యివ్వడానికి గవర్న

మెంట్ సాహసంగా ముందుకు రావాలి. అదే విధంగా పేద వాడికి యిళ్లస్థలాలు. దానికి ఈ పార్టీ ఆ పార్టీ అని లేదు. దొంగలు అన్ని పార్టీలలోను ఉన్నారు. భూ సంస్కరణలు ఎగ గొట్టాలనే వారు అన్ని పార్టీలలోను ఉన్నారు. లేబర్‌కు సహకారం చేయకూడదనే వారు అన్నిపార్టీలలో ఉన్నారు. ఉన్నారా లేదా అనే విషయం పార్టీ నాయకులు ఎవరి హృదయం మీద వారు చేయి వేసుకొని వారు ఆలోచన చేయాలి ఎమ్. ఎల్. ఏ. గా చెప్పడం లేదు. నాకు చరిత్ర వున్నది. చెప్పే హక్కు వున్నది. నేను ఫ్రీడమ్ ఫైటర్‌ను దానికి ఒక సూచన చేయండి. కేంద్ర ప్రభుత్వం వాడిని పేదల సౌకర్యం కోసం తీసుకొనే భూముల మీద కోర్టుకు వెళ్లే హక్కు లేదని రాజ్యాంగంలో మార్పు చేయాలని ఈ ప్రభుత్వం ఎమెండ్‌మెంట్ పంపించి అది తొలగించమని కోరుతున్నాను. అప్పుడే మనం పేదవాడికి యివ్వగలము ఎన్ని అయినా యివ్వగలము ఎక్కడైనా యివ్వగలము భాగ్యవంతులు కోర్టుకు పోతున్నారు. కోర్టులు స్టేలు యిచ్చేస్తున్నారు. పేదవాడికి యిళ్ల స్థలాల మీద స్టేలు యిచ్చిన కేసులు వందలు ఉన్నాయి. ఆది పరిశీలన చేయమని రెవెన్యూ మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రభుత్వం వారు సహకారంతో చేసినప్పుడే 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు జరపగలము ఈ రూల్స్ రెగ్యులేషన్స్ చేతులు కాళ్లు కట్టివేసినట్లుగా ఉంది పేదవాడికి ఉపకారం జరగడం కష్టంగా వున్నది కొంతవరకు జరుగుతున్నది కాని మనం అనుకొన్న ఆశయానికి చెరలేక పోతున్నాము. ఇది వాస్తవమైన విషయం. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం రాజ్యాంగంలో ఎమెండ్‌మెంట్ పెట్టి పేదవాడికి, వల్లిక్‌కు, పనికి వచ్చే ఏ భూమి తీసుకున్నా వారు కోర్టుకు పోయేహక్కు లేకుండా చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. మా భీమవరం జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది. అక్షడ బ్రిడ్జి వున్నది. పాత బ్రిడ్జి. మూడు ఏళ్ల నుంచి ఎమ్.ఎల్.ఏగా వచ్చి నప్పటి నుంచి యుద్ధం చేస్తున్నాను. భాగు చేసుకోడానికి. పర్మిషన్ రావడం లేదు. జనం చచ్చిపోయేటట్లుగా ఒత్తిడిగా ఉన్నారు. భీమవరం పెద్ద సెంటర్. అక్షడ బస్ స్టాండ్ లేదు. ఏమి లేనిచోట్ల బస్ స్టాండ్ పెట్టారు. కారణం తెలియ లేదు. అక్షడ జనం బాధలకు లోనవుతున్నారు. దిక్కు లేకుండా పోయింది. ఇంత మంది జనం వచ్చే చోట ఆర్. టి. సి. బస్ స్టాండ్ ఏర్పాటు చేయకపోవడం అనేది సబబు కాదు. అక్షడ ఏమి సౌకర్యం లేదు. బ్రిడ్జి వేయడానికి పర్మిషన్ యివ్వరు.

డ్రైనేజి విషయం. కాల్లేరు విషయం ఉంది. బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్య 5 00 p.m
మంత్రిగా ఉండగా రైతులు ముందుకు వచ్చి పన్నులు ఇస్తాం, డ్రైనేజి బోర్డు పెట్టా లంటే ఏర్పాటు చేయడం జరిగింది. కోట్ల రూపాయల పన్నులు ఇస్తూనే ఉన్నాము. డ్రైనేజి మాత్రం మేము అనుకున్న విధంగా రాలేదు. ఎస్టిమేట్లలో తేడాలో ఏమో తెలియదు. 40 లక్షల రూపాయిలు వెనుక్కు వంపించారు. డ్రైనేజి విషయంలో తీవ్ర

మైన చర్యలు తీసుకోవాలి. మరొక మార్పు మనం పరిపాలనలో తీసుకురావలసి ఉంది రెండు సంవత్సరాల క్రితం చెప్పాను. ఎప్పుడు పడితే అప్పుడు ట్రాన్స్ ఫర్స్ అనే పద్ధతి పీలులేదు. సంవత్సరంలో ఒక వారం ట్రాన్స్‌ఫర్స్ వారంగా పెట్టండి. ఎవరైనా తప్పు చేస్తే సస్పెండ్ చేయండి, ఇంటికి పంపించండి. ఆ వారంలో తప్ప మిగతా సంవత్సరంలో ట్రాన్స్‌ఫర్స్ లేవని చెబితే మనలను వత్తిడి చేసే జనం, కార్లు తీసుకువెళ్లి పిలుచుకువచ్చే జనం తగ్గిపోతారు. రాబోయే సంవత్సరంనుంచైనా చరిత్రాత్మకమైన ఈ నిర్ణయం తీసుకుని అమలుచేయాలని కోరుతున్నాను. ఇంతకు ముందే చెప్పినట్లు రివెన్యూ శిస్తును ఏక్‌దమ్ రద్దు చేయాలని ముఖ్యమంత్రి గారిని రివెన్యూమంత్రిగారిని మరొకసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యామ్‌పేట) :- అధ్యక్షా, అందరి ఉపన్యాసాలు విన్న తరువాత నాకు క్రొత్తగా అనిపిస్తున్నది ద్రోణంరాజుగారు మాట్లాడుతూ అమ్మగారి 20 సూత్రాలను మనస్సులో పెట్టుకుని వారు మంచి చేయబోతూంటే ఎవరో అడ్డం పెడుతున్నారని. నాకు ఒక కథ గుర్తుకు వస్తున్నది నాలాంటి వాడు ఒక హోటలు పెట్టాడు, ఇక్కడ వెనుక ఉన్న మాదిరిగా మీలాంటివాడు వెళ్లి లడ్డు కావాలి అన్నాడు. దానిని తింటుంటే వాసన వేస్తున్నది—గబ్బు వానన. ఏమయ్యా, లడ్డు గబ్బు వానన వేస్తున్నది, ఈ హోటలు ప్రారంభించినప్పుడు నేను వచ్చాను, ఆ రోజు లడ్డు బాగానే ఉన్నది అన్నాడు. దానికేమన్నాడంటే- అయ్యా, ఇది ప్రారంభం చేసిన నాటి లడ్డునే, అది బాగుంటే ఇది బాగుండకపోవడం ఉండదు అన్నాడు. అది ఇది రెండూ మంచిగానే ఉండాలి అన్నాడు. పాత 20 సూత్రాలనే మరల క్రొత్తవాటిగా చెప్పి ఆమె ప్రజలను మభ్యపరచి మసిపూసి మారెడుకాయ చేసి వోట్లు రాబట్టుకోడానికి ఇదంతా క్రొత్త వశకం తప్ప ఏమీ కాదని చెబుతున్నాను దీనిని గురించి వెంకట్రాం గారు బాగా చెప్పారు. ఎంతమంది శాననసభ్యులకు 20 సూత్రాలు ఏమిటో తెలుసునుగాని తెలియవు అందుచేత 20 సూత్రాలను అందరూ వల్లించాలి అన్నారు. ఈ విధంగా వల్లించి వల్లించి ఆమెను నెత్తిమీద పెట్టుకునే ఈ స్థితికి వచ్చాము. అంజయ్యగారు ఈ రోజున క్రొత్త పార్టీ పెడుతున్నాను అన్నాడు. అమ్మ ఉండమంటే ఉంటాను, పొమ్మంటే పోతాను, దిగిపొమ్మంటే దిగిపోతాను, ట్రాన్స్‌ఫర్ చేస్తే పోతాను అన్న మనిషి ఈ రోజున దిగి నెల రోజులు తిరుగకుండా క్రొత్త పార్టీ అంటున్నాడు. ఏమైనది ఆ భక్తి విశ్వాసాలు? పదవులుంటేనే అవి. పదవి లేకపోతే భక్తి లేదు, విశ్వాసం లేదు. భోజరాజు సింహాసనం మాదిరి ఉంది అంతా. అధికారంలోకి రావడానికి ఆమె గారిని అందరూ స్తోత్రం చేస్తున్నారు ఆమెకు మనవుడు కలిగితే 200 మంది పార్లమెంటు సభ్యులు వెళ్లి సంజయగాంధీ ఉండగా భక్తి విశ్వాసాలు చూపించారు. ఈ రోజున రాజీవ్‌గాంధీ పేరుతో చేయాలని చూస్తున్నారు. మిత్రులు పరశురామనాయుడు లా అండ్ ఆర్డర్ గురించి వెంకయ్య

నాయుడు గారు ఓమర్శ చేస్తే ఆయనకు లా అంటే తెలియదు, ఎసెంబ్లీలో ఆయన లా-ఎబైడింగ్‌గా ఉండడం లేదు అన్నారు. నాకు జైల్ సింగ్ గారు చెప్పింది జ్ఞాపకం వస్తున్నది. ఆయన ప్రప్రథమంగా హోంమంత్రి అయిన తరువాత టివిలో ఇంటర్వ్యూ అయినది అప్పటికే దేశంలో లా అండ్ ఆర్డర్ లేకుండాపోతే ఎమిటి ఇది అని అడిగితే ఆయన లా నావద్ద లేదు శివశంకర్‌గారి వద్ద ఉంది అన్నారు. ఆర్డర్ కూడా నావద్ద లేదు, దేశంలో ఏ ఆర్డరు ఇచ్చినా అమ్మ ఇందిరాగాంధీ ఇవ్వాలి శాంతి ఎవరి వద్ద లేదు అన్నాడు. ఆది వరిస్థితి. లా అండ్ ఆర్డర్ అంటే శాంతిభద్రతలు. అవి లేవంటే బెంగాలులో కేరళలో హత్యలు జరుగుతున్నాయి అంటారు మా అబ్బాయి పరీక్షలో ఫెయిల్ అయినాడు ఎందుకు ఫెయిలైనావురా అంటే నేనే కాదు, మన ఇంటి ప్రక్క అయ్యవారి కొడుకు కూడా ఫెయిలైనాడు అన్నాడు. శాంతి భద్రతలు లేవు. సురేందర్ గారు కాబరే డాన్సరు ఇంటివద్దకు పోతే కిరసనాయిలు పోసి ఆమె భర కాలిస్తే చనిపోయాడు మాకూ సానుభూతి ఉంది. కాబరే డాన్సరును చెరచడానికి పోయిన సందర్భం అది. ఆమె చనిపోయిన తరువాత ఒకానొక శవయాత్రలో పది పుండి మంత్రులు పోయారు. ఈ మాసాల క్రితం సురేందర్ గారు పెండ్లి చేసుకుంటే ఎవరెవరు పోయారో అదే విధంగా మంత్రులు శవయాత్రలో వెళ్ళారు వీరి ప్రభావం పోలీసుల మీద ఎట్లా ఉంటుందో చెప్పండి. ఎక్కువ తాగిపోయినాడు, దుర్ఘటన జరిగింది, మాకు సానుభూతి ఉంది మంత్రులు వెళ్లవలసిన పని ఏమిటి? లా అండ్ ఆర్డర్ ఎట్లా ఉంటుంది? జనవరి 19 నాడు బంద్ ప్రకటిస్తే అంజయ్య గారి మనుష్యులు సంజయగాంధీ, ఇందిరాగాంధీ బొమ్మలు తీసుకుని ఉస్మానియా హాస్పటలు వద్దకు వెడితే అక్కడ వారు 22 సంవత్సరాల స్త్రీని అమాంతం కారులో ఎక్కించుకుని తీసుకువెళ్లి పోయారు. ఆదృష్ట వశాత్తు పోలీసు వారు వచ్చి వారందరిని పట్టుకుని తీసుకువెళ్లారు. వారిని పోలీసు స్టేషనులో పెడితే మనుమంతరావు గారు వెళ్లి విడిపించుకుని వచ్చారు. వారు యూత్ కాంగ్రెసు వారు కాదని ప్రకటన చేసారు. వారు జనార్దనరెడ్డి గారి మనుష్యులో, ఎవరి మనుష్యులో కాని వారి వద్ద బాడ్జిలు, బోటోలు ఉన్నాయి. నిన్న కాక మొన్న ముగ్గురు చనిపోయారు. బస్ స్టాండులోని సిపిఎం కార్యకర్తను చంపారు. ఎక్కడ చూచినా హత్యలు, హత్యలు బెంగాలులో జరుగుతున్నాయంటే కేరళలో జరుగుతున్నాయంటే అది తప్పే, ఇదీ తప్పే. షాంపేట గ్రామంలో పోలీసు వారి ఇంట్లోనే దొంగలు పడి దోచుకుపోయారు. పట్టుకున్నారు. రూపాయిలు చేతిలో పడితే చాలును మేరే మామూల్ మిల్ గయా అంటారు. వారింట్లో దొంగలు పడినప్పటికి మామూలు దొరికితే చాలును పట్టుకోరన్నమాట. ఈ సమస్యలన్నీ పరిపాలనలో ఉన్న వారి వల్ల వస్తున్నాయే కాని మరేమీ కాదు ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి అన్ననే చంపారు. మధ్యప్రదేశ్‌లో ఏమి

జరుగుతున్నదో చూడండి, ఢిల్లీలో ఏమి జరుగుతున్నదో చూడండి. ఆమె గారి కుర్చీ క్రింద ఏమి జరుగుతున్నదో తెలియదా? ఈ పరిస్థితి నుంచి కాపాడడానికి ఏమి ఆలోచిస్తున్నారు? కర్నూలులో శాంతి భద్రతలు గురించి నిజాం వలీ గారు చెప్పలేదా? జనరల్‌గా శాంతి భద్రతలు లేవని అందరూ అంగీకరిస్తూనే ఉన్నారు. వారికి సంబంధించిన దొంగతనానికే ఆరు నెలలైనా పోలీసులు రాలేదు. మిగతా వాటి సంగతి చెప్పేది ఏమిటి? దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. ప్రతి నమితికి 20 సూత్రాల కార్యక్రమం క్రింద 50 వేల రూపాయిలు ఇచ్చారని ద్రోణంరాజు గారు చెప్పారు. బాంకు వారు రుణం ఇవ్వకపోతే డిఆర్‌డిఏ కార్యక్రమం అనేది ఎక్కడ ఉంది? అంజయ్యగారు యాదగిరి కొని పూజ చేసి వరంగల్లు వచ్చారు.

5 10 p.m

రాకరాక మా ఊరు వచ్చారు కదా అని మా కలెక్టరుగారు బ్యాంకర్స్‌ని పిలిచి 20 లక్షల రూపాయలలోన్స్‌కి కాగితాలు యిప్పించారు. లోన్స్ శాంక్షన్డ్ అని. మార్జిన్ మనీ యిచ్చి బ్యాంక్స్‌నుంచి లోన్స్ ఎప్రైల్ చేసుకొంటున్నారా? ఎంత మందికి యిచ్చారు? ఇదంతా నాటకము తప్ప మరేమీ కాదు. డి ఆర్.డి.ఏ ప్రోగ్రామ్ క్రింద లోన్స్ యిస్తున్నారు. గొర్రెలకు, బర్రెలకు లోన్స్ యిస్తున్నారు. ఇది ఏమిటి అని గొర్రెలు కలవానిని అడిగితే నా గొర్రెలు ఆయన కొంటాడు ఆయన గొర్రెలు నేను కొంటాను తప్ప ఏమీ లేదు అన్నాడు. అందువల్ల ఇదంతా బలుపు కాదు, వాపు మాత్రమే అని మనవిచేస్తున్నాను. ఈ కార్యక్రమంవలన ఎంతోమంది లాభపడినారు అని చెబుతున్నారు. వెట్టిచాకిరినుంచి నిర్మూలించాము అని అంటున్నారు. బాగానే చేశారు అంజయ్యగారు కూడ విముక్తి పొందారు. వెట్టిచాకిరి నుంచి 9678 మందికి విముక్తి కలిగించి పునరావాస సౌకర్యము కల్పించాము అన్నారు. వెట్టిచాకిరీ ఎక్కడ వుంది? రైతు జీతానికి ఎవరినైనా పెట్టుకొంటే వెట్టిచాకిరి అని ఏదో కొంతవియ్యము, డబ్బు యిచ్చి విముక్తి చేస్తే అది అయిపోయిన తరువాత మరల జీతానికి వుండవలసినదే. అది వెట్టిచాకిరీ కాదు. మీరంతా చేస్తున్నది వెట్టిచాకిరీ. పార్లమెంటు వచ్చి హెలికాప్టర్‌లో తిరువతి వెడుతూ అంజయ్య గారిని రానక్కర్లేదని అవమానపరిస్తే ఒక్కరు నోరు మెదపలేదు. మీరు ఎవరైనా ప్రొటెస్ట్ చేశారా అని అడుగుతున్నాను. ఇందిరాగాంధి దర్బారులో వారంతా చేస్తున్నది వెట్టిచాకిరీ. వారంతా ఆమెకు కప్పము కడుతున్నారు. వారంతా సామంత రాజులు. సాయంత్రము అయ్యేటప్పటికల్లా ఆమెకు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కప్పమును చెల్లిస్తూ వుండాలి. అందువల్ల వారికి ఎవరికి సెల్ఫ్ రెస్పెక్ట్ లేదు. డెసిషన్ తీసుకొనే పరిస్థితిలో లేరు. పంచాయతీ ఎన్నికలు జరిగాయి. పంచాయతీ ఎన్నికలను పెట్టి అంజయ్యగారు మమ్ములను విముక్తి చేశారు. పంచాయితీ సంఘాలకు, సహకార సంస్థలకు ఎన్నికలు లేకుండా వుండే ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆ నిర్ణయానికి వ్యతిరేకముగా మన రాష్ట్రములో ఎన్నికలు నిర్వహించారు అంజయ్య

గారు. ఆమె వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్గించినందుకు అంజయ్యగారిని అభినందిస్తున్నాను. నమిత అధ్యక్షులదగ్గర పైసలు లేవు. ఎన్ఆర్ఇపి ఫండ్స్ కమ్యూనిటీ డెవలప్‌మెంటు వర్క్స్‌కి వాడాలని జనతా గవర్నమెంట్ ప్రైములో ఏర్పాటు అయి ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాము స్టార్ట్ చేయడం జరిగింది. హట్స్ కోనము, భవనాలకోనము వాడడానికి వీలులేదు. సైట్స్ అండ్ సర్వీసెస్ క్రింద సొంత బడ్జెటు ఉపయోగించటానికి బదులు బియ్యము యిచ్చి హట్ వేసుకోండి అంటున్నారు. చెన్నారెడ్డిగారి హయాములో యింటింటికి దీపము అన్నారు ఎక్కడ వెలుగుతున్నాయి? మన ఇళ్ళలోనే దీపాలు సరిగా లేవు. ఏ హరిజనవాడలకు దీపాలు యిచ్చారు? 10 వేల ఇండ్లు కట్టిస్తాము అని అంజయ్యగారు వచ్చినపుడు చెప్పారు. మొత్తము స్టేటులో 10 వేల ఇళ్ళు కట్టించారా అని అడుగుతున్నాను. సిల్వర్ జూబ్లీ సందర్భములో లోన్స్‌కి కాగితాలు పంచారు. వరంగల్లులో కోటి రూపాయలకు కాగితాలు పంచారు. 5 లక్షలకు మించి యింతవరకు యివ్వలేదు. కాగితాలు పంచడములోనే వాటి కార్యక్రమము వుంటే బలహీనవర్గాలకు వారు చేస్తున్నది ఏమిటి అని అడుగుతున్నాను. వెంకటస్వామిగారు ఒక కొత్త పథకాన్ని ప్రకటించారు. అంటే ఎన్నికలు జరుగుతాయేమో అని అన్నిస్తున్నది. గ్రామాలలో నష్టము చేస్తె బాగానే వుంటుంది. చిత్తశుద్ధితో పనిచేస్తే జరుగుతుంది. ఎస్ఎమ్‌టిఓ లోన్స్ వాయిదా వేస్తామని అఖిలపక్ష కమిటికి చెప్పారు. పినల్ ఇంట్రెస్ట్ రైట్ ఆఫ్ చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాలను బ్యాంక్స్ అమలు జరపడములేదు. కరీంనగర్‌లో అమలు జరపకపోతే జైపాతాళ భైరవి అన్నారు సహకార శాఖామాత్యులు అమరనాధరెడ్డిగారు. ప్రభుత్వము యిచ్చిన ఆదేశాలకు విలువ అదే అయితే ఈ గవర్నమెంటు ఎందుకు? రూలు 329 క్రింద నోటిసు యిచ్చాము. కరీంనగర్ సి.డి. బ్యాంక్, వరంగల్లు కమర్షియల్ బ్యాంక్ అమలు చేయకపోతే ప్రభుత్వము వదిలించుకొనడములేదు. అయినా ప్రభుత్వమును నడిపిస్తున్నారు. చనిపోయినవారిని వున్నట్లుగా రిపోర్టు యివ్వడమే ప్రభుత్వము నడపడము. 38(ఇ) క్రింద మా తండ్రికి ఒకటిన్నర ఎకరాల భూమికి 1978లో నర్టిపికెటు దొరికితే ఇంతవరకు ఖజా యివ్వలేదు, ఇదే నడిచే ప్రభుత్వము అయితే ఏమీ చేయలేము. ప్లాన్, నాన్ ప్లాన్ అని వుంది. కరువు వచ్చినపుడు కేంద్రప్రభుత్వము మనకు కొన్ని ఫండ్స్ యిస్తుంది. అంటే ప్లాన్ ఫండ్స్‌నుంచి అడ్వాన్స్ చేస్తారు వానలు లేక కరువు పరిస్థితి ఏర్పడిన ప్రాంతాలలో ఈ ఫండ్స్ ఉపయోగించటానికి అడ్వాన్స్ చేస్తారు. వరంగల్లు జిల్లాలో జనగామ కరువు ప్రాంతము. ములుగు తాలూకాలో వర్షాలు పడతాయి. కరువు పనులకు ఈ ఫండ్స్ యిచ్చి పనులు చేయాలి. కరువు పరిస్థితికి ఫండ్స్ యిచ్చే దానికి పొంతన ఏమీ వుండదు. రోగము ఒకటి అయితే మందు మరొకదానికి వేయడము క్రింద వుంటున్నది. ప్రకృతి వైపరీత్యాలకు ప్లాన్ ఫండ్స్ అడ్వాన్స్ చేస్తారంటే అక్కడ యివ్వడములేదు. ప్లాన్, నాన్ ప్లాన్ అని లేకుండా కరువు వున్న చోట ఫండ్స్

ఉపయోగించాలి. డిపెక్టరు అంటే నిర్వచనము ఏమిటి? ప్రతిపక్షమునుంచి అధికార పార్టీ కాంగ్రెసులోకి మారడము. జనతానుంచి భారతీయ జనతాలోకి వచ్చినా మేము ప్రతి పక్షములోనే వున్నాము. వరకురామనాయుడుగారు, రామకృష్ణారెడ్డిగారు జనతాపార్టీపైన గెలిచి, కాంగ్రెస్(ఐ)లో చేరారు వారు డిపెక్టర్స్. మురళీతనములో పదవి పచ్చి పోయింది ప్రతిపక్షములో వుంటే ముందు నడవవచ్చుకాని అధికార పార్టీలో వుండి ముందర నడవలేరు.

5.20 p m

అధ్యక్షా, కొత్తగా మంత్రులు అయినవాళ్ళు ఎటువంటి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారో, వారి చర్యలు ఏ విధంగా వుంటున్నాయో ఒకసారి గమనించండి. గత సంవత్సరం వెంకట్రావుగారు నీళ్ళ మంత్రి అయినారు. ఆ నీళ్ళ మంత్రిగారు ఎం.ఎల్ ఏ. లందరికి టెలిగ్రాములిచ్చారు మేమంతా అప్పుడు సిటీలోనే వున్నాం. 29 మార్చిన 'మీ నియోజకవర్గంలో వాటర్ సప్లయ్ స్కీము ఒకటి ఓపెన్ చేస్తున్నాం. మీరు పేరు యివ్వవలసింది-అని టెలిగ్రాములిచ్చారు. అప్పుడు మనమందరం ఇక్కడనే వున్నాం దానిలో ఏమి ప్రాకారం చి.29 నుండి 31 లోగా ఆ వూరి పేరు చెప్పమన్నారు. మన దేశంలో, ఇందిరాగాంధి గారి సర్కారులో మూడు రోజులు చాలా టెలిగ్రాం ముట్టడానికి. జవాబు యివ్వడానికి? నరే. ఒకటి తేడిన ముట్టింది. మేము యిదేదో ఏప్రిల్ ఫూల్ వ్యవహారమనుకుని లేవ తీసేస్తం పంపించాం. ఆయన మాత్రం ఏప్రిల్ ఫూల్ అయినాడు. మేము పంపించిన ఆ వూరికి యివ్వనేలేదు శాఖవారేమన్నారు? మావద్ద ఫండ్సు లేవు మా వెంకట్రావు గారిచ్చింది బోగస్-అన్నారు. నాదెళ్ళ భాస్కరరావుగారు ఇండస్ట్రీస్ మినిస్టరు కాగానే - మీ నియోజకవర్గంలో అయిదు ఇండస్ట్రీస్ పెడతాం. పేర్లు చెప్పమన్నాడు. మేము వాళ్ళని పంపించాము. వరకాల శేషావతారంగారు రెండు గ్రామాలు ఎడాప్ట్ చేసుకోవడం గురించి వ్రాశారు. ఎందుకిట్లా మోసం చేస్తున్నారు? అన్నీ తెలిసిన శాననసభ్యులనే యిట్లా మోసం చేస్తుంటే యింక ప్రజలను ఎల్లా మోసం చేస్తారో అర్థం చేసుకోండి

మరొక విషయం, ఈ దేశంలో పార్టీలగురించి. ఎన్ని పార్టీలున్నాయి? జనతా పార్టీ, లోక్‌దళ్, భారతీయ జనతా పార్టీ, సి పి.ఐ, సి పి.ఎం, సి.పి ఐ. (ఎం.ఎల్) చంద్ర రాజేశ్వరరావు.సీతారామయ్య (గ్రూపు) ఇట్లా యిన్ని పార్టీలు వున్నాయో ఎన్.టి. రామారావుగారికి కొత్త పార్టీ పెట్టాలనిపించింది. దానిపేరు.పార్శీయ పార్టీ. అంజయ్యగారికి కూడా పార్టీ పెట్టాలని వున్నట్లుగా పత్రికలలో వచ్చింది.

శ్రీ కె వెంకట్రామయ్య—పత్రికలలో వచ్చింది నరికాదు. ఇందిరాగాంధి గారు అంజయ్యగారిని పదవిదంలేదు. అంజయ్యగారు కొత్తపార్టీ పెట్టడంలేదు వూరికే పేపర్‌వాళ్ళు వూహాగానం పదిలారు.

శ్రీ సి. జంగారెడ్డి—రాజకీయ నాయకులు ఫీలర్సు వదులుతూ వుంటారు. నేను పోతానమ్మా అంటే—ఏమీ భయం లేదు బిడ్డా, నీకు మళ్లీ జన్మలో మంత్రి పద నిస్తానన్నట్లుగా వుంది ఈ విషయంలో చూశాముగదా. శ్రీకృష్ణ దేవ రాయల గురించి దాశరథి కవి. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు శ్రీకృష్ణ దేవరాయలను పట్టే జన్మలో నువ్వు మరి చెన్నారెడ్డివై పుట్టి యీ ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలిస్తావని చెప్పినట్లుగా ఆ నాటకంలో చూపించారు, నాకు సిగ్గనిపించింది. లేపు ఆ స్థానంలో భవనం గారి పేరు చెబుతారు ఆస్థానకవులు స్తుతించడం, డబ్బు కాజెయ్యడంతప్ప మరేమీ లేదు. అదేవిధంగా, ఎన్. టి. రామారావుగారు కొత్త పార్టీ పెడతారట. సంతోషం. దాని పేరు ప్రాంతీయ పార్టీ అట. దేశంలో ప్రాంతీయ పార్టీలుపెట్టి, దేశాన్ని ముక్కలు ముక్కలు చేసి యువకులను రేకెత్తించి, ఓట్లు దొబ్బుదామనా? నీ సినిమాలు చూసిన మోజుతో ఓట్లు వడవని నేను ఎన్. టి. రామారావుగారిని హెచ్చరిస్తున్నాను. ఊరికి వస్తున్నారు, ఇందిరా కాంగ్రెసు బాగా లేదని ఎన్. టి ఆర్ పార్టీలో దూరుతున్నారు. మాకు తెలుసు, జాతీయ వాదాన్ని ప్రాంతీయవాదం తుడిచి పెడుతుంది. ప్రాంతీయవాదాన్ని కులపాదం తుడిచి పెడుతుంది, ఇవన్నీ దేశానికి నష్టదాయకమని మనవి జేస్తున్నాను. ఎన్. టి. రామారావు గారిని కొత్త పార్టీ పెడితే పెట్టుకోమనండి, నేను కాదనడం లేదు. కాని, ప్రాంతీయ పార్టీ అనడం శోచనీయం ప్రాంతీయ పార్టీ అంటే—మద్రాసు వాళ్లు మద్రాసు అంటారు, మహారాష్ట్ర వారు మహారాష్ట్ర అంటారు, ఆ తరువాత వక్కవాడువచ్చి ముడ్డిమీద తన్నితే ఏమవుతుందో ఆలోచించండి. బంగ్లాదేశ్‌లో ఏమి జరుగుతున్నదో చూస్తున్నాం. అయిదారేళ్లలో ఎంతమంది ప్రెసిడెంట్సు వచ్చారో చూశాము. అందువలన, ప్రాంతీయ పార్టీలను మనం ఎంకరేజ్ చెయ్యగూడదని నేను మనవి జేస్తున్నాను. మీరు అధికారంలోకి రాదలచుకుంటే—అనేక రాజకీయ పార్టీలున్నాయి. వాటిలో చేరవచ్చు. అధికారంలోకి రావచ్చు, ప్రైనలున్నాయని, ప్రజలను ప్రక్కదారి పట్టించే విధంగా ప్రాంతీయ పార్టీ అనడం సరికాదు. ప్రాంతీయ పార్టీలు దేశానికి నష్టదాయకమని మనవి జేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీ వి. పద్మరాజు—అధ్యక్షా, వోట్ ఆన్ ఎకౌంట్ సందర్భంలో కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. నాది బూరుగ్గూడి అసెంబ్లీ కాన్‌స్టిట్యూయెన్సీ. అది మెరక ప్రదేశం. నిరంతరం డ్రౌట్‌కు గురి అవుతున్నది. శీతపల్లి వీరుకు అడ్డంగా ఒక రిజర్వాయరు కడతామన్నారు. దాని వలన 52 వేల ఎకరాలు సాగుకు వస్తుందని అనుకోవడం జరిగింది. ఈ బడ్జెట్‌లో దాని గురించి ప్రస్తావన లేదు. ఇందుకు నేను చాలా విచారిస్తున్నాను, ప్రభుత్వం యీ విషయాన్ని వెంటనే కన్సిడర్ చేసి, ఆ 52 వేల ఎకరాలు సాగులోకి వచ్చేట్లుగా చేస్తే నా నియోజకవర్గంలోని రైతులు చేతినిండా వంట పండించడానికి వీలవుతుంది. లేదంటే కరువుమండా

తిండి దొరుకుతుంది. పశువులకు నమృద్ధిగా గడ్డి దొరుకుతుంది. అందువలన, శీత పల్లి రిజర్వాయర్–డామ్–ను వెంటనే నిర్మించడానికి పూనుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

నా నియోజకవర్గం మెరక ఏరియా. అక్కడ మంచినీళ్ల నమస్య ఎక్కువగా వున్నది. పాలచెర్ల, నిడిగట్ల, కూనవరం, బొల్లెద్దుపాలెం, గదరాడ యీ అయిదు గ్రామాలలో మంచినీటి సౌకర్యం లేక నానాబాధపడుతున్నారు. 80 అడుగులు త్రవ్వినప్పటికి అక్కడ నీరు పడడం లేదు. పవర్ డ్రిల్లింగు జరిపి, వెంటనే యీ అయిదు గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాను. అలాగే, అంతవరకు కుటుంబానికి అయిదారు బిందెల చొప్పున నీటిని నప్లయిచేసే ఏర్పాటుచేస్తే తప్ప లాభంలేదు. లేకపోతే, వారు ఆ గ్రామాలను విడిచిపెట్టి ఇతర ప్రాంతాలకు పోయే పరిస్థితి వున్నది. వెంటనే వారికి నీటి సౌకర్యం కల్పించే చర్యలు తీసుకోవలసినదిగా మరొకసారి కోరుతున్నాను. మెరక ఏరియా కావడంవల్ల భగవంతుడి చల్లని చూపువలన అక్కడకొన్ని చెట్లు పెరుగుతున్నాయి. నిమ్మ, నారింజ, బత్తాయి, మామిడి, జీడి మామిడి వగైరా తోటలు వున్నాయి అక్కడికి గోదావరి నాలుగు మైళ్ల దూరంలో వుంది. అక్కడ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఏర్పాటు చేసినట్లయితే ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. ప్రభుత్వం కూడా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్సు ఎక్కువ ఏర్పాటు చేస్తామంటున్నారు కాబట్టి, దీనిని కేకప్ చెయ్యవలసిందిగా నేను కోరుతున్నాను. చాగలనాడు ఏరియాలోని దివాన్ చెరువు, లాలా చెరువు, శ్రీరాంపురం, రఘునాధపురం, శ్రీకృష్ణపట్నం, భూపాలపట్నం, శూన్య క్షేత్రం వగైరా 48 గ్రామాలలో నీటినదుపాయం యీ లిఫ్ట్‌యిరిగేషన్ స్కీము వలన కలుగుతుంది. తోటలు నమృద్ధిగా వండుతాయి. జీడి మామిడి వంటి వాటి వలన మనకు ఫారిన్ ఎక్స్‌చేంజ్ కూడా ఎక్కువగా రావడానికి అవకాశం కలుగుతుంది. ఇప్పుడు ఎంతో నీరు వృధాగా నముద్రంలోకి ప్రవహిస్తున్నది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము అక్కడ ఏర్పాటు చేసినట్లయితే ఎంతో ప్రయోజనకరంగా వుంటుందని నేను మనవిజేస్తున్నాను. ఇది నిరుద్యోగ నమస్యను కూడా కొంతవరకు పరిష్కరించడానికి తోడ్పడుతుందని కూడా మనవిజేస్తున్నాను.

5.30 p.m. దివాన్ చెరువు అనే గ్రామం నా స్వగ్రామం. అక్కడ ట్యాడి చేర్స్ కోవరేటివ్ సొసైటి వుంది. అక్కడ నంవత్సరంన్నర క్రిందట ఎన్నికలు జరిగినవి. ప్రెసిడెంటు బోగస్‌మెంబర్స్‌ను చేర్చి, నక్రమంగా వున్న మెంబర్స్‌ను బయటకు వంపి 88 మంది మెంబర్‌షిప్‌ను రద్దు చేశారు. దానికి నంబంధించిన రాజశేఖరరెడ్డిగారు ఇక్కడే వున్నారు కనుక ఆ విషయం పరిశీలించాలని కోరుతున్నాను.

(Bell)

They are deprived of their profession. It is a burning prob.em. I request you to solve it as early as possible. Other-wise, they will be put to lot of hardship. Thank you.

శ్రీ పి అమ్మిరెడ్డి (అనవర్తి) - అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన వోట్ ఆన్ ఎకౌంట్ బడ్జెటును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఇండ్ల స్థలాల కొరకు గత సంవత్సరం 8 కోట్లు కేటాయించిన దానిని ఈ సంవత్సరం 11 కోట్లకు పెంచారు. అది ఏమాత్రం సరిపోదని మనవిచేస్తున్నాను. చాలా ఇండ్ల స్థలాల వ్యవహారం కోర్టులలో వుంది. వాటికి ఇచ్చే కాంపెన్సేషన్ స్థానిక రేట్ కంటే తక్కువగా వుండటం ఒక కారణం. ఇన్‌స్టాల్‌మెంట్స్ ఫిక్స్ చేయడం రెండవది. దానివల్ల రైతాంగం కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకోవడం జరుగుతున్నది. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుండి రిపోర్టు పంపటంలో ఆలస్యం కావడం వల్ల కోర్టులలో ఆలస్యం అవుతున్నది. అందువల్ల స్టే వచ్చిన వెంటనే ఒకటి రెండు నెలల లోగా సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ఇన్స్‌ర్మేషన్ ఇచ్చేట్లు చూడాలి. భూమి యజమానులకు మార్కెట్ రేటు ఇప్పించే ఏర్పాటు కూడా చేయాలని మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గంలోని అనవర్తి గ్రామాన్ని 82 లో ప్రాబ్లెమ్ విలేజ్‌గా చేసి జి.వో. ఇచ్చారు. ఇంతవరకూ రక్షిత నీటి సరఫరా పథకం అమలు చేయలేదు. హెల్త్ డిపార్టుమెంటు వారు అది కలరా ఎఫెక్టెడ్ ఏరియా అని, ఫ్లైలేరియా ఎఫెక్టెడ్ ఏరియా అని, అక్కడ నీటిలో క్లోరిన్ వుందని, అక్కడ రక్షిత మంచినీటి అవసరం వుందని తెలిపారు. 20 వేల జనాభా గలిగిన అనవర్తి ప్రాబ్లెమ్ విలేజ్‌గా జి.వో. ఇచ్చిన తరువాత కూడా అక్కడ రక్షిత మంచినీటి పథకం అమలు జరపకపోవడం భావ్యం కాదు కనుక అక్కడ వెంటనే ఆ పథకం ప్రవేశపెట్టాలని మనవిచేస్తున్నాను. పంచాయితీల ఎన్నికలు జరిగాయి కాని అవి స్వయంసమృద్ధిగా లేవు. వారి ఆదాయాన్ని పెంచవలసిన అవసరం వుంది. మార్కెట్‌కు గంప తెచ్చుకుంటే అర్ధరూపాయి వసూలు చేసే అధికారం పంచాయితీలకు ఇవ్వాలి. దానివల్ల పంచాయితీల ఆదాయం పెరుగుతుందని మనవిజేస్తున్నాను. గ్రౌండ్ వాటర్ స్కీమ్స్‌కు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. అయినా బోర్ వెల్స్ సరిగా లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతున్నది కనుక స్పేర్ పంపులు పెట్టాలని మనవిచేస్తున్నాను. విత్తనాలలో, పురుగు మందులలో కల్తీ వుండటంవల్ల అవి సరిగా పని చేయడంలేదు. వ్యవసాయ డిపార్టుమెంటుకు ఎక్కువ ఫండ్స్ కేటాయించి రైతులను ఆదుకోవాలని మనవిచేస్తున్నాను.

తాలూకాకు ఒక మార్కెటింగ్ యార్డ్ వుండాలని చెప్పడం జరిగింది. రాయవరంలో ఇంతవరకూ పెట్టలేదు. బిక్కవోలులో భూమి ఎక్వైర్ చేశారు. కాని ఇంకా పనులు చేయలేదు కనుక అక్కడ మార్కెటింగ్ యార్డులు [illegible]

కోరుతున్నాను. ప్రైవేటు కాలేజీలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఆయిదు సంవత్సరాల తర్వాత ఇస్తున్నారు. అంతవరకూ టీచర్స్‌కు జీతాలు ఇవ్వడం కష్టంగా వుంది కనుక ఎకామిడేషన్ ప్రొవైడ్ చేసిన కాలేజీలకు మూడు సంవత్సరాలలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వాలని మనవిచేస్తున్నాను. టీచర్ స్టూడెంట్ రష్యో 1 : 40 వుండాలన్నారు కాని 1 : 80, 1 : 90 కూడా వుంటున్న సందర్భాలు వుంటున్నాయి. ట్రయినింగ్ అయినవారు అనేకమంది నిరుద్యోగులుగా వున్నారు. కనుక 1:40 వుండేట్లుగా ఉపాధ్యాయులను నియమించాలని కోరుతున్నాను. యూన్యువల్ పరీక్షలు వది రోజులు వున్నప్పటికీ ఇంకా టెక్స్ట్ బుక్స్ రాలేదు. మనకు ప్రైవేటు ప్రెస్సులు అనేకం వున్నాయి. కనీసం వచ్చే సంవత్సరం నుండి అయినా ప్రారంభ సమయం లోనే పాఠ్య పుస్తకాలు అందచేయాలని కోరుతున్నాను. నాగార్జున ఫెర్టిలైజర్ ప్లాంటు గురించి చెప్పకపోవడం అన్యాయం కనుక దానిని తూర్పుగోదావరి జిల్లాలో స్థాపించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి (అమదాల వలస):- అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ఓట్ ఆన్ ఎక్కౌంట్ గురించి చెబుతూ అత్యవసర పనులతో సామాన్య ప్రజానీకానికి మంచి బడ్జెటు అందచేయాలనే పునర్నిర్మాణం కలిగి వుండి పూర్తి బడ్జెటును సమర్పించలేకపోయానని, ఇకముందు సమర్పించే బడ్జెటును సామాన్య ప్రజానీకానికి అందుబాటులో వుండేట్లు చూస్తామని హామీ ఇవ్వడం సంతోషదాయకం. ఓట్ ఆన్ ఎక్కౌంట్ విషయంలో ఎమౌంట్ రిలీజ్ చేసిన తరువాత ఎప్రొప్రియేషన్ బిల్లు పాస్ అయిన తరువాత ప్రభుత్వ బాధ్యత ఎంతవరకూ వుందనేది ఆర్థికమంత్రిగారికి తెలియచేయవలసివుంది. శ్రీకాకుళం జిల్లాలో వంశధారకు వరదలు వచ్చిన తరువాత కేంద్రప్రభుత్వం 2 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అందులో 62 లక్షలు స్పెసిఫిక్‌గా ఫలానా పనులకు ఖర్చు చేయాలి అని చెప్పిన తరువాత మార్చి చివరలో ఖర్చు చేయలేము అని మార్చి 25న సమాధానం ఇచ్చి తరువాత మార్చి 31కి ఖర్చు చేశాము అని సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీకాకుళం నుండి జాబు వ్రాయడం, పనులు లేకుండా పోవడం జరిగింది.

5.40 p.m. రెవిన్యూ మినిష్టరుగారు అక్కడకు వచ్చి రెవ్యూ చేసినప్పుడు ఈ విషయం మేము చెప్పగా వారు కలెక్టరుతో సంప్రదించగా, నేను మరికొంతమంది ఇక్కడ కాల్ అటెన్షను మోషను తీసుకొని వచ్చినా వారిమీద సిఐడి ఎంక్వయిరీ జరుగుతున్నది. వారి మీద చర్య తీసుకుంటామని అన్నారు. కాని వారు ఉద్యోగాలలో కొన సాగుతున్నారు. ఈ 62 లక్షలు ఏ విధంగా దుర్వినియోగం అయిందనే విషయంలో సునం పట్టించుకోవడం లేదని అంటే ఈ రోజున 11 కోట్లు తీసుకొని వెళ్ళి ఉన్న ఈ యంత్రాంగంమీద పెట్టి మనం ఏ రకమైన కంట్రోలు చేయగలుగుతాము?

ప్రజలకు ఏరకంగా న్యాయం చేస్తాము అని అడుగుతున్నాను. అది ప్రజల నుంచి పన్నులద్వారా సంపాదించిన డబ్బు. అది ఏ రకంగా ఖర్చు అయిందనే విషయంలో ప్రభుత్వం పరిశీలన చేయాలని కోరుతున్నాను.

లా అండ్ ఆర్డరు సిట్యుయేషను గురించి పెద్దలు చెప్పారు. మీకు కూడా ఉన్న పరిస్థితులు తెలుసు. లా అండ్ ఆర్డరు మెయిన్‌టెయిన్ చేయడానికి మనకు పోలీసు వర్సనల్ ఎంతమంది ఉన్నారో ఒకసారి ఆలోచించండి. వారు ఇచ్చినటువంటి రిపోర్టు ప్రకారం వెయ్యిమంది జనాభాకు ఒక కానిస్టేబులు ఉండాలి. కాని ఈనాడు ఇంచుమించు రెండు వేల జనాభాకు ఒక కానిస్టేబులు ఉన్నాడు వారిని అధికం చేయండని అంటే ఐజిలు, డిఐజిలు పెరుగుతున్నారు. కాని జనాభా పెరిగినా పోలీసు కానిస్టేబుల్స్ పెరగడంలేదు పోలీసు స్టేషన్సులో ఉన్న కొద్దిమంది పోలీసు కానిస్టేబుల్స్ను సబ్ ఇనస్పెక్టరు ఇంటికి, డిఎస్పీ ఇంటికి ఆర్డర్లీగా పోతున్నారు. అక్కడ కేసులను సక్రమంగా విచారించడానికి తగు పోలీసు కానిస్టేబుల్స్ ఉండడంలేదు ఈ రకంగా పరిస్థితి ఉంటే లా అండ్ ఆర్డరును మనం ఏ రకంగా మెయిన్‌టెయిన్ చేస్తాము? మనం పోలీసు కానిస్టేబుల్స్ను ఎందుకు ఇంక్రీజు చేయరాదు? పోలీసు స్టేషన్సుకన్నింటికి మన చీఫ్ మినిష్టరుగారు ఒక మెసేజి పంపించారు నేను పోలీసు స్టేషనుకు పోతే కొత్తగా ఒక బోర్డు కనిపించింది మేము మీకు మిత్రులం, లోపలికి దయచేయండని బోర్డు పెట్టారు. ఇదేమిటని అడిగితే చీఫ్ మినిష్టరుగారు ఒక మెసేజి పంపించారు. అందుచేత ఆ బోర్డును పెట్టాము. ఇందులో తప్పేమి ఉందని అన్నారు. అనలు ప్రజలు మిమ్ములను చూసి పారిపోతున్నారు కదా అని నేను అన్నాను మన మంత్రులు, ప్రభుత్వం ఎంత చేసినా ఉన్నటువంటి పోలీసును ఇంక్రీజు చేయకుండా లా అండ్ ఆర్డరు సిట్యుయేషనును హైదరాబాద్‌లో కూర్చొని కంట్రోలు చేయలేమని మనవిచేస్తున్నాను. అందుచేత పోలీసు స్ట్రెంగ్తును పెంచాలని మనవి చేస్తున్నాను. ఈ ఉదయం ముఖ్యమంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ వంశధార కుడి కాలువ గురించి చెప్పారు. ఆ జిల్లావారికి అది దురదృష్టకరమైన విషయం. నేను రాజకీయాలలోకి ప్రవేశించక ముందు 1969లో బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనికి ఫౌండేషన్ స్టోన్ వేసారు. అప్పుడు దీనివల్ల 28 గ్రామాలు మునిగిపోతున్నాయని రెండు భాగాలుచేసి ఫస్టు స్టేజి, సెకండు స్టేజి అని తీసుకొని వచ్చి పెట్టారు. 1980లో వచ్చిన వరదలకు వారి ఆస్తులకు ప్రమాదం ఏర్పడింది వారి ప్రాణాలకు అపాయం జరిగే ప్రమాదం ఏర్పడింది. అక్కడ వంశధార ప్రాజక్టు వెంటనే కావాలని అందరం చెబుతున్నాము. ఒకసారి ముఖ్యమంత్రిగారు శ్రీకాకుళం విజిట్ చేసినప్పుడు వంశధార తాలూకా పరిస్థితులు పరిశీలనచేసి లెజిస్లేటర్సుతో, ఇంజనీర్లతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. వారు పరిస్థితులు అర్థం చేసుకున్నారు. నరైన సమాధానం వస్తుందని

నేను సంతోషించాను ఇప్పుడు దానికి 3 1/2 కోట్లు ఇచ్చి వర్క్ చేయాలని అంటే ఏవిధంగా చేస్తారు? అది 102 కోట్ల ప్రాజక్టు ఈ రోజుకు 32 కోట్ల లోపల ఖర్చు పెట్టారు. వంశధార మొట్టమొదట 80 కోట్లు అవుతుందని ప్రారంభించారు. ఇప్పుడు 800 కోట్లతో అయినా పూర్తి అవుతుందని అంటే నమ్మకం లేదు. శ్రీకాకుళం జిల్లాలో ముద్దువలస రిజర్వాయరు అని ఒకటి ఉంది దాని టోటల్ ఎస్టిమేటు 32 కోట్లు సిక్స్తు ప్లానులో దానికి 16 కోట్లు ఇచ్చారు ఈ విధంగా దానిని ఎప్పటికి పూర్తి చేస్తారు? అదేవిధంగా వెంగళరాయసాగర్ ప్రాజక్టు ఉంది ఇటువంటి ప్రాజక్టులన్నింటిని వెంటనే చేయకపోవడంవల్ల దేశానికి ఎంత నష్టమో ఒకసారి ఆలోచించండి. అక్కడ రెవిన్యూ వసూలు చేయండి, ఆ ప్రాజక్టులు వెంటనే పూర్తి చేయండి. ధాన్యం ఎక్కువ పండించే అవకాశం కలుగుతుంది ఇన్నివేల హెక్టార్లు ఆంధ్రప్రదేశ్‌లో నగులో వచ్చిందని చెప్పడానికి అవకాశం ఉంటుంది మన ప్రైవేట్ సెక్టార్‌లో ప్రాజక్టును ఏమిటి, వీటిని మరి ఏరకంగా చేయగలము అని పరిశీలన చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. దానితోబాటు వంశధార ప్రాజక్టును కూడా దృష్టిలో పెట్టుకొని చేయాలని కోరుతున్నాను. ఈనాడు ప్రభుత్వం పాలిటెక్నిక్ కాలేజీలకు పర్మిషను ఇస్తున్నారు పాలిటెక్నిక్ కాలేజీలను కాని ఇంజనీరింగ్ కాలేజీలకు కాని ఇస్తున్నారు మేము శ్రీకాకుళంలో అడిగాము అక్కడ మాకు ఎటువంటి అవకాశాలు లేవు మా జిల్లాను బ్యాక్‌వర్డ్ జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం గుర్తించాయి. అదృష్టవశాత్తు గరివిడి ఫ్యాక్టరీ వారు ఒక ఇంజనీరింగ్ కాలేజీ పెడతాము, ఎవరి దగ్గర మేము క్యాపిటేషను ఫీజు తీసుకోము, మెరిట్ మీద సీట్లు డిస్ట్రిబ్యూట్ చేస్తాము. డిపాజిట్ చేయవలసిన 30 లక్షలకు ఎగ్జంప్షను ఇవ్వండని ముందుకు వస్తే పర్మిషను ఇవ్వలేదు. అది ఇంకొక చోటుకు ట్రాన్స్‌ఫర్ చేసారని పేపర్లలో చూసాము. చాలా విచారకరం. మమ్మల్ని ఆ రకంగా ఎందుకు నెగ్లెక్టు చేస్తున్నారో తెలియడంలేదు. మేము ఏమి తప్పు చేశామో లేకపోతే కాలేజీ నంపాదించడానికి టెక్నిక్ ఏమిటో చెబితే ఆ టెక్నిక్‌నే మేము కూడా ఉపయోగిస్తాము. శ్రీ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరుగురు మంత్రులు జిల్లాపరిషత్‌లో రెవ్యూ చేయడానికి వచ్చి మీ జిల్లా బ్యాక్‌వర్డ్ జిల్లా, మీ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో మీకు 30 లక్షలు ఇస్తే 30 లక్షలు ఖర్చు పెట్టారు మిగిలిన డబ్బు ఖర్చు పెట్టకుండా దుర్వినియోగం అయిందని అన్నారు. దానికి కేటాయించిన డబ్బు ఖర్చు చేసే పరిస్థితిలేదు కారణం సిబ్బంది లేదు. అక్కడున్న టువంటి హాస్పిటల్సులో 30 మంది డాక్టర్లు లేరు ఈరోజున. ఆముదాలవలస కాలేజీలో 11 మంది లెక్చరర్లు లేరు ఈ విధంగా మా జిల్లాను నెగ్లెక్టు చేస్తున్నారు. ఇది విన్నవించవలసిన విషయం శ్రీ భవనం వెంకట్రామ్‌గారు సహృదయంతో ఇది పరిశీలన చేస్తారు అర్థం చేసుకోగల మనిషి అని మేము ఉన్నాము. రేపు ఎన్నికలు వస్తాయి,

ప్రజలలోకి పోతున్నాము. ఎవరు ఏమి అనుకున్నా శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం గెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆ ప్రభుత్వం ఏర్పడుతుంది. కాని ప్రజలకు ఇచ్చి మటువంటి వాగ్దానాలను మరచిపోవడానికి వీలులేదు. ముఖ్యమంత్రులు ఎవరు మారినా ఇక్కడ పరిపాలన చేసేది ఇందిరాగాంధీ ప్రభుత్వం అనేది దృష్టిలో ఉంచుకొని చేసిన వాగ్దానాల ప్రకారం ఈ ప్రాజెక్టులను మనం పూర్తి చేయాలని మనవి చేస్తున్నాను.

సివిల్ సప్లయిస్ గురించి నేను ఒక విషయం చెబుతాను. మూడు స్టేజెస్‌లో ఈ కమిటీలు వేసారు. తాలూకా లెవెల్‌లో ఒక కమిటి వేసారు. ప్రతిపక్ష పార్టీలోని వారితో, అధికార పార్టీలో ఉన్నవారితో, లోకల్‌వారితో తాలూకా లెవెల్‌లో కమిటీలు వేసారు. ఫలానా రోజునుంచి ఫలానా రోజువరకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేస్తున్నాము. ఆ రోజున మీకు తీరికగా ఉన్నప్పుడు.మీరు వచ్చి చూడండని లెటరు వ్రాసారు. మేము చూడడం దేనికి? అనలు మీ పాలసీ ఏమిటి? జిల్లా లెవెల్‌లోని మీటింగుకు ఆహ్వానం వస్తే వెళ్ళాను. వెళితే 20% ఎస్.సి, ఎస్‌టికి షాప్స్ రిజర్వేషన్ అని అన్నారు. వేరువలసిందే, వారికి ఇవ్వాలని అన్నాము. కాని ఒక కొత్త షాప్ ఓపెన్ చేయాలంటే అది హైదరాబాద్‌లో ఎప్రూవ్ అయి రావాలని అన్నారు. ఎగ్జిక్యుటివ్ కమిటీస్ అమ్ముటకు ఒక షాప్ కావాలంటే అవి ఇచ్చే అధికారం జిల్లాలోని వారికి లేదని అంటారు

వెంకటస్వామిగారు ఇక్కడేమో నేను అన్ని చేశాను. కరెక్టుగా చేస్తున్నాను 5.50 p.m.
అని అన్నారు. నేను చెప్పేది, స్పెసిఫిక్‌గా జిల్లాకు ఒక మంత్రి వచ్చి మీరు రెవ్యూ చేయించి మా శాసన సభ్యులను దగ్గర పెట్టండి మేము ఏమైనా తప్పు చెప్పాము అంటే ఏమయ్యా మీకు మతి ఉందా లేదా అని మాకు బుద్ధి చెప్పండి. లేదూ అధికారుల తప్పు ఉంటే తక్షణమే మీరు చర్య తీసుకోండి. మా పాలకొండలో ఉన్నటువంటి తాసీల్‌దారు అప్పల నరసయ్య ఉన్నాడు, ఆయన దొంగ కార్డులు సృష్టించి ప్రతి గ్రామంలో వందలకు వందలు కార్డును ఇస్తాడు.ఏమండి ఇక్కడ ఈ అన్యాయం జరుగుతున్నది, డీలరేమో అక్కడే అమ్మి వేస్తున్నాడు. కార్డుల ప్రకారంగా ఇవ్వడం లేదు అంటే అవి నేను కేన్సిల్ చేస్తున్నాను అని చెప్పి ఎంక్వయిరీ చేసి ఇంకొకరికి ఇస్తాడు. ఇదివరకు వదిలిస్తాలు ఇచ్చేవాడివి ఇప్పుడు తగ్గించావు ఏమి అంటే అవి అన్ని దొంగ కార్డులు కొత్త కార్డులు ఇస్తాను మళ్ళీ రివ్యూ చేయిస్తాను ఆర్.ఐ.ను పంపిస్తాను అంటాడు. నేను రుజువు చేస్తాను. ఈ రకంగా వారు వ్యాపారం చేసుకుని మన ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేస్తున్నారు తప్ప సక్రమంగా వారు చేయడంలేదు అనేది ఒకటి ఉంది.నేను కోరేది, మన ముఖ్యమంత్రిగారు, గతసారి వెంగళరావుగారు ఉన్నప్పుడు కానివ్వండి చెన్నారెడ్డిగారు ఉన్నప్పుడు కానివ్వండి ఏ జిల్లా మంత్రి ఆ జిల్లాకు మాత్రం రెవ్యూ చేయరాదు. జిల్లాలో మనుషులు ఉన్నాయి. ప్రతి పార్టీ

లోను ఉన్నాయి. ప్రతి జిల్లాలోను ఉన్నాయి. అందుకోసం ఇంకో జిల్లానుంచి ఇంకో మంత్రిని పంపించండి. మీరు రెవ్యూ చేయించండి. చేయించి ఈ 20 సూత్రాల కార్యక్రమం కానివ్వండి, ఈ ఎసెన్షియల్ కమోడిటీస్ కానివ్వండి, లాండు సీలింగ్సులో డిస్ట్రిబ్యూషన్ కానివ్వండి మీరు న్యాయంగా ఏమి చేయదలచుకుంటే అదే విధంగా ఆ మంత్రిచేత రెవ్యూ చేయించి మీరు అధికారులను సక్రమమైన మార్గంలో పెట్టండి అని నేను కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

Statement by the Chief Minister re Free Educational Concessions upto Intermediate

శ్రీ బి వెంకట్రామ్:- నేను ఒక స్టేటుమెంటు చేయడానికి పర్మిషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, నేను ఈనాడు రేపు సంవత్సరాది సందర్భంగా విద్యార్థులకు ఒక సంతోషకరమైనటువంటి వార్త నేను తెలియజేయదలచుకున్నాను.

Free education will be provided in Government Institutions to all male children of N.G.Os, Teachers and the public upto Intermediate level in the State from the academic year 1982-83 and reimbursement of Rs. 105/- per student per annum in the case of those students studying in private institutions on par with the scheme now in vogue for girl student at the Intermediate level.

ఇప్పుడు ఇంటర్మీడియట్‌లో చదువుతున్నటువంటి ఆడపిల్లలకు ఏ రకమైన సౌకర్యం కలుగుతుందో ఈనాటినుంచి ఈ ఎకడమిక్ ఇయర్‌నుంచి 1982-83 ఎకడమిక్ ఇయర్ నుంచి అదేరకం సౌకర్యం బాలురకు కూడా కలుగుతుందని చెప్పడానికి సంతోషపడుతున్నాను. మరొక విషయం, గవర్నమెంటు సర్వెంట్సు గురించి-వాళ్ళకు సంబంధించినటువంటి విషయం.

Statement by the Chief Minister

Re : Revision of Rates of Dearness Allowance

Sri B. Venkataram : The Hon. Members are aware that Government last revised the rates of D.A. with effect from 1-6-1981 as follows .

Upto Rs. 640	27.5% of pay
Above Rs. 640	22% of pay subject to a minimum of Rs. 176 and a maximum of Rs. 330/-

Consequent on further increase in the monthly average of the All India Consumer Price Index, Government have decided to further revise the rates of D A. as follows :

Pay Range	Cumulative rates of D.A	The dates from which it is effective
1	2	3
Upto Rs. 640	30% of pay	1-8-1981
Above Rs. 640	24% of pay subject to a minimum of Rs 192/ and a maximum of Rs 360/-	
Upto Rs. 640	32.5% of pay	1-10-1981
Above Rs 640	26 of pay subject to a minimum of Rs 208 and a maximum of Rs 390	
Upto Rs. 640	35% of pay	1-11-1981
Above Rs. 640	28% of pay subject to a minimum of Rs. 224/- and a maximum of Rs. 420	
Upto Rs 640	37.5% of pay	1-1-1982
Above Rs. 640	30% of pay subject to a minimum of Rs. 240 and a maximum of Rs 450	

The above rates of D.A. will also be admissible to pensioners.

Government have also decided to sanction four ad hoc reliefs of Rs. 5/- p.m. each to the village officers and Village Servants with effect from 1-8-81, 1-10-1981, 1-11-818 1-1-82.

Government have also decided that consequent on the sanction of four instalments of D.A. to the employees the ar-

rears payable be credited to the G.P.F. Accounts of the employees upto February 1982 and the monetary benefit be given from 1st March 1982 payable on 1-4-1982.

In the case of relief to pensioners and ad hoc increase to Village Officers and Village Servants the arrears will be paid in cash.

శ్రీ ద్రోణంరాజు సత్యన్నారాయణ:- ఎడ్యుకేషన్ కన్‌సెషనులు ఎన్ జి.ఓ. లతో బాటు వి.ఓస్‌కి కూడా ఏడ్ చేయాలి.

శ్రీ బి. వెంకట్రామ్: ఇది అందరికి వర్తిస్తుందండి

శ్రీ సి. జంగారెడ్డి: చెన్నారెడ్డిగారు, అంజయ్యగారు మీరు ఉద్యోగస్తులకు చేశారు. వారు వ్రాస్తారు కాబట్టి, రైతుల పిల్లలకు కూడా ఇవ్వండి మీరు రైతు బిడ్డే కదా.

శ్రీ బి. వెంకట్రామ్:- రైతుల పిల్లలు కూడా ఇంటర్ మీడియట్ వరకు ఉచితముగా చదువుకునేందుకు అవకాశం కలిగించబడింది. ఇంకా వారు చేసిన సూచనలు మేరకు ఇంకా సోదరులు చేసిన సూచనల మేరకు ప్రయత్నం చేస్తాను.

Budget for 1982-83 (Vote on Account)

శ్రీ బి. నారాయణస్వామి:- ఓట్ ఆన్ ఎక్కౌంటుగా ప్రవేశ పెట్టబడినటువంటి ఈ 1982-83 సంవత్సరానికి కావలసినటువంటి కేవలము ఇది 75 శాతముగా ఉంటున్నటువంటి గ్రామీణ ప్రాంతంలో నివశిస్తున్నటువంటి సామాన్య ప్రజానీకానికి ఏ మాత్రము కూడా ఉపయోగము లేకుండా పోయింది. పైగా ఇవ్వడు ఏ నూతన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం మీరు ఆనరాగా తీసుకుని బడ్జెట్ రూపొందించ బడిందని చెప్పి మొన్ననే ఈ బడ్జెట్ ప్రసంగంలో పైనాన్స్ మినిష్టరుగారు చెప్పారో ఆ నూతన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలో మరి గ్రామీణ విద్యుదీకరణకు గాని లేకపోతే వ్యవసాయానికి ఉపయోగకరమైనటువంటి గాని మంచి సీటి సదుపాయమునకు గాని లేక ఆరోగ్యము కమ్యూనికేషన్సు మొదలైన పరిస్థితులు అంటే గ్రామాలకు సంబంధించినవాటికి గాని ప్రత్యేకమైన రాయితీలు ఏమీ కల్పించక పోవడం చాల శోచనీయమైనటువంటి విషయం

.00 p.m. ఉదాహరణకు యివ్వడు గ్రామీణ ప్రాంతాలలో ఇన్ని బలహీనవర్గాలు నివశిస్తున్నటువంటి, యింత దట్టమైన పాపులేషన్‌తో ఉన్నటువంటి ప్రదేశాలలో

నేటికి మనకు స్వాతంత్ర్యం వచ్చి 35 సంవత్సరములు అయినప్పటికీ ఆరోగ్య సౌకర్యాలు, కనీస సౌకర్యాలు లేని ప్రాంతంలో కూడా గవర్నమెంటు డిస్పెన్సరీ ఒకటి పెట్టుకోవాలనే సందర్భం తప్పనిసరిగా యేర్పడుతున్నప్పుడు గ్రామాలలో విరాళాలు యివ్వనిదే అక్కడ ఆసుపత్రి యేర్పాటుకు శాంక్షన్ చేయడానికి వీలు లేదనే నిబంధనను నడలించలేకపోయినారు. అంతే కాకుండా యీనాడు గ్రామాల విద్యుద్దీకరణ చేసేటటువంటి సందర్భంలో ప్రత్యేకమైన రాయితీలు కల్పించలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ మొత్తం బడ్జెటులో గ్రామాల నుంచి 75 పర్సంటు డబ్బు వస్తూ ఉంటే ఆ డబ్బు గ్రామాల వైపు నుంచి 25 పర్సంటు ఖర్చు చూపించి మిగిలిన 75 పర్సంటు పట్టణాల వైపు నుంచి ఖర్చు చేయడం అనేది యింతకన్నా ఘోరమైనది యింకొకటిలేదు. ఉదాహరణకు గ్రామాలలో ఒక రక్షిత మంచినీటి పథకం కావాలని యేదైనా ఎస్టిమేట్ చేసినట్లయితే రూ 4,000లు పంచాయితీ ఆదాయం దాటింది అంటే మొత్తం ఎస్టిమేట్‌లో 50 పర్సంటు ఆ పంచాయతీ ప్రజలు కంట్రిబ్యూషన్ చేస్తేనే కాని అక్కడ రక్షిత మంచినీటి సరఫరా పథకం అనేది లేదు 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలో ఉండేటటువంటి గొప్పతనం యిదేనా అని అడుగుతున్నాను. అంతేకాకుండా 1972 సంవత్సరం నుంచి మంచినీటి ఎద్దడికి గురి అవుతున్న గ్రామాలు లిస్టులో ఉన్నటువంటివి యీనాడు ప్రభుత్వం యొక్క ఎలిమినేట్ చేస్తున్నది కూడా చెబుతున్నాను. ఆ లిస్ట్‌లో ఉన్నటువంటి గ్రామాలు యేదో ఒక విధమైన వాటర్‌లో ఒక కాలుష్యమైన నీరు అనే కారణం చేత క్రొత్తగా ఆ లిస్ట్‌లో లేనటువంటి గ్రామాలను కూడా తీసుకొని యీ రక్షిత మంచినీటి పథకానికి కేటాయించిన డబ్బు నుంచి ప్రయారిటీగా వాటికి యిస్తూ యింతకు పూర్వం 1978-79 సంవత్సరంలో ఎస్టిమేట్ చేయబడి పెండ్లు పిలవబడినటువంటి బిల్స్ కూడా యీనాడు వెనక్కు నెట్టినటువంటి ఉదంతాలు ఉన్నాయి. ఈ విధంగా గ్రామాలకు అన్యాయం జరుగుతోందనేది వేరే చెప్పవలసిన అవసరం లేదు. విద్యుద్దీకరణకు సంబంధించినంతవరకు ఆర్.ఎల్.ఎన్. దొరగారు యీ శాసనసభ స్పీకర్ చేసిన వారు ఉన్నటువంటి చెక్కలి తాలూకాలో కుదురు గ్రామంలో 10 వేల జనాభా ఉన్నారు. అక్కడ ఒక వెటర్నరీ హాస్పిటల్ కూడా ఉంది. కాని ఆ గ్రామంలో నేటికి విద్యుద్దీకరణ లేదు. అంటే యింతకంటే ఆశ్చర్యకరమైనది ఉందా ఈ 35 సంవత్సరములలో యీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి యేమిటన్నది గుర్తు చేసుకోండి. ముఖ్యంగా కేంద్రంలో జనతాపార్టీ పరిపాలన చేస్తున్నప్పుడు 1977-78లో ఆర్.ఇ.సి. స్కీము అనే పేరుతో ఒక చెక్కలి తాలూకాలో 114 గ్రామాల వారికి శాంక్షన్ చేస్తే 1978, 1979, 1980, 1981 యీ 4 సంవత్సరాలలో మొత్తం విద్యుద్దీకరణ చేయడం జరిగింది. యింతకంటె యెక్కువ గ్రామాలు విద్యుద్దీకరణ చేయడానికి స్తంభాలు లేవని, కావలసిన మెటీరియల్ లేదని, కావలసిన యంత్రాంగం లేదని వెనక్కు నెట్టి వేస్తూ ఉన్న విధానం యిటువంటి నక్షత్రపడక

అభివృద్ధిని సాధించదు. రైతులకు సంబంధించినంతవరకు చెప్పాలంటే రైతులు తాలూకు శిస్తులు తీసివేస్తామని పల్లపు ప్రాంతాలలో రైతులకు సంబంధించిన శిస్తులు వారికి రేవ వంతు కంటె యెక్కువ రాయితీలు జరగలేదు. అట్లాగే రహదారులకు సంబంధించినంతవరకు ఎన్. ఆర్ ఇ పి. స్కీముతో చేస్తున్నటువంటి యీ స్కీమ్స్ యేరకంగాను సరియైన విధంగా జరగలేదు. విద్యా విషయకంగా ఆలోచించినట్లయితే యీనాడు 80:1 అనే వద్దతిలో అంటే 80 మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలనే కార్యక్రమం ప్రకారం నడవడంలేదు మనకు స్వాతంత్ర్యం వచ్చి 35 సంవత్సరములయినప్పటికీ గ్రామాలలో నిరక్షరాస్యత అన్నది యింకా పోలేదు. గ్రామాలు ప్రత్యేకాభివృద్ధి చెస్తామని చెబుతున్నటువంటి సందర్భంలో పాఠశాలలు నిర్మాణం జరగలేదు. గ్రామాలలో ఉపాధ్యాయుడు లేకపోవడమే కాకుండా పాఠశాలలు లేవు. కొన్ని పాఠశాలలు కూడా పూర్తిగా కూలిపోయినాయి. అందువల్ల చెట్ల క్రింద కూడా తరగతులు జరుపుకోవలసిన అవసరం వస్తున్నది. ఈ బడ్జెటులో దీనికి ప్రత్యేకమైన కేటాయింపు లేదని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించినంతవరకు వంశధార ప్రాజక్టుకు యీ సంవత్సరం 2 కోట్ల 18 లక్షలు రూపాయలు కేటాయించి, ఆ వంశధార ప్రాజక్టు యేనాటికి పూర్తవుతానటువంటి పరిస్థితిలో చేస్తున్నటువంటి పరిస్థితి యిది చాలా విచారకరం. 980 సెప్టెంబరులో వరదలు వచ్చిన సందర్భంలో వంశధార ప్రాజక్టుకు కేటాయించినటువంటి డబ్బులు 62 లక్షలు రూపాయలు. అట్లాగే యీ ప్రభుత్వ యంత్రాంగం, కాంట్రాక్టర్లు యేకమై 8 రోజులలో రూ 62 వేల రూపాయలు చెక్కులు చేసుకున్న సందర్భం గురించి మేము ప్రభుత్వానికి అనేక మహజర్లు ద్వారా తెలియవరచుకుంటే దానిమీద యెటువంటి ఎంక్వయిరీ చేయలేదు. ఇది ప్రజల తాలూకు ధనం ఇది నీతి నిజాయితీ గల ప్రభుత్వం అని చెబుతున్నారు భవనం వెంకట్రాం గారు యీ అవినీతి మీద తప్పని సరిగా దండయాత్ర సాగించితీరుతానని సవాలు చేస్తున్నారు. పత్రికలలో ప్రకటన చేస్తున్నారు. ఈనాడు ముఖ్యమంత్రిగారు యీ 62 లక్షల రూపాయల దుర్వినియోగం గురించి సరియైన చర్య తీసుకోగలరా అని ఆడుగుతున్నాను. వారు తగిన చర్య తీసుకోవడానికి సిద్ధపడితే ప్రతి ఒక రూపాయి జరిగినటువంటి దుర్వినియోగం నేను రుజువు చేస్తాను.

అంతేకాకుండా యీ వంశధార ప్రాజక్టు పూర్తిచేయాలంటే యిప్పుడు ముఖ్యమంత్రిగారు 30న కాని 31న కాని సమావేశం యేర్పాటు చేస్తామంటున్నారు. కాని దీనికి చాలా యిబ్బందులు ఉన్నాయి. అవి ఏమిటంటే నేరడి వద్ద యీనాడు బేరేజ్ అయితే కాని హీరమండలి రిజర్వాయర్ తాలూకు గొవ్వతనం ఉండదు. ఆ రిజర్వాయర్‌కు నీరు రాదు. నేరడి వద్ద ఆ బేరేజ్ రావాలని అంటే ఒరిస్సా ప్రభుత్వంకు సంబంధించిన 1400 ఎకరముల భూములు ఒరిస్సా ప్రభుత్వం మనకు యిప్పుడు

ఇవ్వాలసిన అవసరం ఉంది. ఆ ఒరిస్సా ప్రభుత్వం 1942లో ఆ నాడు 116 ఎకరములు మాత్రమే యిచ్చింది. ఆ 116 ఎకరములు కూడా యీనాడు లేవ్స్ అయిపోయింది మీకు యివ్వవలసిన అవసరంలేదని నెట్టివేయడానికి ఉండే పరిస్థితిలో యీనాడు 1400 ఎకరములు ఉంటేనే కాని ఇక్కడ నేరడి బేరేజ్ అయితే కాని హీరమండలి రిజర్వాయర్ ఫీజిబిలిటీ లేదు హీరమండలి రిజర్వాయర్ అయితే కాని కుడి కాల్వ ఎక్స్‌టెన్షన్ జరపడానికి వీలులేదని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. వంశధార ప్రాజెక్టు యిటువంటి బాధాకరమైన తరుణంలో ఆ వంశధార రెండవ దశ కార్యక్రమం కావలసి ఉంది. మొదటి దశ కార్యక్రమం యింకా నగంలోనే ఉంది. అంతే కాకుండా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించినంత వరకు వంశధార ప్రాజెక్టు పూర్తి చేసినప్పటికీకూడా సోంపేట, మందస, ఇచ్ఛాపురం తాలూకాలకు మాత్రం వంశధార నీరు వెళ్ళడం అన్నది జరగదు. ఆ తాలూకాలు సస్యశ్యామలం కావాలంటే,ఆ తాలూకాలలోఉన్నటువంటి బలహీనవర్గాలకు, సన్నకారు రైతాంగానికి యావత్తు మనము నీరు యిచ్చి వ్యవసాయం అభివృద్ధి చేయాలంటే మహేంద్రతనయ, బాహుదారివర్, నందెమ్మగడ్డ మీద చిన్న చిన్న ప్రాజెక్టులు కట్టి అందులో ముఖ్యంగా పురాన్‌సింగ్ దగ్గర కళింగదళ ప్రాజక్టు నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది. కళింగదళ ప్రాజక్టుకు యీనాడు ఎస్టిమేట్ తీసుకొని 9 సంవత్సరములు అయింది. దీనిమీద యే చర్య తీసుకున్నారో తెలియదు ప్రభుత్వం ఈ జిల్లా పట్ల చిన్నచూపు చూడడం చాలా శోచనీయం. అంతేకాకుండా లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ఒకవిషయం చెప్పవలసి ఉంది. లా అండ్ ఆర్డర్ అందరికి వనికి వచ్చే విషయం. పోలీసు స్టేషన్‌లో ఉండే సిబ్బంది యేమి చేస్తున్నారంటే, ఎక్కడయినా ఒక యాక్సిడెంట్ జరిగితే యెవరయితే సివియర్‌గా గాయపడినారో వారు పోలీసు స్టేషన్‌కు రిపోర్టు యిస్తే ఆ రిపోర్టును వారు తీసుకొని ఆ ఎగెనెస్ట్ పార్టీ నుంచి యింకొక రిపోర్టు పోలీసువారు తీసుకొని ఆది కౌంటర్ కేస్ పెట్టి ఆ గాయపడిన వ్యక్తికి నష్టం చేస్తున్నారు. కనుక గాయపడిన వ్యక్తికి న్యాయం జరగకుండా పోతోంది. ఈ విషయాలు తెలుసుకుని సరియైన విధంగా చేస్తేనే కాని యీ లా అండ్ ఆర్డరు విధానం కంట్రోలు కాదు. ఈ లా అండ్ ఆర్డరు విధానంతో మౌనంగా ఉంచే ఇటీవల జరిగిన దుర్ఘటనలు, హత్యలు కంట్రోలు చేయలేకు కనుక ప్రభుత్వం వీటిని గురించి శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి.బి. తిరుమలయ్య (వికారాబాద్)— అధ్యక్షా, నేను ఈ ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెటును బలపరుస్తున్నాను. ఈ సందర్భములో కొన్ని తాలూకాలలోని సమస్యలను మీ దృష్టికి తెస్తున్నాను. మా తాలూకా చాలా వెనుకబడిన తాలూకా. చెరువులు లేవు. వర్షాధారము మీదనే ఆధారపడవలసి వుంటున్నటువంటి తాలూకా. పులిచెట్టివల్లి ప్రాజెక్టు విషయంలో సర్వే అయింది. పని మొదలు పెట్టాలంటే బడ్జెటు 6.10 p.m.

లేదు అని అంటున్నారు. సెక్రిటేరియట్‌లో ఫయిల్ ఆగిపోయింది. దానిని త్వరలో మంజూరు చేయవలెనని కోరుతున్నాను. దీనిని మంజూరు చేసినట్లయితే రెండు వూర్ల ప్రజలు బాగుపడడం, కొన్నివేల ఎకరాలు సాగులోకి రావడానికి అవకాశము వుంది.

ఇండ్లస్థలాల విషయం చూసినట్లయితే, పేదవానికి ఇండ్ల స్థలాలు ప్రభుత్వము మంచిపెట్టుతున్నదే గాని, వారికి దక్కకుండా భూస్వాములు కోర్టుకు వెళ్ళి స్టే తెస్తున్నారు. కోర్టుకు వెళ్ళకుండా ప్రభుత్వము ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను. మాది తాలూకా హెడ్‌క్వార్టరు. బస్సు రైల్వేస్టేషన్‌లో నిలబడుతుంది. బస్సుస్టేషన్‌కు అంజయ్యగారు ఫౌండేషన్ స్టోన్ వేశారు. కాని బడ్జెటులేదని పెండింగులో పెట్టారు. దానిని తొందరగా మంజూరు చేసేటట్లు చూడాలని కోరుతున్నాను. చిన్న చిన్న తాలూకాలలో కూడా ఈనాడు 30 బెడ్స్, 100 బెడ్స్ ఆసుపత్రులు పెడుతున్నారు. కాని మా తాలూకాలో 10 బెడ్స్ ఆసుపత్రి కూడా లేదు. దానికి ఫౌండేషన్ స్టోన్ కూడా వేయడం జరిగింది. చెన్నారెడ్డిగారి టైంలో 25 వేలు పెట్టి మంజూరు చేశారు. బస్సుస్టేషన్, ఆసుపత్రి విషయం వీటిని ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని త్వరలో డబ్బులు మంజూరుచేసి, పనిని ప్రారంభించవలెనని, దానివల్ల పేదప్రజలు పడుతున్న బాధలల్లో కొన్ని తగ్గుతాయని మనవి చేస్తున్నాను. ఈ పనులైనా చేయకపోతే అక్కడి ప్రజలకు మేము ఏమి చెప్పుకోవలసి వుంటుందో మమ్ములను ఏమి అంటారో తమరికి తెలియని విషయం కాదు. చెరుకు పండించు రైతులకు గిట్టుబాటు ధరలేక, చేసిన ఋణాలను తీర్చుకోలేకపోతున్నారు. మాలు ఆమ్మినప్పటికి, రైతులకు ఇంత వరకు డబ్బులు యాజమాన్యం యివ్వలేదు. వాళ్ళు ఎక్కడినుండి బకాయిలు తీర్చుకుంటారు? జీవనం ఎట్లా గడవాలి? ఖండసారి మగర్ ఫ్యాక్టరీలు దౌర్జన్యం చేస్తున్నాయి. కొన్నివేల ఎకరాలలో చెరకు పండిస్తున్నారు. గిట్టుబాటు ధరలేక మా తాలూకా మారేపల్లి ప్రజలకు చాలా బాధాకరంగా వుంది 2-3 నెలలు అయినా చెరకు అమ్మిన రైతులకు డబ్బులు ఇవ్వలేదు. ధర వచ్చు వరకు నిలువ చేసుకొనేటందుకు తగిన సదుపాయం లేదు. వారి గిట్టుబాటు ధరకు ప్రభుత్వం తగు చర్యలు వెంటనే తీసుకోవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

కరెంటు దొంగతనంగా డైరెక్టుగా కనెక్షన్ తీసుకొని కొంతమంది వాడుకుంటున్నారు. ఎవరూ గమనించినట్లు లేదు. మన ప్రభుత్వము చర్య తీసుకోకపోతే ఎట్లా? సంబంధించిన మినిష్టరు ఖండసారి ఫ్యాక్టరీలపై చర్య తీసుకోవలెనని కోరుతున్నాను. ప్రజలకు ఎంతో అన్యాయం జరుగుచున్నది. సంవత్సరం పొడవునా బకాయిచేసి డబ్బులు పెట్టి ఎరువులుకొని, పైరుకు పెట్టి, వంటను వండిస్తే ధాన్యాన్ని అడిగే దిక్కులేదు. గిట్టుబాటు ధరలేదు. సక్రమమైన పద్ధతిలో నడవాలి. ధర రు. 185 లు వుండంచే రశీదులో రు. 185లు చూపి, చేతికి రు. 65 లు ఇవ్వడం

జరుగుచున్నది. ప్రభుత్వ చక్కెర ఫ్యాక్టరీలకంటే ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలు టన్ను ధర తక్కువగా అనగా రు. 70-80 లకు మాత్రమే తీసుకొంటున్నారు.

ప్రభుత్వము భూమి తీసుకొన్న వాళ్ళకు డబ్బులు యివ్వడంలేదు. వాళ్ళు విడిచిపెట్టి కోర్టుకు వెళ్ళాలంటే కష్టముగా వుంది. ఎస్.ఆర్.పి. లోవల ఏమి అవుతున్నదో, ఏమి జరుగుచున్నదో తెలియదు. 20 సూత్రాల పథకము నక్రమంగా నడుస్తున్నదా లేదా ఎవరైనా చెక్ చేస్తున్నారా అంటే ఎవరూ చెక్ చేయడం లేదు. రంగారెడ్డి జిల్లాలోని తాండూరు, పరిగి చేవెల్ల ఈ ప్రాంతాలలో చెక్ చేయడం సరిగ్గా లేదు. వికారాబాదు రైతులు మోటార్లను కొన్నారు. కాని అక్కడ కరెంటు లేదు. ప్రజలు కోవరేటివ్ బ్యాంకులనుండి లోన్సు తీసుకొని, కరెంటు లేనందువల్ల ఇటు మోటార్లను వాడుకోలేక, అటు లోను తీర్చుకోలేని పరిస్థితిలో వున్నారు. అందుచే పంటలు పండించే స్థితిలో అక్కడ రైతులు లేరు. కరెంటు వచ్చినట్లయితే 600 బావుల క్రింద మారేపల్లెలో మోటార్లు నడుపుటకు వీలుంటుంది. ప్రభుత్వము దీనిని దృష్టిలో పెట్టుకొని కరెంటు వచ్చేదానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తూ, ఈ అవకాశ మిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి:— అధ్యక్షా, ఓటీ ఆన్ ఎకౌంటు అనేది బడ్జెటు సెషన్ లేకుండా, అసెంబ్లీ ఎన్నిరోజులు అనే విమర్శ లేకుండా శాననసభ సాంప్రదాయాన్ని నాశనము చేసుకొంటున్నారు. రాజ్యాంగమంతా అధ్యక్షతరహా పాలనకే మనం తోడ్పడుతున్నాము.

ఇపుడు మనము యీ రాజ్యాంగంలోని ఫెడరల్ సిస్టమ్‌ను కాలరాచినాము. ఇపుడు ఆంధ్రప్రదేశ్‌లో ఒకటే కనపడుతోంది. అదేమంటే మనం అంతా కూడా ఇందిరాగాంధీ చేతుల్లో ఉన్నాము. ఇపుడు కాంగ్రెసు-ఐ పార్టీలోనే గట్టి నాయకులు లేరు. ప్రధానమంత్రి ఇందిరాగాంధి ఏమోమో చెబుతూఉంటే ఆమె కనుసైగలమీదనే యీ రాష్ట్రం నడుస్తున్నది. ఈ రాష్ట్రానికి సిమెంటుమీద, ఇనుము వంపిణీమీద ఏమీ అధికారంలేదు. వంచదార మిల్స్‌మీద ఏమీ అధికారంలేదు. రైతులు ఏమో ఉద్యమాలు చేస్తున్నారు. వారికి గిట్టుబాటు ధర ఇస్తామని మీనే ముఖ్యమంత్రులు చెన్నారెడ్డిగారు, తరువాత అంజయ్యగారు యివుడు భవనం వెంకట్రామ్‌గారు అంటున్నారు. కాని ఆచరణలో ఏమీ చేయలేరు. ఎందుకంటే యీ నాయకులంతా యీ ప్రభుత్వం నడుపుతూ కూడా మేము ఏమీ చేయలేము. అంతా భారత ప్రభుత్వం నుంచే ఆదేశాలు రావాలి, ఇందిరాగాంధిగారి ఆదేశాలు కావాలి అంటున్నారు. రైతులకు 150 రూపాయలు, 180 రూపాయలు ధాన్యానికి గిట్టుబాటు ధర యివ్వాలని చెప్పామని యీ నాయకులు అంటున్నారు, కాని ఇందిరాగాంధి ఆ మాట చెప్పలేదు. ఇట్లా వీరు యీ ఫెడరల్ వ్యవస్థను నాశనం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో

6.20 p.m.

యీ రాజ్యాంగ వ్యవస్థ ఏమి బాగుపడుతుంది? ప్రక్క రాష్ట్రం పుదాసును తీసుకున్నా, బెంగాల్‌ను తీసుకున్నా వారు ఎంతో అభివృద్ధి చెందారు. ఎందుకంటే ఆ రాష్ట్రాలలోని నాయకులకు డిమాండు చేసే శక్తి ఉంది. కాని ఆ శక్తి మనరాష్ట్ర నాయకులవద్ద లేదు ఏదో రీజినల్ పార్టీ వస్తుందని అంటున్నారు. ఆ రీజినల్ పార్టీ బాగా పనిచేస్తుందని ప్రజలు అనుకుంటున్నారు. ఇపుడు యీ ధరలు విషయం ఆలోచిస్తే టమోటో 30 పైసలు కిలో ఉంది. ఉల్లిగడ్డ 150 పైసలు ఉంటున్నది. ఇట్లాగే పసుపు 200 రూపాయలు క్వింటాల్ ఉండేది, యిపుడు 150 రూపాయలు అయినది. ఇట్లాగ కొనుగోలుదారుకు చవకలో దొరకకపోయినా ఉత్పత్తి చేసేవానికి మాత్రం గిట్టుబాటు ధర లభించడంలేదు. ఈ విషయం విచారణ చేసేది ఎవరు? ఇపుడు బడ్జెటు డిస్కషన్ జరుగుతూ ఉంటే యిక్కడ మంత్రులు ఎవరూలేరు. కాని ఇదివరకు నెహ్రూగారు పార్లమెంటు జరుగుతూ ఉంటే సిన్సియర్‌గా వచ్చి పార్లమెంటులో అప్పోజిషన్‌వారు ఏమి మాట్లాడుతారో పాయింట్ల కోనము ఎదురు చూసే వారు ఇక్కడ మాత్రం యిపుడు అంతా కేర్‌ఫ్రీగా ఉంది. ప్రతిపక్షమువారు ఏమి చెప్పినా చెప్పుకోండి, మేము కి సేది మేము చేస్తాము అంటున్నారు. ఇపుడు మన రాష్ట్రంలో రైతాంగం ఇతర రాష్ట్రాలకంటే కూడా ఎక్కువమంది ఉన్నారు. అంటే 100 కి 80 మంది ఉన్నారు. వేరే రాష్ట్రాలలో అయితే 100 కి 50 మంది మాత్రమే ఉన్నారు. అటువంటి పరిస్థితులలో మన రాష్ట్రములో రైతులకు ఏమీ చేయకపోతున్నారు ఉదయం ప్రశ్నల సమయంలో ఏ.పి. మెగ్నీషియం కార్బైడ్ కంపెనికి 8 కోట్ల రూపాయలదాకా ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటువారు రాయితీ ఇచ్చారు. ఈ రాయితీలు రైతులకు యిస్తున్నారా? లేదు. ఇపుడు భారత ప్రభుత్వంలో మంత్రి రావు బీరేంద్రసింగ్ ఏమి అంటున్నారంటే ఉల్లిగడ్డ రైతులకు ఇచ్చేది ఏదో యిచ్చాము. ఇంక ఏమీ ఇవ్వలేము అన్నారు. ఈ వంటలు చెడిపోనంతగా వండించుకుంటే మంచిది అని సలహా యిచ్చారు కేంద్రమంత్రి రావూ బీరేంద్రసింగ్‌గారు. ఇపుడు యిక్కడ మంత్రులేమో యీ గిట్టుబాటు ధర నిర్ణయించడం అంతా కూడా కేంద్రప్రభుత్వం వారి చేతుల్లో ఉందంటున్నారు. ఈ కాంగ్రెసు-ఐ పార్టీలోని ఎం.ఎల్.ఏ.లు కూడా ఈ విషయంలో ఏమీ చేయలేకపోతున్నారు. యు.ఎస్.ఏ., యూ.కె. దేశాలలో అయితే యీయీ రైతులకు వారు ఏమయినా ఎక్స్‌పోర్టు చేస్తే వారికి సబ్సిడీ యిస్తున్నాయి. అటువంటిది భారతదేశంలో జరగదు సరిగదా యిక్కడ రైతులు ఎక్స్‌పోర్టు చేస్తేదానిమీద ఎక్సయిజ్ డ్యూటీ వేస్తున్నారు. ఇండస్ట్రియల్ గూడ్సుకు అయితే ఎక్స్‌పోర్టు చేసినదానికి సబ్సిడీ యిస్తున్నారు.ఇపుడు మన భారతదేశంలో గత సంవత్సరం 1978-79 లో ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్టు చేసిన గూడ్సుకు 858 కోట్ల రూపాయలు సబ్సిడీ సగదుగా యిచ్చారు. కాని యీ ఆహార ఉత్పత్తిని చేసే రైతులకు ఏమీ యిచ్చారు? 8 కోట్ల రూపాయలు యిచ్చి ఆ మొత్తంకంటే ఎక్కువ యివ్వలేమంటు

న్నారు. దీనికంతటికీ కారణం కావటలిస్టు మైండుగల గవర్నమెంటు సెంటర్‌లో ఉండడమే.

ఈ కాంగ్రెసు గవర్నమెంటు 30 సంవత్సరాలనుండి యీ దేశాన్ని పరిపాలించిన తరువాత కూడా బిర్లాలు, తాతాలు మొదలైన కేపటలిస్టుల చేతులలో నడుస్తున్నది. ఈ కావటలిస్టులు ఎట్లాగు చెబితే అట్లాగు యీ వస్తువుల మీద డ్యూటీలు కేంద్ర ప్రభుత్వం వారు వేస్తున్నారు. ఇకపోతే సిమెంటు స్కాండిల్ విషయంలో బాగారెడ్డిగారిని వట్టేశారు. నువ్వే చేసావు కదండ్‌దార్ అంటున్నారు. నిజమే యీ స్కాండల్ జరిగింది. సిమెంటు బస్తాలు దొంగ మార్కెటులో అమ్ముడుపోయాయి. కాని అవి దొంగమార్కెటుదారుల చేతుల్లోకి ఎట్లాగుపోయాయో తెలియదు. అక్కడ మద్రాసులో సిమెంటుకంట్రోలర్ ఉన్నారు. కాని యీమంత్రిగారి చేతులలో ఆసిమెంటువంపిణీ లేదుకదా: అక్కడ ఢిల్లీనుంచి అమ్మగారు బిడ్డా నువ్వు యివ్వు, కలక్టు చేయవలసింది చెయ్యి అని వారు చెప్పడం దానిమీద కలెక్టు చేయడం జరిగింది. సిమెంటు కుంభకోణం ఆ విధంగా జరిగింది. ఇకపోతే యీ కాటన్ మీద ఎంత ఎక్సయిజ్ డ్యూటీ వేస్తున్నారో గమనించాలి. ఒక టన్ను కాటన్ విదేశాలకు వంపితే దానిమీద 2,500 రూపాయలు డ్యూటీ క్రింద వేస్తారు. అదే విధంగా వేరుశనగమీద కూడ టన్నుకు 1500 వేస్తారు. అంటే ఏ నరుకు అయిన రైతు పడించే నరుకుమీద డ్యూటి వదుతోంది. కాని ఇండస్ట్రియల్ గూడ్స్‌మీద మాత్రం నబ్సిడీ యిస్తున్నారు. ఈ డ్యూటీని పడకుండా రైతులకు లాభం చేకూర్చేందుకు యిక్కడ మంత్రులు ప్రయత్నం చేయగలరా: ఇవ్వడు పిగ్మీస్ చీఫ్ మినిస్టర్సు ఆ పని చేయలేరు. ఇదివరకూ చెన్నారెడ్డిగారిని సి. ఎం. గా చేసారు. ఆయనను దించేసారు. తరువాత అంజయ్యగారిని సి. ఎం. గా చేసారు. ఆయనను కూడా దించేసారు. ఇపుడు శ్రీ భవనం వెంకట్రామ్‌గారిని కూడా తీసి వేస్తారని వదంతులు ఉన్నాయి. కొత్త పార్టీలు వస్తున్నాయి. అందువల్ల యీ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతున్నది. ఇది పనిచేసే ప్రభుత్వమేనా. తరువాత నేను ఆంధ్రపత్రికలో పడిన ఒక పేపర్ న్యూస్ చదువుతున్నాను. ఇదివరకు శ్రీభవనం వెంకట్రామ్‌గారుకూడా విద్యాశాఖామంత్రిగా పనిచేసినవారే. ఆయన ఎట్లాగు చేసారో అందరికీ తెలుసు. పేపర్లో ఏమి వ్రాసారంటే బజారులో 10వ తరగతి లెక్కల పేపర్లు రేపు 27వ తేదీన జరగబోయే పరీక్షకి అమ్మకానికి ఉన్నాయి.

Sri B. T. L. N. CHOWDARY : Newspaper should not be quoted and should not be read on the floor of the House. It is not a document at all. I insist upon a ruling.

శ్రీ పి. జనార్దనరెడ్డి : ఇది ఆంధ్రపత్రిక. 27వ తారీఖున లెక్కల పరీక్ష జరుగుతుంది. ఆ పేపరు బజారులో అమ్మకోడానికి వచ్చినది. ఇది మొన్ననే వదలి 6.30p.m.

పెట్టిన భవనం వెంకట్రామ్‌గారి పోర్ట్‌ఫోలియో. మనం ఎక్కడ ఉన్నామనేది మనవి చేస్తున్నాను. ఈ భవనం వెంకట్రామ్‌గారు యిదివరకు ఏమి చేశారు? ఎక్స్‌పెండిచర్ ఆన్ ఎడ్యుకేషన్. 1975లో 22 వర్సంట్ మనం ఖర్చుపెడితే 80-81లో 20 వర్సంట్ ఖర్చు పెట్టాము. వారు ఆ పోర్ట్‌పోలియో ఎంత తీర్చిదిద్దారో చూడండి. మన రాష్ట్రం 74-75లో భారతదేశంలో విద్యలో 16వ స్టేజ్‌లో ఉంటిమి. భవనం వెంకటాద్రిగారు వచ్చిన తరువాత 11వ స్టేజ్‌కి దిగజారి పోయింది. ప్రైమరి ఎడ్యుకేషన్ చాల ముఖ్యమైనది. అప్పుడే ఎనౌన్స్ చేశారు. పిల్లలకు ఉచితమైన విద్య అని. ప్రైమరి ఎడ్యుకేషన్ మీద ఎంత ఖర్చు పెడుతున్నాము? 1975లో 45 వర్సంట్ ఖర్చు పెట్టినది. 80-81లో 36 వర్సంట్‌కు దిగజారిపోయింది. భవనంగారి చేతిలో మిగతా మంత్రుల చేతిలో ఈ శాఖలు బాగుపడతాయా? డ్రాప్ అవుట్స్ భవనంగారి చేతిలో 64 వర్సంట్‌కు పెరిగింది.

జైల్ మాన్యుయల్ ప్రకారం ఒక వ్యక్తికి 685.5 గ్రామ్స్ ఆహారం కావాలి. మనిషి జీవించడానికి కనీసం తిండి 685. 5 గ్రామ్స్ కావాలి. మనదేశంలో 585.8 గ్రామ్స్ దొరుకుతున్నది. 20 కాలరీస్ మనం తక్కువ తింటున్నాము. మనది వ్యవసాయ రాష్ట్రం. ఆంధ్రదేశం అంటే రైతులకు పెట్టినదిపేరు. వ్యవసాయానికి పెట్టినది పేరు. జైలులో ఉన్నక్రిమినల్స్ కన్న తక్కువ దొరుకుతున్నది. ఇది నత్యము. దీనిని యింప్రూవ్ చేసేది ఎట్లా? దీనికి ఏమైనా వున్నదా? జనాభా పెరుగుతున్నది. వంట తగ్గుతున్నది. ప్రాజెక్టుల మీద ఎక్స్‌పెండిచర్ ఎక్కువ అవుతున్నది. పోచంపాడు ప్రాజెక్టు నెహ్రూగారి టైమ్‌లో 75 కోట్ల ఎస్టిమేషన్‌తో పునాదులు వేసుకొన్నాము. ఇప్పుడు రు. 500 కోట్ల దాకా పోయింది. దానిలో నగభాగం మన వాళ్ళకే పోయింది. వారి పార్టీ వారే యిక్కడ ఎన్నో విషయాలు చెప్పారు. Corruption is eating away onr entire money and planning. దానిని కర్‌ప్టైల్ చేసే దానికి ఈ పార్టీ అయితే పనికిరాదు. ప్రజలనుంచి ఓట్లు తీసుకోవచ్చు. ఆ తాహతు వున్నది. ప్రజల ఓట్లకు సంబంధించి ఆ మానిప్యులేషన్ స్కీములుగాని ఈ దేశాన్ని బాగు చేయలేము. కంపల్సరిగా వారు రిట్రైర్ కావాలి. బంగ్లాదేశ్‌లో వచ్చినట్లుగా వీడైనా వస్తే సంతోషిస్తాము. రైతుల గతి ఏమి అవుతున్నది? 1975-79 దాకా Fertilizer consumption on average growth -21 వర్సంట్ ఉండేది. 21 వర్సంట్ ప్రతి సంవత్సరం పెరిగేది. ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చినాక ఈ మూడు సంవత్సరాలలో 5 వర్సంట్‌కు దిగజారిపోయింది. రైతు కొనలేకపోతున్నాడు. మూడు సంవత్సరాలలో ఫర్టిలైజర్ మీద ధర పెంచారు. గ్రామాలలో ఫర్టిలైజర్ వాడకం చాల తక్కువ అయిందని మనవి చేస్తున్నాను. మార్జినల్ ఫార్మర్స్ సంఖ్య పెరిగిపోయింది. రైతు కూలీల సంఖ్య పెరిగిపోతున్నది. పావర్టీ అల్లెవియేషన్ ప్రోగ్రామ్ ఎక్కువ అయిపోతున్నది. గ్రామాలలో మిగిలింది ఏమిలేదు. ఉన్న భూములు అన్నీ

అమ్మకోవడం జరుగుతున్నది. లాభం లేకుండా పోతున్నది. మార్జినల్ ఫార్మర్స్ సంఖ్య పెరిగిపోతున్నది. ప్రభుత్వం యిచ్చిన లెక్కల ప్రకారమే 10 ఎకరాలకు మీద ఉన్న భూదానందుల భూములు 54 వర్సంట్ గత 8 సంవత్సరాల నుంచి కల్టివేట్ చేయడంలేదు. ఎందుకు కల్టివేట్ చేయడంలేదు? 10 ఎకరాలు ఎక్కువ ఉన్న జమిందారు భూములు 54 వర్సంట్ దున్నడం లేదని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి 1979 80 సంవత్సరం గోధుమ పంట 10 టన్నులు. 81-82 నాటికి 6 వేల టన్నులకు అది దిగిపోయింది. నాలుగువేల టన్నుల గోధుమ పంట తగ్గిపోయింది. జవార్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ముఖ్య పంట. 18 లక్షల టన్నుల పంట ఉంటే 10 లక్షల టన్నులకు దిగజారిపోయింది. 6 లక్షల టన్నుల పంట తక్కువ అయింది. గ్రౌండ్‌నట్ 79-80లో 11 లక్షల టన్నులు వండింది. 80-81లో 8 లక్షల టన్నులు వచ్చింది. 8 లక్షల టన్నుల పంట తక్కువ అయిపోయింది. కాస్టర్ - 43 వేల టన్నుల నుంచి 24 వేల టన్నులకు దిగిపోయింది. చిల్లీస్ 1,75,000 టన్నులు ఉంటే 1,49,000 టన్నులకు దిగజారిపోయాము. వ్యవసాయంలో యిట్లా దిగజారిపోయాము. ఎడ్యుకేషన్‌లో అట్లా దిగజారిపోయాము. అవినీతికి చెప్పేదిలేదు. అవినీతి పరాకాష్ట అయింది. లాండ్ గ్రాబర్స్, మని గ్రాబర్స్ దాకా మొదలు అయింది. మంత్రి మాట్లాడినట్లు అనుమానం వచ్చినది. ఈ మంత్రి ఏదో తీసుకొని మాట్లాడినారు అని అట్లా ప్రజలకు అనుమానం కలిగించే లాగా తయారై పోయినాము. నిజామాబాద్‌లో డాక్టర్ ఫామిలి అంతా చంపబడినారు అంటే చాల విచారకరం. పోయిన నెలలో శ్రీనివాసుల్ రెడ్డిగారిని బస్సులో నుంచిదించి చంపడం జరిగింది. వరంగల్‌లో ఎన్‌కౌంటర్స్ పేరుమీద యువకులను చంపడం జరుగుతున్నది. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడం లేదు. నిజాంవలిగారు మాట్లాడినప్పుడు చాల సంతోషం అయింది. వారు యింతవరకు మంత్రిగా ఉండిరి. చాల మంచిపేరు ఉండినది. నిన్నకూడ లా అండ్ ఆర్డర్ పరిస్థితి గురించి గంభీరమైన ఉపన్యాసం చేశారు. దేశం దిగజారిపోతున్నది.

I request the Congressmen to note his lecture. దానిలో ఎంతో ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. వాటిని పాటించాలి. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తున్నది అంటే ఏమీ లేదు. ప్రొద్దునే మీరు విన్నారు. నైజాం నవాబ్‌కు 800 ఎకరాలు ధారాదత్తం చేస్తాము అంటున్నాము. లాండ్ సీలింగ్ అమలు చేసిన విషయం మీకు తెలుసు. మా భూములు కూడ ప్రభుత్వమునకు అవ్వ జెప్పకున్నాము. 40 ఎకరాలు, 50 ఎకరాలు ఉన్న రైతులు లాండ్ సీలింగ్‌లో వచ్చారు. అధికారులు పోయి వారిని యిబ్బంది పెట్టారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం,

ఇందిర ప్రభుత్వం అన్నారు. నైజాం నవాబ్‌తో యివ్వటికే కాదు. వెనుకటికి జె ఎస్. చౌదరి వచ్చినప్పుడు నైజాం నవాబ్‌కి నెహ్రూకు సంబంధాలు ఉన్నాయి. ఈ కుటుంబాలు రక్షణ చేస్తారు. వల్లభాయ్ పటేల్‌కు వ్యతిరేకంగా కూడ రక్షణ చేస్తారని అన్నారు. అప్పుడు వల్లభాయ్ పటేల్ గ్రూప్ వున్నారు, స్వామిజి ఉన్నారు. అది యిప్పుడు నిజం అవుతున్నదా కాదా అని మనవి చేస్తున్నాను.

6 40 p.m. **నిజాం** ఇంటరెస్ట్స్ మీరు ప్రొటెక్ట్ చేస్తున్నారని నేను ఆరోపిస్తున్నాను. ఆయనకు 300 ఎకరాలు యిస్తున్నారు. ఆయనేమీ రైతా? ఆస్ట్రేలియాలో లక్ష ఎకరాలు కొన్నాడని, పెద్ద ఫారమ్ పెట్టాడని తెలుస్తున్నది. వడ్రాలు, వైడూర్యాలు వున్న వారికి మీరు యింకా సహాయం చేస్తున్నారు. రైతులు, గ్రామాలలో బతికే చిన్నవారికి మాత్రం ప్రభుత్వం ఏమీ చెయ్యడంలేదు. అందువలన, యీ కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికలలో గెలవడం కష్టం. అది ఎయిత్ వండర్ అవుతుంది. జూన్‌లో ఎన్నికలు పెట్టమని, అదొక చాలెంజ్‌గా నేను మనవిజేస్తున్నాను.

श्री शिवलाल (कारवान) : अध्यक्ष महोदय वित्त मंत्री जी ने जो बजेट प्रसतुत किया है मैं उसका पुरी तरह समर्थन करता हूँ। और कूछ बाते आप के द्वारा सदन में रखना चाहता हूँ। विरोधी दल के कई नेताओ ने बहुत सी बातें कही है। मैं यह कहना चाहता हूँ कि हमारी सरकार ने २० पाईट प्रोग्राम अपने मैनीफेस्टो में बताया है और उसको पूरा करने के लिये गवर्नमेंट मेशिनरी की इनवालव किया जाए। हम चाहते है कि २० पाईट के अंतरगत आन्ध्र प्रदेश के प्रत्येक गांव के लोगा लाभ उठा सके। अब मैं आन्ध्र प्रदेश की राजधानी हैदराबाद नगर के सम्बन्ध में कूछ कहना चाहता हूँ। हैदराबाद नगर में एक कार्पोरेशन काम कर रही है। सडके चौडी की जारही है लेकिन जैसा काम होना चाहिये नहीं हो रहा है अगर आप हैदराबाद नगर के पिछडे इलाके चारमिनार की तरफ जाएँ तो मालूम होगा कि यह हिस्सा बहुत ही कन्जस्टेड है। वहाँ के लोगों को किसी प्रकार की सुविधाएँ हासिल नही हैं। बिजली ड्रेनेज पानी की सुवीधाएँ नहीं है। बजट में जो प्राविजन कार्पोरेशन के लिए रखा गया है वह नाकाफी है। इस में इज़ाफ़ा होना चाहिए आप जानते है कि ग्राम वासियों और नगर वासियो के हालात अलग अलग होती है। अपनी हालत को सुधारने के लिए गाव गाव से लोग नगर में आ रहे है और यहाँ की आबादी बढती जारही है। इसके कारण कार्पोरेशन का काम बढता ही जाता है। जहाँ तक पानी का मामला है अब हैदराबाद नगर में थोडे से समय के लिए ही पानी है। गोलकुडा और कारवान में तो पानी के प्रेशर का प्राबलम है। वाटर वर्क्स वाले नल तो लगा देते है लेकिन नलों में पानी नहीं आता वाटर वर्क्स वाले बिल तो बराबर देते हैं। पानी मिले या न मिले लेकिन टयरिफ तो बढा देते है।

बिजली

बिजली ६ बजे के बाद वोल्टेज कम हो जाता है। हमारे ट्रांस्पोर्ट का हाल यह है कि जब कभी भी जनता की तरफ से कोई छोटी बात भी हो जाती तो कंडक्टर

या ड्राइवर्स सडक पर गाडियां ठहराकर ट्राफिक को जाम कर देते हैं। एक हफता पहले आप ने देखा होगा कि नामपल्ली से लेकर असेम्बली तक पूरी सडक जाम करदी गई। कर्मचारी अपने अपने दफ्तरो को समय पर नही जा सके। इससे कितना नुकसान हुआ होगा आप अदाजा लगा सकते है। आर. टी. सी. का यह पोजीशन हैदराबाद ही नही बल्कि सारे आध्र प्रदेश में है। कितने ही लोग समय पर अपने अपने मकान को नही जा सकते। शहर मे राशन कार्ड का डिस्ट्रीब्यूशन सिसटम गलत है। एम. एल. ए. भी सिफारिश करते हैं तो कार्ड देने के लिए एक्शन लिया जाता। शहर में आज हजारों लोग बगैर राशन कार्ड बिलाक से गल्ला खरीद कर जिन्दगी गुजार रहे है। मैं इस सम्बन्ध मे एक सूचना देना चाहता हूँ कि जिस तरह दूसरे कामो के लिए फ्लाईग स्कवाड रखा गया है उसी तरह सिविल सफ्लाईज में भी एक स्पेशल सेक्शन खायम् किया जाए और यह देखा जाए कि शहर मे जितने गरीब लोग है उन के पास कार्ड है या नही। अखबारो मे बहुत सी सतोश दिलाने वाली बाते पढते तो है लेकिन काम कूछ भी नहीं होता। इसमें जो बलाक मार्केटिग चल रही है उसे खतम करना चाहिए।

हिंदी के लिए श्री अजय्या ने एकाडमी तो बनाई लेकिन इसके लिए कितना बजेट है और यह काम किस तरहा चल रहा है मालूम नही। इसके लिए एक खास बजट बनाना चाहिए। धन्यवाद।

6.50 p.m.

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ : (మిర్యాలగూడ) అధ్యక్షా, నవ యందు పెట్టిన వోట్-ఆన్-ఎక్కౌంట్ బడ్జెటు రైతాంగానికి సంబంధించి కాని విద్యా విషయంలో కాని శాంతిభద్రతల విషయంలో కాని ప్రజల వాస్తవమైన వాంఛలకు, సమాజంలో పరిస్థితులకు ప్రతిబింబంగా కనిపించడంలేదు. నాగార్జునసాగరు ఆయకట్టులో వందల కోట్లు ఖర్చుచేసి నిర్మించినప్పటికి ఈ నాటికి కూడా కాలువ చివరి భూములకు నీళ్ళు అందడంలేదని అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. చెన్నారెడ్డిగారి కాలంలో రైతులు ఆందోళన చేసిన సందర్భంగా దీనిని పూర్తి చేస్తామని వాగ్దానం చేయడం కూడా జరిగింది. ఆక్కడ కరువు నిధులనుంచి 20 స్కీములు ప్రారంభించారు. మొత్తం 75 స్కీములు ప్రారంభిద్దాం అన్నారు. దురదృష్టకరం. మూడు మంత్రి వర్గాలు మారడం మూలంగా ఆ సమస్యను అట్లాగే పేరుకోపెట్టారు. ఆయకట్టు క్రింద 40వేల ఎకరాలు నీరు పారకుండా కరువు కాటకాలతో ఉంటే ఆక్కడ ఒక కారు కూడా సేద్యం చేసుకోడానికి సాధ్యంకాని పరిస్థితి ఏర్పడింది. ఇది చాలా క్లిష్ట మైన సమస్యగా రైతాంగం ఆందోళన చెందుతున్నారు. వెంటనే బడ్జెటులో దీనికి సంబంధించి ప్రొవిజన్ చేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సంవత్సరం 800 క్రొత్త స్కూల్సు తెరుస్తామని బడ్జెటులో చెప్పారు. విద్యాశాఖమంత్రిగారు ఒక

విషయం ఆలోచించాలి. నా లెక్క ప్రకారం, ప్రతి సమితి ఏరియాలోను, నల్గొండ జిల్లానే తీసుకుని చూస్తే, 40 మంది టీచర్లకు తక్కువ కాకుండా వేయవలసి ఉంటుంది. ఆ విషయం పట్టించుకోకుండా, ఇప్పుడున్న స్కూల్సుకే లెక్కల టీచరు ఉంటే ఇంగ్లీషు టీచరు లేక, ఇంగ్లీషు టీచరు ఉంటే లెక్కల టీచరు లేక, విద్యార్థులకు సరైన విద్య అందించలేని పరిస్థితులలో కొత్త స్కూల్సు విషయం మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. మన విద్యా విధానం కాపీ కొట్టే విధానంగా తయారైంది. రోడ్ల విషయంలో, మేము చెప్పినవి కొన్ని ప్రారంభం చేసారు కాని వాటిని పూర్తి చేయలేదు. ప్రజల ఇబ్బందిలో ఏమీ మార్పు లేదని చెబుతున్నాను. ఈ విషయాలు ఆలోచించాలి. ప్రజా పంపిణీ విధానంలో 20 సూత్రాల కార్యక్రమం క్రింద కొత్తగా ఏదో చేస్తున్నామని అన్నారు. నల్గొండ జిల్లాలో ప్రజా పంపిణీ విధానంక్రింద రెండు నెలలకు ఒక కుటుంబానికి 200 గ్రాముల పామలిన్ నూనె ఇస్తున్నారు. దీనితో రైతుల కుటుంబాలు కాలం గడవగలవా అని ఆడుగుతున్నాను. ఈ పంపిణీ విధానం పట్టణాల్లో ఒక విధంగాను పల్లెలలో మరొక విధంగాను ఉంటున్నది. పట్టణాలలో ప్రజలు గందరగోళం చేస్తారు. తిరుగుబాటు చేస్తారనే భావంతో అక్కడ ఒక రకంగా ఉంది. పల్లెలలో ప్రజలు నిత్యావసర వస్తువులకై పడే ఇబ్బందులను గమనించేవారు లేరు. ఈ రకంగా చూడడం పక్షపాత వైఖరి తప్ప మరేమీకాదని అర్థం చేసుకోవలసి ఉంటుంది. శాంతిభద్రతల విషయం తీసుకుంటే మా నల్గొండ జిల్లాలోనే మా పార్టీ కార్యకర్తలను వ్యవసాయ కార్మిక నాయకులను రైతు నాయకులను 12 మందిని హత్య చేసారు. పొనుగోడులో హత్య జరిగింది. ఇద్దరిని హత్య చేసారు. మా జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరారెడ్డిని ఆగస్టు 15 నాడు తీరిబైట వంటరిగా పట్టుకుని హత్య చేసారు. మా తాలూకా రైతునంఘ నాయకుడు వ్యవసాయ కూలి నంఘ నాయకుడు శ్రీనివాసరెడ్డి నల్గొండలో పని ఉండి వస్తే బస్సుస్టాండులో హత్య చేసారు. పట్టపగలు ఉదయం తొమ్మిదిన్నర గంటలకు గొడ్డళ్ళతో నరికి హత్య చేసారంటే ప్రభుత్వం ఉందని అనుకోవాలా ? లేదని అనుకోవాలా ? ప్రతి బస్సు స్టాండులోను ముగ్గురు కానిస్టేబిల్స్ ఉంటారు. వారెక్కడకు పోయారు ? అంతకు ముందు కూడా హత్యలు జరిగాయి. వాటి విషయంలో జాగ్రత్త తీసుకుని నేరస్థులను గూండాలను శిక్షిస్తే ఈ సంఘటన జరిగేదికాదు. శ్రీనివాసరెడ్డి హత్యకు ముందు మిర్యాలగూడ తాలూకాకు సంబంధించిన రైతులు పోలీసు కేసులలో సాక్ష్యాలకు పోయినందుకు కోర్టు ఆవరణలోనే గూండాలు పట్టుకుని వివరీతంగా పోలీసుల ముందరే బాదారు. దెబ్బలు తింటూ కూడా రైతులు ఒక గూండాను పట్టుకుని పోలీసులకు అప్పగిస్తే వానిని జిల్లా కాంగ్రెసు-ఐ నాయకుడు శ్రీనివాసరావు బోక్యం చేసుకుని విడిపించారు. ఈ రకంగా మిర్యాలగూడ తాలూకాలో రాజకీయ హత్యా విధానం కొనసాగిస్తున్నారు. దీనిని ఏమి చేస్తారో, ఎంతవరకు పోతుందో తెలియదు. పొనుగోడులో రెండు హత్యలు చేసిన

తరువాత ఎవరు ఈ హత్యలకు నాయకత్వం వహించారో వారిని నమితి ఉపాధ్యక్షునిగా ప్రమోట్ చేసారు. రైతుల గడ్డివాములను తగలపెట్టారు. నేరస్తులను పోలీసులకు అప్పగిస్తే అంతా ఉల్టా చేస్తున్నారు.

పొనుగోడు హత్యా రాజకీయాలతో సంబంధము ఆక్కడున్న పోలీసులకు 7.00 p.m.
ఉందని ప్రజలు ఆందోళన చేయగా అక్కడున్న ఎస్.ఐ.ని బీబీనగర్‌కి బదిలీ చేశారు. మరల ఆ ఎస్.ఐ. మిర్యాలగూడెం ప్రాంతానికి వచ్చేశారు. ఆ ఎస్.ఐ హత్యాదారులతో విందులు విలాసాలు చేస్తున్నారు. ఎవరు ఏది చెబితే అది విని ఎదిరి వర్షమువారిని నిర్బంధించి యిబ్బందులపాలు చేస్తున్నారు.

CHAIRMAN : Now the House stands adjourned to meet again at 8.30 A.M. on Monday, the 29th March, 1982.
(The House then adjourned to meet again at 8.30 A.M. On Monday, the 29th March, 1982.)

re. : (3) New distribution policy relating to essential commodities in rural areas.

ఆర్డర్సు యివ్వాలని కోరతున్నాను తరువాత గ్రామాలకో యిచ్చిన సరుకులతో 100 కిలోలకు డిపోలకు చేరుకునేసరికి 90 కిలోలు బస్తాకు ఉంటూ 10 కిలోలు తక్కువ క్వాంటిటీ వస్తున్నది ఈ విధంగా జరుగుతున్నందువల్ల మాకు డిపోలు వారు తక్కువ తూకముతో సరుకులు యిచ్చినా వారిని మేము ఏమీ అడగలేకపోతున్నాను. ఈ మిస్చీఫ్ డీలరు చేస్తున్నాడో లేక గోడౌన్సులో జరుగుతోందో అర్థం కావడంలేదు. అందువల్ల డిపోలకు సప్లయి చేసే బస్తాలు క్వింటాల్‌కు, క్వింటాల్ ఉండాలని ఆ విధంగా సరుకు సప్లయి అయ్యేట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పంచదార, గోధుమలు బస్తాలు సరియగు తూకంలో అందేట్లు చూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి :- ఇపుడు దాదాపు 8 మంది సభ్యులు ఈ నిత్యావసర వస్తువుల పంపిణీ విధానంపైన మాట్లాడినారు. ఏదైనాగాని యిందులో బ్లాకుమార్కెటింగు, రేడల్వేషన్‌గాని చాలా ఆవకతవకలు ఉండే విషయాలపైన 1 1/2 సంవత్సరాల నుంచి సభ్యులకు తెలపని వివరాలు కూడా నాకు తెల్సుకునే అవకాశము కలిగింది. ఇపుడు పెద్దలు లచ్చన్నగారు కొన్ని విషయాలు చెప్పారు అవేమంటే ఈ రోజున పంపిస్తున్న సరుకు పంపిణీ కాకముందు సైంటిఫిక్ మార్జ్యాలు ద్వారా మార్పు చెంది తరువాతనే డిస్ట్రిబ్యూషన్ జరుగుతున్నట్లు శ్రీ లచ్చన్నగారు చెప్పారు. ఆయన చెప్పింది నిజమే. అమెరికాలో తాళాలు వేయడానికి సైంటిఫిక్ పద్ధతులు అవలంబిస్తూ ఉంటే వాటిని మోసములో తీయడానికి కూడా సైంటిఫిక్ పద్ధతులు ఆవలంబించడం జరుగుతోంది. ఈ బ్లాకుమార్కెటీర్లు ఈ విధంగానే ఉన్నారు. దాదాపు 1½ సంవత్సరాలు అయి యీ పోర్ట్‌ఫోలియో తీసుకున్న తరువాత యీ నిత్యావసర వస్తువులు ప్రజలకు సరిగా అందజేయాలి అనేది బాధ్యతతో కష్టపడి రాత్రింబవళ్లు ఆలోచన చేసాను. దానికి ప్రభుత్వము వారికి అన్నివైపులనుంచి కూడా కోఆపరేషన్ కావాలి. ఇది కాంగ్రెసు ఐ వారు ఒక్కరే చేస్తారనే ఆనిపించుకోకుండా ప్రజలకు ఉపయోగపడే యీ పంపిణీని సరిచేయడంలో అప్పోజిషను వారు కూడా కలిసిరావాలి. ఇపుడు అప్పోజిషన్ వారు యీ కమిటీను గ్రామాలలో పిలవలేదని అంటున్నారు. అట్లా పిలవని పక్షంలో వారు కమిటీలు పిలవడంలేదని గవర్నమెంటుకు ఉత్తరాలు వ్రాసారా ?

శ్రీ సి జంగారెడ్డి :- నేను ఉత్తరం వ్రాసాను.

శ్రీ జి. వెంకటస్వామి :- తమరు ఒక్కరూ వ్రాసి ఉండవచ్చును.

శ్రీ గౌతు లచ్చన్న :- రాత్రింబవళ్లు యింత శ్రమపడి యీ పంపిణీ విషయం ఆలోచన చేసిన మంత్రిగారు యీ కమిటీలను ఎందుకు పిలవలేదు ? ఈ కమిటీ సమా

re. : (3) New distribution policy relating to essential commodities in rural areas.

చేశములు జరుగుతున్నాయా లేదా అనేది గవర్నమెంటు వారు ఎందుకు తెలుసుకోకూడదు ?

శ్రీ జి. వెంకటస్వామి :- ఇపుడు ముఖ్యంగా నేను మనవిచేసేది ఈ కొత్త పంపిణీ విధానం ప్రకారంగా గ్రామీణ ప్రజలకు ఏ విధంగా నిత్యావసరవస్తువులు సక్రమంగా అందజేయాలో ఆలోచన చేయాలి.

అధ్యక్షా, భారత దేశం నుంచి స్టేట్‌గవర్నమెంట్‌కు సరుకు ఎలా వస్తుంది, ఏ విధంగా అన్నారు. ఉన్న దానిలో మనం పంచుకోవాలి. ఈ రాష్ట్రానికి దాదాపు 42 వేల టన్నుల బియ్యం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఎలాట్‌మెంట్ వున్నది. 20 వేల టన్నుల మిగతా ఎలాట్‌మెంట్ వున్నది. కిరసనాయిల్ 42 వేల కిలో లీటర్స్ ఎలాట్‌మెంట్ వున్నది. పామోలిన్ ఆయిల్ నిన్నటి వరకు 2,900 టన్నులు ఉండేది. ఈ నెల 8,300 టన్నులు ఇచ్చారు. గోధుమలు దాదాపు 8 వేల టన్నులు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఎలాట్‌మెంట్ వున్నది 7-40 p.m

Shri Ashok Gajapathi Raju: What is the per-capita allotmen for all the commodities? You are just mentionlng big quantities. That is all.

శ్రీ జి. వెంకటస్వామి :- ఇప్పుడు ఉన్నది యిస్తాను. మిగిలినది తరువాత పంపిస్తాము. 9 మాసాల పైన అయిపోయింది సిటిలో ఉండే డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను మార్చి, ఫేయిర్ ప్రైయిస్ షాప్ వాడు పోయి ఎఫ్ సి.ఐ. గోడౌన్ నుంచి తీసుకు వెళ్ళాలి. ఎఫ్.సి.ఐ.లో ఉండే లంచగొండితనాలకు ఆగలేక బాధపడి 7, 8 రోజులు తిరగవంసి ఉండేది. వాటిని మొదలు స్టాప్ చేశాము. ఎసెన్షయల్ కమోడిటిస్ కార్పొరేషన్ స్థాపన చేసి ఫెయిర్ ప్రైస్ షాప్ వాడు గోడౌన్‌కు పోకుండా ఇక్కడ నుంచే మంచి బియ్యం తీసుకుంటాడు. కంప్లయింట్స్ ఉన్నాయి. వారు డబ్బును ఖర్చుపెట్టేవరకు వారికి మంచి బియ్యం దొరకేది కాదు ఆ సిస్టమ్‌ను మార్చివేసి ఎసెన్షియల్ కమోడిటీస్ కార్పొరేషన్ ద్వారా-హైదరాబాద్‌లో 9 సర్కిల్స్‌లో 9 గోడౌన్స్ ఏర్పాటుచేసి ఇక్కడ నుంచి ఫెయిర్ ప్రైస్ షాప్ కీపర్స్ తీసుకుపోవాలి షాప్‌లో ప్రతి వస్తువు ఆమ్మేటట్లు చేశాము 9 నెలల నుంచి నాకు కంప్లయింట్ చేశాము హైదరాబాద్ సిటీలో డిసెంట్రలైజ్ చేశాము అన్నమాట వారికి సక్రమంగ వస్తువులు యిస్తున్నాము. వితల్‌రెడ్డిగారు కిరోసిన్ దొరకలేదు అన్నారు, వారికి కార్డ్ తేదేమో లెజిస్లేచర్ సెక్రటరీగారికి చెపితే కార్డ్ యిస్తాడు.

re. : (3) New distribution policy relating to essential commodities in rural areas

కార్డ్ యిస్తే తప్పకుండా కిరోసిన్ దొరుకుతుంది. ఈ ఎక్స్‌పరిమెంట్ రోజులలోనే మొత్తం రాష్ట్రంలో ఉండే గ్రామ గ్రామా లో కార్డ్ ఇచ్చే సిస్టం అమలు చేయించాము కార్డ్స్ ద్వారా రేషన్ తీసుకొనే అధికారం ప్రతి పౌరునికి కలిగించే ప్రయత్నం చేశాము. కార్డ్స్ సిస్టం గ్రామాలలో పూర్తి అయిన తరువాత ఏదైతే సిటీలో చేసిన మాదిరిగా గ్రామాలలో కూడా ఎసెన్షియల్ కమోడిటీస్ అందించే ప్రయత్నం చేస్తాం. ఉదాహరణకు చిత్తూరుజిల్లా తీసుకుంటే ఎఫ్ సి ఐ. గోడౌన్స్ రేణిగుంటలో ఉండాయి. 70 మైళ్ళ దూరం పోవాలి. ఆఖరున ఉండే షాప్ కీపర్ ఎట్లా తీసుకు పోయేది ? ఫిజికల్‌గా పాసిబుల్ కాదు. వాడు ఎక్కడనో అమ్మి వెళ్ళిపోయేది అంతచేత ప్రజలకు అందేది కాదు. దాంకొరకు ఎసెన్షియల్ కమోడిటీస్ కార్పొరేషన్ సబ్ డివిజన్ తాలూకా లెవిల్ వరకు, మొత్తం రాష్ట్రంలో తీసుకపోయే స్టెప్ తీసుకొన్నాము ఎసెన్షియల్ కమోడిటీస్ కాలూకా లెవిల్ వరకు తీసుకుపోయే బాధ్యత మొదలు చేసి మొన్న ఉగాది పండుగరోజు నుంచి గ్రామాలలోకూడ కిసీసం రైసు, షుగర్, కిరోసిన్ అందజేయాలనే నిర్ణయంతో బయటపడ్డాము లచ్చన్నగారికి ఇతర సభ్యులకు దాని విషయంలోకూడ అనుభవం ఉండాలి దానిపైకూడ వారి సిహూ ఉండాలి. మేము హైదరాబాద్‌లో కూర్చుని మిర్యాలగూడలో ఏ క్రమంగా పోతోందో లేదో చూసే అవకాశం లేదు. దీనిని అమలు చేసే టందుకు అంపరు ప్రయత్నం చేస్తేకే అవుతుంది. క్రొత్త విధానం తీసుకువచ్చాము దీనిని ఎట్లా యింప్లిమెంట్ చేయాలి ఈ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఇండియాలో మేమే ప్రారంభం చేసినాము ఎక్కడా లేదని మనవి చేస్తున్నాను (యింటరప్షన్) కేరళ అంటే కడప, అనంతపురం, యింకాకలుపుకుంటే కర్నూలు జిల్లాల అంతలేదు అరుకోట్ల ప్రజలకు అందించాలి. ఇది గమనించండి మొత్తం దేశంలో చక్కెర డిస్ట్రిబ్యూషన్ మన సిటీలో కే కె జి లకు ఇస్తున్నాము. మినిమమ్ 2 కె. జి. లు పాలసీ ప్రకారంగా 5 కె. జి. వరకు యిస్తూ పోతున్నాము బొంబాయిలో, దిల్లీలో, మద్రాసులో యింతకంటె ఎక్కువ దొరుకుతున్నది అంటే నేను వచ్చేటందుకు సిద్ధంగా ఉన్నాను. స్వరాజ్యమ్మగారు చెప్పారు. జిల్లాలలో బ్లాక్ మార్కెటింగ్ ఒరుగుతున్నది వారికి సాయాలు జరుగుతున్నాయని వాటన్నిటిపైన మేము చర్యతీసుకుంటున్నాము అవి కూడా నేను ఫిగర్ యిచ్చాను ఇండియాలో ఏరాష్ట్రమునైనా చూపించమనండి. ఒక సంవత్సరంలోపల 5 కోట్ల పైన పట్టడం జరిగింది. ఇప్పటిదాకా మన రాష్ట్రంలో ఒక కోటి 80 లక్షల టన్నులు పట్టడం జరిగింది. పోయిన సంవత్సరం 5 కోట్ల 10 లక్షలవరకు సరుకును బ్లాక్ మార్కెటింగ్ నుంచి పట్టినాము.

శ్రీమతి ఎమ్ స్వరాజ్యం : పట్టిన కేసులలో రిజల్ట్ ఏమి అయింది ?

re : (3) New Distribution Policy relating to essential Commodities in the Rural Area.

శ్రీ జి. వెంకటస్వామి : జైలుకు పోయినారు. కావాలంటే లిస్టియిస్తాను, ఇప్పుడు ఎటువంటి సిద్ధాంతం ప్రకారం క్రొత్తసిస్టమ్‌ను యింప్లిమెంట్ చేసే దాకా పాంటిపోతున్న సమయంలో యిక్కడ డిస్కషన్‌ను పెట్టారు భారతదేశ ప్రభుత్వం రెండు రూపాయల షుగర్ యిచ్చినది.

శ్రీ గౌతు లచ్చన్న : గౌరవ మంత్రులు రాష్ట్రం మొత్తం, జిల్లా మొత్తం, తాలూకా మొత్తం మీదా క్వాంటిటి ఫిగర్ చెప్పుతున్నారు. ఎసెన్షియల్ కమొడిటీ, షుగర్ గాని ఏదైనా గాని పర్ హెడ్ ఎంత పడుతుందో ఆ లెక్క చెప్పమని గౌరవసభ్యులు కోరారు.

శ్రీ జి. వెంకటస్వామి : పర్ హెడ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎలాట్‌మెంట్ 425 గ్రాములు. పర్ హెడ్ కిరోసిన్ ఎంతో కాల్‌క్యులేషన్ కాలేదు. ఫ్యామిలికి రెండు లీటర్స్ స్టాట్యూటరిగా ఈ నెలనుంచి యింప్లిమెంట్ చేస్తున్నామని మనవి చేస్తున్నాను. రెండు లీటర్స్ కాకుండా యింకా మిగిలిపోతే యింకా ఎక్కువయిచ్చే అధికారం కలెక్టరు లకు యిచ్చాము.

శ్రీ గౌతు లచ్చన్న :- ఎ.ఐ.సి. కార్డ్స్ మీద కూడ 425 గ్రాములు ఇస్తున్నారా?

శ్రీ జి. వెంకటస్వామి :- ఎ.ఐ.సి కార్డ్స్ అని లచ్చన్నగారు చెబుతున్నారు. అది మాది కాదు. అది వేరే డిస్ట్రిక్ట్ కమిటి నిర్ణయం చేసుకున్నారు. చిత్తూరులో యిన్‌కం బేసిస్‌లో చేశారు.

శ్రీ గౌతు లచ్చన్న :- ఎ.ఐ.సి. కార్డ్స్ ఉండాలని కమిటిలో ఎప్పుడూ కూడా తీర్మానం జరగలేదు.

శ్రీ జి. వెంకటస్వామి :- ముందటికి ఎలా చేద్దామో కూచ్చుని మాట్లాడుకొని నిర్ణయం తీసుకుంటాము. చిత్తూరులో కమిటి యిన్‌కంబేసిస్ పై అని నిర్ణయం తీసుకొన్నారు. ఎందుకు యిట్లా చేశారని మేము కలెక్టర్‌తో డిస్కస్ చేశాము. అర్బన్ ఏరియాలో ఎక్కువ షుగర్ వాడుతారు. గ్రామాలలో ఎక్కువ షుగర్ వాడరు. గ్రామాల నుంచి సిటికి వస్తున్నది. వీరికి అవసరం ఉంటుంది వారు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతారు, వీరు కొంటారు. దానివల్ల బ్లాక్ మార్కెట్ ఎక్కువ అవుతున్నది. అందు చేత చేస్తున్నాము అన్నారు. మే నెల ఫస్ట్ నుంచి ప్రతి ఫామిలీకి సీలకు మినిమమ్ రెండు కే.జి.ల షుగర్ ఎలాట్‌మెంట్ యిచ్చి తీరాలనే నిర్ణయాన్ని నేను యిప్పుడు ఎవెన్స్ మెంట్ చేస్తున్నాము.

ఈ స్కీమును తీసుకున్నాం. ఇది కొత్తది. గవర్నమెంటు బడ్జెట్ నుంచి 7-50 p.m. ఇందుకు ఏమీ తీసుకోలేదు. ఇది కేంద్రప్రభుత్వం రిజిర్వ్‌బ్యాంకు ద్వారా 9 కోట్ల రు. లు ఎసెన్షియల్ కమొడిటీస్‌కొరకు గ్రాంటు చేయించింది. 500 ఫామిలీస్‌కు ఒక రేషన్‌షాపు

re. : (3) New distribution policy relating to essential commodities in rural areas.

అన్నారు సభ్యులు. మొత్తం 80 లక్షల షరేస్ పాపులున్నాయి మన దేశంలో అందులో 29 వేలు మన రాష్ట్రంలోనే వున్నాయి దీనికి సంబధించిన అధికారాలు సభ్యులకు యిస్తున్నాము. కమిటీలు వేస్తున్నాము. సభ్యులు చెప్పినట్లుగానే చేస్తాము. ఈ 9 కోట్లు గాక, కో ఆపరిటివ్ బ్యాంకును నుండి లోన్స్ తీసుకుంటున్నాము, కమర్షియల్ బ్యాంకు నుండి లోన్సు తీసుకుంటున్నాము. ఒక్కొక్క జిల్లాకు ఎంత అవసరముంటుందనేది ఆలోచించాము ఒక్కొక్క జిల్లాకు ఒక కోటిరు.లు అవసరముంటుంది. మొత్తం రాష్ట్రంలోని గ్రామాలన్నింటికి నిత్యావసర వస్తువులు పంపించాలని ప్రయత్నిస్తున్నాము. ఇందుకు దాదాపు పది వేల లారీలు అవసరం. ఆ విధంగా లారీలు బుక్ చెయ్యడం, ఉగాది నుండి ఇది అందజెయ్యడానికి ప్రయత్నించడం ప్రారంభించాము. ప్రతిచోట అందుతున్నది లేనిది తెలుసుకుంటున్నాను. వైర్‌లెస్‌తో రాత్రింబగళ్లు కలెక్టర్లతో మాట్లాడడం జరిగింది. చేరినవా లేదా ? చేరిన తర్వాత పంపకం సక్రమంగా జరిగిందా, లేదా అనే ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించుకోవడం జరిగింది. కమ్యూనికేషన్ సరిగాలేక, ఇంకా కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా ట్రైబల్స్‌కు చెందిన ప్రాంతాలలోకి పోలేదని తెలిసింది. కొన్ని చోట్ల లారీలు పోలేని స్థలాలు వున్నాయి అటువంటి చోట్ల బండ్లపై చేరవేస్తున్నామని తెలియజేశారు. రోజూ కలెక్టర్లతో నేను మాట్లాడుతున్నాను. తప్పకుండా పంపకం చేస్తామని వారు నాకు ఎన్యూరెన్సు యిస్తున్నారు. గట్టిగా దీనిని అమలుజరపాలనే ఉద్దేశంతో వున్నామని మనవిచేస్తున్నాను. ఇంక, 2 మిటీల విషయం. తమిళనాడులో వలెగాక, మనకిక్కడ ఒక హాండికాప్ వుంది, తమిళనాడులో సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంటుకు సంబంధించి పైనుంచి క్రిందివరకూ వున్న స్టాఫ్ అంతా యీ విషయానికి సంబంధించి పూర్తిగా బాధ్యత తీసుకుంటారు. ఇక్కడ మేము కలెక్టర్లకు అందజేస్తున్నాం; కలెక్టరు సివిల్ సప్లయ్స్ క్రింద వుండడు. జాయింట్ కలెక్టర్ కూడ సివిల్ సప్లయ్స్ హండో ఓర్‌లో వుండడు ఆయన తన దయాదాక్షిణ్యంతో సేవచేస్తున్నట్లుగా వుంది. అక్కడికి, వారిపై రాత్రింబగళ్లు మార్చొని, మా కమిషనర్‌ను, డైరెక్టరును పంపించి యీ స్కీమును ఇంప్లిమెంట్ చేయించడంకో వారికి ఇంటరెస్టు పుట్టించి కార్యక్రమం చేస్తున్నాం. ఇందులో సభ్యుల సహాయం కూడా చాలా కావాలి. ఇది ఒక సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంటు మాత్రమే చేయగలిగినది కాదు. నేను ముఖ్యమంత్రిగారినికూడా కోరాను- వేరే రాష్ట్రాలలో సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంటుకు 60, 70 కోట్లు ఉంటే నాకు ఆరు కోట్ల చిల్లర వుంది ఇప్పుడున్న స్టాఫ్‌తో యిది ఎట్లా చెయ్యగలం ? అందువలన, జిల్లా స్థాయిలో కమిటీలు అన్నప్పుడు రాజకీయ పార్టీలుకూడా సహకరించాలి, ఉత్తరం వ్రాస్తే సమాధానం యివ్వరు. మెంబర్ల పేర్లు సూచించమని వ్రాస్తువుంటాము. ఒక వారం రోజుల్లో గనుక వారి నుండి సమాధానం వస్తే మంచిది.

శ్రీ ఎం. ఓంకార్ :-పార్టీ శాఖలు వున్నచోట తప్పకుండా వెంటనే పేర్లయిస్తారు.

re. : (3) New distribution policy relating to essential commodities in rural areas.

శ్రీ జి. వెంకటస్వామి :- వున్నచోట నుండయినా వారం రోజుల్లో యిస్తే మంచిది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- గ్రామీణ స్థాయిలో కమిటీలు చాలా ఎఫెక్టివ్‌గా పనిచెయ్యడానికి అవకాశం వుంది. జిల్లా, తాలూకా స్థాయి కమిటీలు కూడా పనిచేస్తాయి, కాని అక్కడ బ్లాకుమార్కెట్ ఎక్కువ బరగకూనికి అవకాశముంది. కనుక గ్రామీణ ప్రాంతంలో మీరు చట్టబద్ధమైన కమిటీలను రాజకీయ పార్టీలవారితో వెయ్యండి. అప్పుడు బ్లాక్‌మార్కెట్ ఎట్లా నడుస్తుందో చూద్దాం.

శ్రీ జి వెంకటస్వామి :- వారికి తెలియదేమో, ఇప్పుడు సర్‌పంచుల సంతకం లేనిదే ఎలాట్‌మెంటు కూడా జరగదు.

శ్రీ ఎస్. రామిరెడ్డి :- అన్ని రాజకీయ పార్టీలు వారి పేర్లు ఇక్కడికి పంపించ డం, వారు మళ్ళీ జిల్లాలకు పంపించడానికి కొన్ని నెలలు పడుతుంది దానికి బదులు ఆయా జిల్లా కలెక్టర్లే అక్కడ వున్నవారి పేర్లు లెప్పించి వీటిని ఏర్పాటుచేస్తే బాగుం టుందిగదా, అట్లా ఆర్డర్సు పంపించండి.

శ్రీమతి బి. భనసూర్యావతి :- తహసిల్దారు, ఇతరులు మిలాఖతు అయి, యీ పంపకం సరిగా చెయ్యడం లేదు. గ్రామసీమలలో నిత్యావసరవస్తువుల పంపకం సరిగా చెయ్యడానికి ప్రయత్నించాలి గట్టి చర్యలు తీసుకోవాలి.

శ్రీ కె. బి. సిద్ధయ్య :- పంపిణీ కమిటీలను చేస్తామంటున్నారు ఈ కమిటీలకు అవసరమైన అధికారాలు ఇవ్వాలి అలాగే పంపిణీదారులను నియమించడంలో అన్యా యం జరుగుతున్నది. అందువలన, సక్రమమైన పంపిణీదారులను నియమించడంలో తగిన చర్యలు తీసుకోవాలి.

శ్రీ జి. వెంకటస్వామి :- ఇప్పుడు రాష్ట్రంలో మొత్తం 29 వేల ఫెయిర్ ప్రైస్ షాపు వున్నాయి. అందులో 20 పర్సెంట్ షెడ్యూల్డుక్యాస్టు, ట్రైబ్‌కు ఇచ్చే నిర్ణయం జరిగింది. ఒక మాట. ఇప్పుడు ప్రవేశపెట్టే కొత్త సిస్టమ్‌కు మీ పూర్తి సహకారం కావాలి. ఈ నెల తరువాత, మీరంతా యీ కమిటీలలో వుండి, జిల్లా తాలూకా స్థాయి లలో వీటిని సక్రమంగా నడిపిస్తారని, ప్రజలకు ఇవి సక్రమంగా అందుతాయనే ఉద్దే శంతో ఇది ఏర్పాటు చేశాము.

శ్రీ కె. సత్యనారాయణ :- స్టేట్ లెవెల్‌లో కమిటీ వుంటుందా ?

re : Message from the Legislative Council

3-00 p.m.

శ్రీ జి. వెంకటస్వామి :- ఇప్పుడు వేసాము ఇకముందు ఆఫీషియల్స్‌తో కమిటీ ఉంది. ఇప్పుడు నాన్-ఆఫీషియల్స్‌తో వేస్తున్నారు. స్టేటు లెవెల్, జిల్లా లెవెల్, తాలూకా లెవెల్ వరకు రాజకీయ పెద్దల ప్రతినిధులు తోడుగా డిస్ట్రిబ్యూషన్ విషయంలో నిఘా ఉండాలి మా ఉద్దేశం

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- గ్రామాల స్థాయిలో కూడా ఉండాలి.

శ్రీ జి. వెంకటస్వామి :- గ్రామ స్థాయిలో సర్పంచ్, మెంబర్లు ఉంటారు ఆంతకంటె మోర్ అథారిటీ ఎవరుంటారు ?

శ్రీ ఎన్. రామవరెడ్డి :- కొన్ని వ్యతిరేకమైన రూపువారీ ఉంటారు.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- గ్రామాల్లో కూడా రాజకీయ పార్టీలుంటాయి కదా. సర్పంచ్‌కి వ్యతిరేక వర్గం ఉంటే వారికి అవకాశం ఉండాలి.

శ్రీ జి. వెంకటస్వామి :- మొదట ఈ కమిటీలు వేస్తాం. ఎక్స్‌పెరిమెంటల్‌గా వీటిని చూచిన తరువాత ఆలోచిద్దాం.

ANNOUNCEMENE

Mr. Deputy Speaker :- I have received the following message from the Chairman, Andhra Pradesh Legislative Council, Hyderabad.

"In accordance with Rule 147 of the Rules of Produce and Conduct of business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1982 (L. A. Bill No. 4 of 1982) as passed and agreed to by the Legislative Council on the 1st April 1982 without any amendment and signed by me."

Yours faithfully,

Sd/-
Chairman,
Andhra Pradesh Legislative Council.

re :- alleged premature disclosure of Budget allocations.

re. : Statistics for the meeting of eleventh session of the Assembly.

RULLING BY THE CHAIR Re. : ALLEGED PREMATURE DISCLOSURE OR BUDGET ALLOCATIONS

Mr. Deputy Speaker :-

Sri P. Janaidhan Reddy has given notice of a motion under rule 169 alleging breach of privilege of the house arising out of premature disclosure of budget allocations under plan and non-plan schemes for the welfare of Backward Classes by Sri A. Veerappa, Minister for Handlooms, Textiles and Backward Classes to 'Andhra Patrika' a Telugu daily on 2nd March, 1982. He also claimed that the said 'Andhra Patrika, published the plan and non plan allocations in the Budget for 1982 - 83 towards Welfare of Backward Classes as Rs. 9,35,00,000 and Rs. 11,00,000 respectively. I got it verified from the Budget documents and found the actual allocations made aganist plan and non-plan schemes for the Welfare of Backward Classes are Rs. 5,42,10,000 and Rs. 14,15,30,600 respectively. Thus it is clear that what was published in Andhra Patrika at the alleged instance of the Minister for Handloom, Textiles and Backward Classes does not bear any relation to the actual allocations in the Budget for 1982-83.

In a very recent case in Lok Sabha when leakage of Railway budget was alleged, the Speaker held inter alia that he would like to caution the Government as a matter of propriety not to provide ground or cause for such charges to be levelled in the House.

In view of the above, I hold that there is no breach of privilege of the House involed in the alleged leakage of Budget allocations indulged in by the Minister for Handlooms, Textiles and Backward Classes. However, I would like to caution the Minister not to provide ground or cause for such charges to be levelled in this House.

ANNOUNCEMENT

Re: STATISTICS FOR THE MEETING OF THE ELEVENTH SESSION OF THE ASSEMBLY FROM 17-3-1982 TO 1-4-1982

Mr. Deputy speaker: these are the statistics for the current session :

1.	No. of days fo. which the Assembly sat	11
2.	No. of hours for which the Assembly worked	55 hrs. & 10 mts.
3.	No. of speeches made by the Ministers	68
4.	No. of speeches made by the Members	318
5.	No. of supplementaries	626
6.	No. of starred questions answered orally	97

re. : Statistics for the meeting of eleven session of the Assembly.

Sri M. Venkaiah Naidu :- Why all these announcements, Sir ?

Mr. Deputy Speaker :- At the end of the session we do.

Sri M. Venkaiah Naidu :- So are we ending to-day ?

(Sri P. Janardhan Reddy and others rose up saying 'Point of Order')

Mr. Deputy Speaker :- Let me finish

Sri P. Janardhan Reddy :- You cannot dictate us. You have to hear the Points of order.

Mr. Deputy Speaker :- No, No.

Sri P. Ashok Gajapathi RaJu :- Point of Order.

Mr. Deputy Speaker :- I will hear.

Sri P. Ashok Gajapathi Raju .- Sir, Rule 16 says "The Speaker shall have the power to adjourn the House whenever he deems necessary but he shall not exercise his power to adjourn the House SINE DIE without the consent of the House :"

Mr. Deputy Speaker :- Yes. Kindly hear now.

7.	No. of answers to unstarred questions placed on the Table of the House (Printed lists)	40
8.	No. of Short Notice Questions answered	14
9.	No. of notices under rule 329 admitted and statements made by the Ministers	35
10.	No. of Call Attention Notices admitted and statements made by the Ministers	22
11.	No. of Bills introduced	4
12.	No. of Bills passed	5

13. COMPOSITION OF THE HOUSE AS ON 1-4-1982.

Indian National Congress (I)	255
Communist Party of India (Marxists)	8
Lok Dal	7
Communist Party of India	6
Janata Party	5
Bharateeya Janata Party	3
Majlis-Ittehad-Ul-Muslimeen	3
Independents	8
Total :	295

With the permission of the House, I adjourn the House SINE DIE.

The House then adjourned SINE DIE.